# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,139 | పేజీలు -12 | మంగళవారం - 17 - మార్చి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri




లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


మీ సలహాలు స్వీకరిస్తాం..


## సభకు రండి

- "మా పనిలో ఏవైనా తప్పులుంటే చెప్పండి, తప్పకుండా మార్చుకుంటాం
- ప్రజాస్వామ్యంలో ప్రజలిచ్చిన తీర్పును గౌరవించి, సభా కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రతిపక్ష నేతగా కేసీఆర్ కనీస బాధ్యత
- ప్రజలు మార్పు కోరుకునే కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టారు

# హైడ్రా ద్వారా రూ.60 వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడాం

## రాష్ట్రానికి రూ.1,700 కోట్ల పెట్టుబడులు వచ్చాయి

- ★ విజన్ 2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్ మ్యాప్
- ★ రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18 లక్షలకు చేరుకుంది
- ★ క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా రాష్ట్రాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది
- ★ పట్టణాభివృద్ధికి క్యూర్ మోడల్‌ను అనుసరిస్తున్నాం
- ★ శ్రమించేతత్వం కలిగిన తెలంగాణ ప్రజలందరికీ శుభాకాంక్షలు




హైదరాబాద్: హైడ్రా ద్వారా రూ.60 వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడామని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. శ్రమించేతత్వం కలిగిన తెలంగాణ ప్రజలందరికీ శుభాకాంక్షలు అని ఆయన ప్రసంగాన్ని ప్రారంభించారు. ప్రజాకేంద్రీకృత పాలన ప్రభుత్వం విధానమని అన్నారు. విజన్ 2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్ మ్యాప్ రూపొందించినట్లు తెలిపారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18 లక్షలకు చేరుకుందని తెలిపారు. మిగతా..2లో

### మోదీ పర్యటనకు, ఇరాన్‌పై దాడికి సంబంధం లేదు

### ఇజ్రాయెల్ రాయబారి రువెన్ అజార్




ప్రధాని మోదీ ఫిబ్రవరి 25-26 తేదీల్లో ఇజ్రాయెల్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే.

(ఫిబ్రవరి 28న) ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా ఇరాన్‌పై దాడులు




'మహాలక్ష్మి' పథకంతో మహిళలకు

## రూ.9,222 కోట్లు ఆదా

తెలంగాణ గవర్నర్

- కొడంగల్ ప్రాంతం పారిశ్రామికవాడగా మారబోతోంది
- గతేడాది వానాకాలంలో రైతుభరోసా కింద రూ.8,744 కోట్లు ఇచ్చాం
- ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా రాష్ట్ర బడ్జెట్ ఉంటుంది
- ప్రతి వర్గానికీ అభివృద్ధి ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
- రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18లక్షలకు చేరింది

హైదరాబాద్: ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా

# ఇకపై ఈ త్యాగమూర్తి విగ్రహం 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్'గా నిలుస్తుంది

## గత పాలనపై, రాజధాని విధ్వంసంపై ఆవేదన

- ➤ అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో నవ్యాంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతిని ప్రపంచస్థాయిలో నిర్మించి తీరుతాం
- ➤ అభివృద్ధి, సంక్షేమం మా లక్ష్యం
- ➤ ఆర్యవైశ్యులకు భరోసా.. కీలక నిర్ణయాలు
- ➤ పవన్ చొరవతో 'అమరజీవి జలధార'





అమరావతి: తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో నవ్యాంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతిని ప్రపంచస్థాయిలో నిర్మించి తీరుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణమైన పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా, ఆయన 58 రోజుల నిరాహారదీక్షకు గుర్తుగా అమరావతిలోని శాఖమూరు పార్కులో ఏర్పాటు చేసిన 58 అడుగుల భారీ విగ్రహాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ విగ్రహానికి 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' (త్యాగనిరతికి ప్రతీక) మిగతా..2లో




### పశ్చిమ ఆసియా టెన్షన్:

### వేలాది విమానాలు రద్దు..

- 4,335 విమానాలను, విదేశీ సంస్థలు 1,187 విమానాలను రద్దు చేశాం
- ప్రయాణికుల భద్రతకే ప్రభుత్వం, విమానయాన సంస్థలు అత్యంత ప్రాధాన్యత ఇస్తాయి
- "సంఘర్షణ ప్రభావిత ప్రాంతాల్లో గగనతలాన్ని మూసివేసినప్పుడు అక్కడ విమానాలు నడపాల్సిన అవసరం లేదు'
- లోక్‌సభలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

### దేశంలో వంటగ్యాస్, పెట్రోల్,

## డీజిల్ కొరత లేదు

- కేంద్ర ప్రభుత్వం ప్రకటన
- గృహ వినియోగదారులకు 100 శాతం ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయి
- అన్ని రాష్ట్రాల్లోనూ ఎల్పీజీ స్టాక్ గృహావసరాలకు సరిపోయేంత ఉంది
- ఎట్రోల్, డీజిల్ కూడా తగినంత అందుబాటులో ఉంది
- పశ్చిమాసియా ప్రాంతంలోని అన్ని భారత నౌకలు సురక్షితంగా ఉన్నాయి



ఢిల్లీ: వంటగ్యాస్ కొరత ప్రచారంపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. గృహ వినియోగదారులకు 100 శాతం ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని వెల్లడించింది. అన్ని రాష్ట్రాల్లోనూ ఎల్పీజీ స్టాక్ గృహావసరాలకు సరిపోయేంత ఉందని తెలిపింది. పెట్రోల్, డీజిల్ కూడా తగినంత అందుబాటులో ఉందని కేంద్రం తెలిపింది. మిగతా..2లో

## సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి క్లాస్



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలకు క్లాస్ తీసుకున్నారు. పలువురి తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. సీఎల్పీ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీలో, బయట అనవసర విషయాలు మాట్లాడవద్దని సూచించారు. సభకు అన్ని విధాలుగా ప్రిపేర్ అయి రావాలని అన్నారు. బయట చిట్‌చాట్‌లు మానివేయాలని అన్నారు. ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలలోని సమస్యలను చెప్పుకోవడానికి మంత్రులు వారికి సమయం ఇవ్వాలని సూచించారు. ఎమ్మెల్యేలు చెప్పే సమస్యలకు స్పందించాలని అన్నారు. ఇక నుంచి తాను కూడా ఎమ్మెల్యేలకు సమయం ఇస్తానని ముఖ్యమంత్రి అన్నారు. సభలో ప్రతిపక్షాల ప్రతి అంశానికి కౌంటర్ ఇవ్వాలని సూచించారు. ఇప్పటి సీఎల్పీ సమావేశానికి ఆరుగురు సభ్యులు రాలేదని ముఖ్యమంత్రి సీరియస్ అయ్యారు. సీఎల్పీకి రాలేనంత బిజీగా ఉన్నారా అని అసహనం వ్యక్తం చేశారు. ఆరోగ్య సమస్యలు ఉంటే మాత్రం మినహాయించవచ్చని పేర్కొన్నారు. అసెంబ్లీకి ప్రతి ఒక్కరు హాజరు కావాల్సిందే అని స్పష్టం చేశారు. తాము ప్రవేశపెట్టనున్న ఈ బడ్జెట్ ఇన్నోవేటివ్‌గా ఉంటుందని, విద్య, వైద్యంకు ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. సభలో మాట్లాడే సమయంలో విప్‌ల మధ్య సమన్వయం ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. బీఆర్ఎస్ హయాంలో జానారెడ్డి, మల్లు భట్టివిక్రమార్కలకు కూడా మైక్ ఇవ్వని సందర్భాలు ఉన్నాయని, కానీ తాము ప్రతిపక్షాలకు మాట్లాడే సమయం ఇస్తున్నామని అన్నారు. రాజకీయాల్లో మాట్లాడే మాటల వల్ల వ్యక్తిగత డ్యామేజీ ఏమో కానీ, వ్యవస్థపై ప్రభావం పడుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు పార్టీ, ప్రభుత్వం లైన్‌లోనే స్పందించాలని సూచించారు.

### తైవాన్ వద్ద మళ్లీ చైనా దూకుడు..

### భారీగా యుద్ధ విమానాలు, నౌకల మోహరింపు




- గడిచిన 24 గంటల్లో తమ ద్వీపం చుట్టూ 26 చైనా సైనిక విమానాలు, 7 నౌకలు సంచరించినట్లు తైవాన్ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడి
- వీటిలో 16 విమానాలు తమ వాయు రక్షణ గుర్తింపు జోన్ లోని ఉత్తర, మధ్య, నైరుతి ప్రాంతాల్లోకి ప్రవేశించాయి



## యువగళం ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నా

- భారతదేశ చిత్రపటాన్ని మార్చిన మహనీయుడు
- "ఒక మనిషి త్యాగం ఒక జాతికి గౌరవంగా నిలిచింది
- ఒక దీక్ష ఒక రాష్ట్రాన్ని ఇచ్చిం
- పొట్టి శ్రీరాములు గారు మరణం లేని మహనీయుడు, త్యాగానికి మానవరూపం.
- 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' ఆవిష్కరణలో మంత్రి లోకేశ్

అమరావతి: అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేస్తానని యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నానని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రజారాజధాని అమరావతిలో తన హామీకి ప్రతిరూపంగా నిలిచిన 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' ఆవిష్కరణ తనకెంతో ఆనందాన్నిచ్చిందని ఆయన మిగతా..2లో

### హోర్ముజ్‌ను రక్షించడానికి వస్తాం కానీ




డొనాల్డ్ ట్రంప్‌కు చైనా షరతు

పశ్చిమాసియాలో సైనిక కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని అమెరికాకు చైనా షరతు

పొట్టి శ్రీరాములు వంటి మహనీయుల త్యాగాల వల్లే

## మనకు స్వేచ్ఛ లభించింది

- ▸▸ పొట్టి శ్రీరాములు గురించి గాంధీ వ్యాఖ్యలను గుర్తు చేసిన పవన్ కల్యాణ్
- ▸▸ గాంధీజీ అన్నారంటే, ఆయన సంకల్ప బలం ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు
- ▸▸ "శ్రీరాములు లాంటి వారు 11 మంది ఉంటే చాలు, ఒక ఏడాదిలోనే దేశానికి స్వాతంత్ర్యం తీసుకురాగలను"




అమరావతి: అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు భారీ విగ్రహావిష్కరణ వేడుక తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచింది. ఈ విగ్రహాన్ని సీఎం చంద్రబాబు, డీప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ... "శ్రీరాములు లాంటి వారు 11 మంది ఉంటే చాలు, మిగతా..2లో

## ఇజ్రాయెల్ దాడులతో దద్దరిల్లిన ఇరాన్...
# అధ్యక్షుడు వాడే విమానం పేల్చివేత

ఢిల్లీ: ఇరాన్‌పై ఇజ్రాయెల్ మరోసారి విరుచుకుపడింది. టెహ్రాన్‌లోని మెహ్రాబాద్ విమానాశ్రయంలో ఇరాన్ అగ్ర నాయకత్వం ఉపయోగించే ఒక కీలక విమానాన్ని ధ్వంసం, పలు సైనిక స్థావరాలను చేసినట్లు ప్రకటించింది. ఈ దాడితో ఇరాన్, దాని మిత్రపక్షాల మధ్య సమన్వయం దెబ్బతింటుందని ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) పేర్కొంది. ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని పరిమితం చేయడమే లక్ష్యంగా ఈ దాడి జరిపినట్లు తెలిపింది. ఐడీఎఫ్ ప్రకటన ప్రకారం, ధ్వంసమైన విమానం ఎయిర్‌బస్ ఏ340. దీనిని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, గతంలో సుప్రీం లీడర్ అలీ ఖమేనీ వంటి అగ్ర నాయకులు దేశీయ, అంతర్జాతీయ ప్రయాణాల కోసం ఉపయోగించేవారు. టెహ్రాన్‌లోని ఈ విమానాశ్రయంలో దేశీయ విమానాలతో పాటు ఇరాన్ వైమానిక దళానికి చెందిన సైనిక స్థావరాలు కూడా ఉన్నాయి. ఇదే సమయంలో టెహ్రాన్, షిరాజ్, తబ్రిజ్ వంటి ఇతర నగరాల్లోని మౌలిక సదుపాయాలపై కూడా దాడులు జరిపినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. మరోవైపు, హోర్ముజ్ జలసంధిని తెరిచి ఉంచే విషయంలో అమెరికాకు మిత్రదేశాలు సాయం చేయకపోతే నాటో భవిష్యత్తు 'చాలా దారుణంగా' ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఫైనాన్షియల్ టైమ్స్ కథనం ప్రకారం, ఆదివారం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. హోర్ముజ్ జలసంధి ద్వారా యూరప్ దేశాలు ఎక్కువగా లబ్ధి పొందుతున్నాయని, కాబట్టి అక్కడి భద్రతకు వాళ్లు కూడా బాధ్యత వహించాలని ట్రంప్ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ విషయంలో అమెరికా గతంలో యూరప్‌కు సాయం చేసిందని, ఇప్పుడు వారు తమకు సాయం చేయాల్సిన సమయం వచ్చిందని ఆయన వాదించారు.

## తైవాన్ వద్ద మళ్లీ చైనా దూకుడు..
# భారీగా యుద్ధ విమానాలు, నౌకల మోహరింపు

ఢిల్లీ: తైవాన్ జలసంధిలో గత రెండు వారాలకు పైగా కొనసాగిన అసాధారణ నిశ్శబ్దానికి తెరపడింది. చైనా తన సైనిక విమానాలు, నౌకలతో మరోసారి కవ్వింపు చర్యలకు దిగింది. గడిచిన 24 గంటల్లో తమ ద్వీపం చుట్టూ 26 చైనా సైనిక విమానాలు, 7 నౌకలు సంచరించినట్లు తైవాన్ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. వీటిలో 16 విమానాలు తమ వాయు రక్షణ గుర్తింపు జోన్ లోని ఉత్తర, మధ్య, నైరుతి ప్రాంతాల్లోకి ప్రవేశించాయని పేర్కొంది. ఫిబ్రవరి చివరి వారం నుంచి మార్చి మొదటి వారం వరకు తైవాన్ సమీపంలో చైనా సైనిక విమానాల కదలికలు దాదాపుగా నిలిచిపోయాయి. 2021 తర్వాత ఇంత ఎక్కువ కాలం పాటు చైనా విమానాల కార్యకలాపాలు ఆగడం ఇదే తొలిసారి. దీంతో చైనా తన వ్యూహాన్ని మార్చుకుందేమోనని, సైనిక శిక్షణ ప్రాధాన్యతలపై దృష్టి సారించి ఉండవచ్చని లేదా దౌత్యపరమైన చర్చల నేపథ్యంలో సంయమనం పాటిస్తుండవచ్చని విశ్లేషకులు భావించారు. అయితే, ఈ ఊహాగానాలకు తెరదించుతూ చైనా మళ్లీ తన దూకుడును ప్రదర్శించింది. తాజా పరిణామాల నేపథ్యంలో తైవాన్ అప్రమత్తమైంది. చైనా విమానాలు, నౌకల కదలికలను పర్యవేక్షించేందుకు తమ వాయు, నౌకా దళాలతో పాటు తీరప్రాంత క్షిపణి వ్యవస్థలను మోహరించినట్లు తెలిపింది. చైనా నుంచి కవ్వింపు చర్యలు మినహా ఎలాంటి దూకుడు చర్యలు చోటుచేసుకోలేదని అధికారులు తెలిపారు. ఇటీవలి సంవత్సరాలలో తైవాన్‌పై ఒత్తిడి పెంచే "గ్రే-జోన్" తంత్రంలో భాగంగా చైనా దాదాపు ప్రతిరోజూ తమ గగనతలంలోకి విమానాలను పంపుతోంది. రాజకీయంగా కీలకమైన సంఘటనల సమయంలో ఈ కార్యకలాపాల తీవ్రత మారుతూ ఉంటుంది. తమ నుంచి విడిపోయిన భూభాగంగా తైవాన్‌ను పరిగణించే చైనా, అవసరమైతే బలవంతంగానైనా విలీనం చేసుకుంటామని హెచ్చరిస్తున్న విషయం తెలిసిందే. అయితే, రెండు వారాల పాటు సైనిక విన్యాసాలను ఎందుకు నిలిపివేసింది, ఇప్పుడు మళ్లీ ఎందుకు ప్రారంభించింది అనే దానిపై బీజింగ్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# మమతకు షాక్.. ఇద్దరు కీలక అధికారులపై ఈసీ వేటు

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) సంచలన నిర్ణయం తీసుకుంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన కొన్ని గంటల్లోనే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్), హోం సెక్రటరీలను ఆ పదవుల నుంచి తప్పించింది. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి ఈసీ లేఖ రాసింది. ప్రస్తుత చీఫ్ సెక్రటరీ నందిని చక్రవర్తి, హోం సెక్రటరీ జగదీష్ ప్రసాద్ మీనాలను తక్షణమే బదిలీ చేయాలని ఆదేశించింది. వారి స్థానంలో కొత్త చీఫ్ సెక్రటరీగా 1993 బ్యాచ్ ఐఏఎస్ అధికారి దుష్యంత్ నరియాలాను, హోం శాఖ ముఖ్య కార్యదర్శిగా 1997 బ్యాచ్ ఐఏఎస్ అధికారిణి సంఘమిత్ర ఘోష్‌ను నియమించింది. కొత్త అధికారులు బాధ్యతలు స్వీకరించి, నివేదిక ఇవ్వాలని ఆదేశాల్లో పేర్కొంది. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు బదిలీ అయిన అధికారులకు ఎలాంటి ఎన్నికల సంబంధిత బాధ్యతలు అప్పగించవద్దని ఈసీ స్పష్టం చేసింది. రాష్ట్రంలో ఎన్నికల సన్నాహకాలను సమీక్షించిన తర్వాత, నిష్పాక్షికమైన పోలింగ్ నిర్వహించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగనుండగా, మే 4న ఫలితాలు వెలువడనున్నాయి. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన వెంటనే మమతా బెనర్జీ ప్రభుత్వంలోని కీలక అధికారులపై ఈసీ వేటు వేయడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

# పశ్చిమ ఆసియా టెన్షన్: వేలాది విమానాలు రద్దు..

ఢిల్లీ: పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా వేలాది విమాన సర్వీసులను రద్దు చేయాల్సి వచ్చిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. నాడు పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆయన లోక్‌సభలో ఈ వివరాలను వెల్లడించారు. ఈ సంక్షోభం వల్ల భారత విమానయాన సంస్థలు 4,335 విమానాలను, విదేశీ సంస్థలు 1,187 విమానాలను రద్దు చేశాయని ఆయన పేర్కొన్నారు. ప్రయాణికుల భద్రతకే ప్రభుత్వం, విమానయాన సంస్థలు అత్యంత ప్రాధాన్యత ఇస్తాయన్నారు. "సంఘర్షణ ప్రభావిత ప్రాంతాల్లో గగనతలాన్ని మూసివేసినప్పుడు అక్కడ విమానాలు నడపాల్సిన అవసరం లేదు" అని ఆయన స్పష్టం చేశారు. అయితే, విమానాల రద్దుతో అంతరాయం ఏర్పడినప్పటికీ, ఈ ఉద్రిక్త పరిస్థితుల మధ్య కూడా దాదాపు 2,19,780 మంది ప్రయాణికులు ప్రయాణించినట్లు మంత్రి తెలిపారు. భారత విమానయాన నియంత్రణ సంస్థ (డీజీసీఏ), పౌర విమానయాన మంత్రిత్వ శాఖ అధికారులు ప్రభావిత ప్రాంతాల అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పరిస్థితిని సమీక్షిస్తున్నారని వివరించారు. ఆయా ప్రాంతాల్లో గగనతలం తిరిగి తెరుచుకున్న తర్వాతే విమాన సర్వీసులు సాధారణ స్థితికి వస్తాయని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.

# మీ సలహాలు స్వీకరిస్తాం.. సభకు రండి
## కేసీఆర్‌కు కోమటిరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కె. చంద్రశేఖర్ రావు అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలిచ్చిన తీర్పును గౌరవించి, సభా కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రతిపక్ష నేతగా కేసీఆర్ కనీస బాధ్యత అని ఆయన అన్నారు. సంగారెడ్డిలో ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలు మార్పు కోరుకునే కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టారని, ఆ తీర్పును స్వాగతించాలని కోమటిరెడ్డి అన్నారు. కేసీఆర్ సభకు వచ్చి ప్రభుత్వ పనితీరుపై సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. "మా పనిలో ఏవైనా తప్పులుంటే చెప్పండి, తప్పకుండా మార్చుకుంటాం. కానీ, అసెంబ్లీకే రాకపోవడం సరికాదు," అని హితవు పలికారు. ఇటీవల కేసీఆర్ సభకు ఒక్క నిమిషం మాత్రమే హాజరై, గవర్నర్ ప్రసంగం ముగియకముందే వెళ్లిపోవడం, మరణించిన సభ్యులకు సంతాపం తెలిపేంత వరకు కూడా ఉండకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడం హాస్యాస్పదమని అన్నారు. ఫ్లోరైడ్ తో నల్గొండ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మూసీ ప్రక్షాళన చేస్తే వారి జీవితాలు కూడా బాగుపడతాయని మంత్రి పేర్కొన్నారు.

## 'మహాలక్ష్మి' పథకంతో మహిళలకు
# రూ.9,222 కోట్లు ఆదా
## తెలంగాణ గవర్నర్



హైదరాబాద్: ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా రాష్ట్ర బడ్జెట్ ఉంటుందని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. ప్రతి వర్గానికీ అభివృద్ధి ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. ప్రజా కేంద్రీకృత పాలన ప్రభుత్వ విధానం. విజన్-2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్డు మ్యాప్ రూపొందించాం. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18లక్షలకు చేరింది. క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. పట్టణాభివృద్ధికి క్యూర్ మోడల్ అనుసరిస్తున్నాం. 2031 నాటికి పట్టణ జనాభా 53.8 శాతానికి చేరుతుందని అంచనా. జీహెచ్ఎంసీని ఇటీవలే 3 కార్పొరేషన్లుగా.. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని 4 కమిషనరేట్లుగా విభజించాం. హైడ్రా ద్వారా రూ.60వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడాం. 23వ బయో ఆసియా సదస్సు ద్వారా రూ.1700 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. జీసీసీలలో 20 శాతం ఆతిథ్యం ఇస్తూ హైదరాబాద్ గ్లోబల్ టెక్ హబ్‌గా మారింది. ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ కొనసాగుతోంది. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈ రంగం 9.39లక్షల ఉద్యోగాలు కల్పిస్తోంది. కొడంగల్ ప్రాంతం పారిశ్రామికవాడగా మారబోతోంది. గతేడాది వానాకాలంలో రైతుభరోసా కింద రూ.8,744 కోట్లు ఇచ్చాం. పంట రుణమాఫీ కోసం రూ.20,616 కోట్లు ఖర్చు చేశాం. సాగునీటి రంగానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. కొత్తగా 15.12లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం. 3.38 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.9,222 కోట్లు ఆదా అయ్యాయి. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు చర్యలు చేపట్టాం. ఈగల్ ప్రత్యేక బృందం ద్వారా డ్రగ్స్‌సమస్యను నిర్మూలించేందుకు కృషి చేస్తున్నాం. టీజీపీఎస్సీ, ఇతర నియామక బోర్డులను సంస్కరించాం. రికార్డు సమయంలో 67,763 ఉద్యోగాలను భర్తీ చేశాం. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాం" అని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

## హైడ్రా ద్వారా రూ.60 వేల కోట్ల
# ప్రభుత్వ ఆస్తులను కాపాడాం

మొదటి పేజి తరువాయి

క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా రాష్ట్రాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని తెలిపారు. పట్టణాభివృద్ధికి క్యూర్ మోడల్‌ను అనుసరిస్తున్నామని అన్నారు. 2031 నాటికి పట్టణ జనాభా 53.8 శాతానికి చేరుకుంటుందని అంచనాలు ఉన్నట్లు తెలిపారు. ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా రాష్ట్ర బడ్జెట్ ఉంటుందని గవర్నర్ తెలిపారు. ప్రతి వర్గానికి అభివృద్ధి ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు. జీహెచ్ఎంసీని ఇటీవల మూడు కార్పొరేషన్లుగా, హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని 4 కమిషనరేట్లుగా విభజించినట్లు తెలిపారు. బయో ఆసియా సదస్సు ద్వారా రాష్ట్రానికి రూ.1,700 కోట్ల పెట్టుబడులు వచ్చాయని అన్నారు. ప్రపంచ పెట్టుబడులకు హైదరాబాద్ గమ్యస్థానంగా కొనసాగుతోందని అన్నారు. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరుకున్నాయని తెలిపారు. ఈ రంగంలో 9.39 లక్షల మందికి ఉద్యోగాలు లభించాయని అన్నారు. గత సంవత్సరం వర్షాకాలంలో రూ.8,744 కోట్లు రైతు భరోసా కింద ఇచ్చామని వెల్లడించారు. పంట రుణమాఫీ కోసం రూ.20,616 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. సాగునీటి రంగానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కొత్తగా తమ ప్రభుత్వం 15.12 లక్షల రేషన్ కార్డులు ఇచ్చిందని, 3.38 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం మహాలక్ష్మి ద్వారా మహిళలకు రూ.9,222 కోట్లు ఆదా అయ్యాయని అన్నారు. స్వయం సహాయక బృందాలకు లక్ష కోట్ల రూపాయల రుణాలను అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈగల్ ప్రత్యేక సంస్థ ద్వారా డ్రగ్ సమస్యలను నిర్మూలించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. నియామక బోర్డులను సంస్కరించినట్లు తెలిపారు. 67,763 మందికి ఉద్యోగాలు ఇచ్చినట్లు వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించామని గవర్నర్ తెలిపారు.

## ఇకపై ఈ త్యాగమూర్తి విగ్రహం
# 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్'గా నిలుస్తుంది

మొదటి పేజి తరువాయి

ఈ విగ్రహానికి 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' (త్యాగనిరతికి ప్రతీక) అని నామకరణం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు టీజీ భరత్, నారాయణ, సవిత, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, పలువురు ఎమ్మెల్యేలు, నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. స్ఫూర్తికి మారుపేరు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. "అమెరికాలో స్టాట్యూ ఆఫ్ లిబర్టీ, గుజరాత్‌లో స్టాట్యూ ఆఫ్ యూనిటీ ఉన్నాయి. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో మనందరి కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడి గుర్తుగా 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' ఉంది. ఆయన ఒక కులానికి చెందిన వ్యక్తి కాదు, తెలుగు ప్రజలందరి వాడు. ఆయన త్యాగాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు. తపాలా శాఖ రూపొందించిన అమరజీవి పొట్టి శ్రీరాములు పోస్టల్ కవర్‌ను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

గత పాలనపై, రాజధాని విధ్వంసంపై ఆవేదన

గత ఐదేళ్ల పాలనలో రాజధాని అమరావతిని విధ్వంసం చేసిన తీరుపై చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "తెలుగు జాతికి గుర్తింపు లేని రోజుల్లో పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసి రాష్ట్రాన్ని సాధిస్తే, గత పాలకులు రాజధానితో మూడు ముక్కలాట ఆడారు. అమరావతిని శ్మశానం అన్నారు, ఎడారి అన్నారు. రాజధాని లేని పరిస్థితి తీసుకొచ్చారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని మొదట్లో ఎవరూ గుర్తించని విధంగానే, రాజధాని కోసం 34,000 ఎకరాల భూములిచ్చిన ఇక్కడి రైతుల త్యాగాన్ని కూడా గత ప్రభుత్వం అవమానించింది. 2019-24 మధ్య రాజధాని రైతులు చేసిన పోరాటం ఒక చరిత్ర," అని అన్నారు.

అభివృద్ధి, సంక్షేమం మా లక్ష్యం

టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ఏర్పడిందని, అభివృద్ధి-సంక్షేమాన్ని సమతూకంతో ముందుకు తీసుకెళ్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. "మూడేళ్లలో అమరావతిని ఎలా అభివృద్ధి చేస్తామో మీరే చూస్తారు. 'నా రాజధాని అమరావతి' అని ప్రతి ఒక్కరూ గర్వంగా చెప్పుకునేలా తీర్చిదిద్దుతాం. రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేశారు. ఇప్పుడు దాని నిర్మాణాన్ని వేగవంతం చేశాం. వచ్చే పుష్కరాల కంటే ముందే పోలవరాన్ని జాతికి అంకితం చేస్తాం," అని హామీ ఇచ్చారు.

ఆర్యవైశ్యులకు భరోసా.. కీలక నిర్ణయాలు

ఈ సందర్భంగా ఆర్యవైశ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. "గత ప్రభుత్వంలో ఆర్యవైశ్యులు వ్యాపారాలు చేసుకోలేని భయానక పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆ భయం లేదు. దానధర్మాలకు ముందుండే ఆర్యవైశ్యులు అదే సంకల్పంతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. వారి మనోభావాలను గౌరవిస్తూ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినాన్ని అధికారికంగా నిర్వహిస్తాం. వాసవీ మాత పుట్టిన పెనుగొండను 'వాసవీ పెనుగొండ'గా మారుస్తున్నాం. వేర్వేరు పేర్లతో ఉన్న ఉపకులాలన్నింటినీ 'ఆర్యవైశ్యులు'గా పరిగణిస్తూ త్వరలోనే జీవో తెస్తాం," అని ప్రకటించారు.

పవన్ చొరవతో 'అమరజీవి జలధార'

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో ముందుకు తీసుకెళుతున్న, ఇంటింటికి నీళ్లిచ్చే కేంద్ర ప్రభుత్వ పథకం 'జల్ జీవన్ మిషన్'కు రాష్ట్రంలో 'అమరజీవి జలధార' అని పేరు పెడుతున్నట్లు చంద్రబాబు తెలిపారు. నీరు తాగే ప్రతీసారి ప్రజలు పొట్టి శ్రీరాములును స్మరించుకోవాలనేదే దీని ఉద్దేశమని వివరించారు. ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' లక్ష్యంతో పనిచేస్తున్నారని, దేశంలో ఆంధ్రప్రదేశ్‌ను నంబర్-1 రాష్ట్రంగా నిలపడమే అమరజీవికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని చంద్రబాబు పేర్కొన్నారు. అంతర్జాతీయంగా యుద్ధ వాతావరణం ఉన్నప్పటికీ, ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం ముందుకు సాగుతోందని, కష్టకాలంలో సమిష్టిగా పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీని ఏర్పాటు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు.

## దేశంలో వంటగ్యాస్, పెట్రోల్,
# డీజిల్ కొరత లేదు

మొదటి పేజి తరువాయి

పెట్రోల్, డీజిల్ కూడా తగినంత అందుబాటులో ఉందని కేంద్రం తెలిపింది. అన్ని చమురు శుద్ధి కర్మాగారాలు (రిఫైనరీలు) పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నట్లు వెల్లడించింది. పెట్రోల్, డీజిల్ కొరత లేదని స్పష్టం చేసింది. పర్షియన్ గల్ఫ్ నుంచి బయలుదేరిన శివాలిక్ ఎల్పీజీ క్యారియర్ హర్మూజ్ జలసంధిని దాటి భారతదేశం సమీపానికి చేరుకుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ క్యారియర్ భారత్ చేరుకునే అవకాశం ఉందని తెలిపింది. పశ్చిమాసియా ప్రాంతంలోని అన్ని భారత నౌకలు సురక్షితంగా ఉన్నాయని తెలిపింది. పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని ప్రభుత్వం తెలిపింది. ప్రతి నౌకలోని సిబ్బందితో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడించింది. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో 611 మందితో కూడిన 22 భారతీయ జెండా కలిగిన నౌకలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

## పొట్టి శ్రీరాములు వంటి మహనీయుల త్యాగాల వల్లే
# మనకు స్వేచ్ఛ లభించింది

మొదటి పేజి తరువాయి

ఒక ఏడాదిలోనే దేశానికి స్వాతంత్ర్యం తీసుకురాగలను" అని గాంధీజీ అన్నారంటే, ఆయన సంకల్ప బలం ఎంతటిదో అర్థం చేసుకోవచ్చని కొనియాడారు. రాజధాని ప్రాంతంలో ఇంతటి మహోన్నతమైన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా భావితరాలకు మన చరిత్రను అందించినట్లవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. పొట్టి శ్రీరాములు వంటి మహనీయుల త్యాగాల వల్లే మనకు స్వేచ్ఛ లభించిందని ఆయన తెలిపారు. తాను పొట్టి శ్రీరాములు గారిని ప్రత్యక్షంగా కలిసే అవకాశం పొందలేదని, అయితే వారి కుటుంబ సభ్యులను చూడటం ద్వారా వారి త్యాగాలను గుర్తు చేసుకునే అవకాశం లభించిందని పవన్ అన్నారు. అమరావతి నడిబొడ్డున పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన మంత్రి నారా లోకేశ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సీఎం అసమర్థత వల్లే నీటి హక్కుల్లో
# తెలంగాణకు అన్యాయం

మొదటి పేజి తరువాయి

తెదేపా చేతిలో కీలుబొమ్మగా మారిందని ఆక్షేపించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీడబ్ల్యూసీ మీటింగ్‌కు వెళ్లటం లేదంటూనే.. ఏపీ డిమాండ్లకు సంతకం చేసి వస్తున్నారని విమర్శించారు. "ఇటీవల జరిగిన సీడబ్ల్యూసీ మీటింగ్ అజెండా మొదటి అంశం... పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టు. అజెండాలో నల్లమల సాగర్ లేకపోతేనే మీటింగ్‌కు వస్తామని చెప్పి, తర్వాత వెళ్లిపోయి తెలంగాణను మోసం చేశారు. రాష్ట్రాల మధ్య గోదావరి జలాల పంపిణీయే జరగలేదని సీడబ్ల్యూసీ సమావేశంలో జీఆర్ఎంబీ చెప్పింది. జలాల పంపిణీ జరగలేదని జీఆర్ఎంబీ ఎలా చెబుతుంది? గోదావరిలో నీటి కేటాయింపులు జరగకపోతే.. ప్రాజెక్టులకు అనుమతి ఎలా ఇస్తున్నారు? గోదావరి బేసిన్‌లో వివిధ రాష్ట్రాలు చేపట్టిన 76 ప్రాజెక్టులకు అనుమతి ఎలా ఇచ్చారు? సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థత వల్ల తెలంగాణకు అన్యాయం జరుగుతోంది" అని హరీశ్‌రావు విమర్శించారు.

## సీఎల్పీ సమావేశంలో
# ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి క్లాస్

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలకు క్లాస్ తీసుకున్నారు. పలువురి తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. సీఎల్పీ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీలో, బయట అనవసర విషయాలు మాట్లాడవద్దని సూచించారు. సభకు అన్ని విధాలుగా ప్రిపేర్ అయి రావాలని అన్నారు. బయట చిట్‌చాట్‌లు మానివేయాలని అన్నారు. ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలలోని సమస్యలను చెప్పుకోవడానికి మంత్రులు వారికి సమయం ఇవ్వాలని సూచించారు. ఎమ్మెల్యేలు చెప్పే సమస్యలకు స్పందించాలని అన్నారు. ఇక నుంచి తాను కూడా ఎమ్మెల్యేలకు సమయం ఇస్తానని ముఖ్యమంత్రి అన్నారు. సభలో ప్రతిపక్షాల ప్రతి అంశానికి కౌంటర్ ఇవ్వాలని సూచించారు. ఇప్పటి సీఎల్పీ సమావేశానికి ఆరుగురు సభ్యులు రాలేదని ముఖ్యమంత్రి సీరియస్ అయ్యారు. సీఎల్పీకి రాలేనంత బిజీగా ఉన్నారా అని అసహనం వ్యక్తం చేశారు. ఆరోగ్య సమస్యలు ఉంటే మాత్రం మినహాయించవచ్చని పేర్కొన్నారు. అసెంబ్లీకి ప్రతి ఒక్కరు హాజరు కావాల్సిందే అని స్పష్టం చేశారు. తాము ప్రవేశపెట్టనున్న ఈ బడ్జెట్ ఇన్నోవేటివ్‌గా ఉంటుందని, విద్య, వైద్యంకు ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. సభలో మాట్లాడే సమయంలో విప్‌ల మధ్య సమన్వయం ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. బీఆర్ఎస్ హయాంలో జానారెడ్డి, మల్లు భట్టివిక్రమార్కలకు కూడా మైక్ ఇవ్వని సందర్భాలు ఉన్నాయని, కానీ తాము ప్రతిపక్షాలకు మాట్లాడే సమయం ఇస్తున్నామని అన్నారు. రాజకీయాల్లో మాట్లాడే మాటల వల్ల వ్యక్తిగత డ్యామేజీ ఏమో కానీ, వ్యవస్థపై ప్రభావం పడుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు పార్టీ, ప్రభుత్వం లైన్‌లోనే స్పందించాలని సూచించారు.

## మోదీ పర్యటనకు, ఇరాన్‌పై దాడికి సంబంధం లేదు
# ఇజ్రాయెల్ రాయబారి రువెన్ అజార్

ఢిల్లీ: పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా దాడుల నేపథ్యంలో భారత ప్రధాని మోదీ పర్యటనపై వస్తున్న విమర్శలకు భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రువెన్ అజార్ స్పష్టతనిచ్చారు. ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పర్యటనకు, ఆ వెంటనే ఇరాన్‌పై జరిగిన దాడులకు ఎలాంటి సంబంధం లేదని ఆయన తేల్చి చెప్పారు. ప్రధాని మోదీ ఫిబ్రవరి 25-26 తేదీల్లో ఇజ్రాయెల్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత రెండు రోజుల తర్వాత (ఫిబ్రవరి 28న) ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా ఇరాన్‌పై దాడులు ప్రారంభించాయి. ఈ క్రమాన్ని ఉటంకిస్తూ, పశ్చిమాసియా ఉద్రిక్తతలకు భారత్ మద్దతు ఇస్తోందన్నట్లుగా విపక్షాలు చేస్తున్న విమర్శలను ఇజ్రాయెల్ రాయబారి తోసిపుచ్చారు. ఆ ప్రాంతంలో పరిస్థితులు మోదీ పర్యటనకు ముందు నుంచే అస్థిరంగా ఉన్నాయని, ఆపరేషన్ చేపట్టేందుకు తమకు అవకాశం వచ్చినప్పుడే దాడులు చేశామని ఆయన వివరించారు. మోదీ ఇజ్రాయెల్ పర్యటన పూర్తిగా రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి ఉద్దేశించినదని, దీనిని సైనిక చర్యలతో ముడిపెట్టడం సరికాదని ఆయన స్పష్టం చేశారు.

# హోర్ముజ్‌ను రక్షించడానికి వస్తాం కానీ
## డొనాల్డ్ ట్రంప్‌కు చైనా షరతు

ఢిల్లీ: హోర్ముజ్ జలసంధిని సురక్షితంగా ఉంచేందుకు ప్రపంచ దేశాలు కలిసి రావాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. హోర్ముజ్ ప్రభావంతో ఇబ్బందిపడుతున్న చైనా సహా వివిధ దేశాలు ముందుకు రావాలని ఆయన సూచించారు. ట్రంప్ విజ్ఞప్తిపై స్పందించిన చైనా ఒక షరతు విధించింది. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా దెబ్బతిన్న హోర్ముజ్‌ను సురక్షితంగా ఉంచేందుకు, ఇంధన రవాణాను క్రమబద్ధీకరించేందుకు తాము ముందుకు వస్తామని, కానీ అంతకంటే ముందు పశ్చిమాసియాలో సైనిక కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని అమెరికాకు చైనా షరతు విధించింది. ఈ ఘర్షణల వల్ల అంతర్జాతీయ ఇంధన ప్రవాహం, శాంతి, ప్రపంచ స్థిరత్వం దెబ్బతిన్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లిన్ జియాన్ మాట్లాడుతూ, ఉద్రిక్తతలు మరింత పెరగకుండా చర్యలు తీసుకోవాలని అమెరికాకు సూచించారు. ఘర్షణలు ఆగితేనే ప్రాంతీయ స్థిరత్వం సాధించగలమని పేర్కొన్నారు. ఈ నెల చివరలో ట్రంప్ బీజింగ్ పర్యటనపై అమెరికాతో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. హోర్ముజ్ ప్రాంతం మీదుగా అధిక ప్రయోజనాలు పొందుతున్న దేశం చైనాయేనని ట్రంప్ నిన్న వ్యాఖ్యానించారు. ఆ జలసంధిని రక్షించడానికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. చైనా నుంచి వచ్చే సమాధానాన్ని బట్టి తన బీజింగ్ పర్యటనపై నిర్ణయం ఉంటుందని అన్నారు. కాగా, ట్రంప్ పిలుపును జపాన్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా సహా పలు దేశాలు పట్టించుకోలేదు.

# యువగళం ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నా

మొదటి పేజి తరువాయి

'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' ఆవిష్కరణ తనకెంతో ఆనందాన్నిచ్చిందని ఆయన పేర్కొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని, ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆయన సాగించిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు ప్రతీకగా 58 అడుగుల ఎత్తైన కాంస్య విగ్రహాన్ని అమరావతిలోని శాఖమూరులో ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా జరిగిన ఈ విగ్రహావిష్కరణ మహోత్సవంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరజీవి త్యాగశిల్పం వద్ద ఆయన పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ఒక మనిషి త్యాగం ఒక జాతికి గౌరవంగా నిలిచింది. ఒక దీక్ష ఒక రాష్ట్రాన్ని ఇచ్చింది. పొట్టి శ్రీరాములు గారు మరణం లేని మహనీయుడు, త్యాగానికి మానవరూపం. ఆయన 125వ జయంతి రోజున 58 అడుగుల విగ్రహం రూపంలో మనకోసం మళ్లీ జన్మించారు. ఈ విగ్రహానికి ఏం పేరు పెట్టాలని దూండి రాకేష్ అడిగినప్పుడు, ఆయన త్యాగం గుర్తుకురావాలనే ఉద్దేశంతో 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' అని సూచించాను. ఈ విగ్రహం తెలుగుజాతి గొప్పతనాన్ని అమరావతి నుంచి అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళుతుంది" అని వివరించారు.

యువగళం హామీని నిలబెట్టుకున్నా

తాను తెలుగువాడినని, ఆంధ్రప్రదేశ్ పౌరుడినని గర్వంగా చెప్పుకుంటున్నానని, ఆ గౌరవాన్ని మనందరికీ ఇచ్చింది పొట్టి శ్రీరాములు అని లోకేశ్ అన్నారు. "యువగళం పాదయాత్రలో ఆర్యవైశ్య సోదరులను అనేకసార్లు కలిసి వారి సమస్యలు చర్చించాను. వారికిచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే అమరావతిలో అమరజీవి విగ్రహం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చాను. ఇచ్చిన హామీని ఇంత తక్కువ సమయంలో నిలబెట్టుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఈ విగ్రహంలోని 58 అడుగులు, ఆయన చేసిన 58 రోజుల దీక్షకు సంకేతం. మనం ఒక్కరోజు ఉపవాసం ఉండటానికే ఇబ్బంది పడతాం. అలాంటిది ఒక రాష్ట్రం కోసం ఆయన 58 రోజులు దీక్ష చేసి ప్రాణత్యాగం చేశారు. ఈ చరిత్రను భావితరాలకు అందించడం మనందరి బాధ్యత" అని లోకేశ్ ఉద్ఘాటించారు. కేవలం 194 రోజుల్లోనే విగ్రహ ఏర్పాటు పూర్తి చేసిన కూటమి ప్రభుత్వాన్ని, ట్రస్ట్ సభ్యులను, అధికారులను ఆయన అభినందించారు.

నిత్య పోరాటయోధుడు పొట్టి శ్రీరాములు

పొట్టి శ్రీరాములు జీవితాన్ని స్మరించుకుంటూ, ఆయన నిత్య పోరాటయోధుడని లోకేశ్ కొనియాడారు. "ఆయన స్వార్థం లేని ఉద్యమాలు చేశారు. గాంధీజీతో కలిసి సబర్మతి ఆశ్రమంలో పనిచేశారు. స్వాతంత్ర్య పోరాటంలో జైలుకు వెళ్లారు. నెల్లూరులో దళితుల ఆలయ ప్రవేశం కోసం, అంటరానితనంపై పోరాడారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడకపోవడం మహాపాపం అని ప్రకటించి, 'వస్తే రాష్ట్రం, పోతే ప్రాణం' అని నిశ్చయించుకున్నారు. దీక్షకు ఎవరూ స్థలం ఇవ్వకపోతే రోడ్డు మీదే చేస్తానన్న ఆయన స్ఫూర్తి నా యువగళం పాదయాత్రకు ప్రేరణగా నిలిచింది" అని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. 1952 అక్టోబర్ 19న మద్రాసులో బులుసు సాంబమూర్తి ఇంట్లో ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించినప్పుడు 53.9 కిలోల బరువున్న పొట్టి శ్రీరాములు, 58వ రోజుకు 38.1 కిలోలకు పడిపోయారని, అయినా వెనకడుగు వేయకుండా ప్రాణత్యాగంతో ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారని లోకేశ్ వివరించారు. ఆయన ప్రాణత్యాగం కోట్ల మందిని కదిలించి, ఢిల్లీని దిగివచ్చేలా చేసిందని, ఫలితంగా 1953 అక్టోబర్ 1న కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు.

భారతదేశ చిత్రపటాన్ని మార్చిన మహనీయుడు

ప్రముఖ చరిత్రకారుడు రామచంద్ర గుహ వ్యాసాన్ని ఉటంకిస్తూ, "పొట్టి శ్రీరాములు గారి దీక్ష తర్వాతే భారతదేశ చిత్రపటంపై భాషా ప్రయుక్త రాష్ట్రాల రేఖలు ఏర్పడ్డాయని గుహ అన్నారు. అందుకే ఆయనను 'భారతదేశ మెర్కాటర్'గా అభివర్ణించారు. 16వ శతాబ్దంలో ప్రపంచ పటాన్ని రూపొందించిన భౌగోళిక శాస్త్రవేత్త మెర్కాటర్. అంతటి గొప్ప వ్యక్తి చరిత్రను దేశం గుర్తుంచుకునేలా ఈ విగ్రహం దోహదపడుతుంది" అని లోకేష్ అన్నారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి రోశయ్యను స్మరించుకున్న లోకేశ్, ఆయన రాజకీయాలకు అతీతంగా పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్ కోరిక మేరకు పొట్టి శ్రీరాములు పేరు మీద స్మారక నాణెం విడుదల కోసం కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నామని లోకేష్ వెల్లడించారు. రాబోయే 12 నెలల్లో స్మృతివనం, ఫొటో గ్యాలరీ, మ్యూజియం, ఆడిటోరియం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎస్. సవిత, టీజీ భరత్, పి. నారాయణ, కందుల దుర్గేశ్, నాదెండ్ల మనోహర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యేలు, అధికారులు, పొట్టి శ్రీరాములు కుటుంబ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
www.localguidenews.com

జనరల్ న్యూస్

మంగళవారం-17-మార్చి-2026

## ఖమ్మంలో రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి పరామర్శ



ఖమ్మం, మార్చి 16: లోకల్ గైడ్ :పర్యటనలో భాగంగా రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి సోమవారం కేశవాపురం గ్రామాన్ని సందర్శించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోటు లెనిన్ తండ్రి పోటు సీతయ్య ఇటీవల పరమపదించిన సందర్భంగా ఆమె వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీతయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, ముఖ్యంగా లెనిన్ తల్లి తో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ రామబ్రహ్మం కూడా పాల్గొన్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులు, వార్డ్ మెంబర్లు రేణుక చౌదరిని కలిసి వివిధ స్థానిక సమస్యలపై చర్చించారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...

## జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ

### ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా రెవెన్యూ అధికారిణి



ఖమ్మం, మార్చి -16:లోకల్ గైడ్ :ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ప్రజల అర్జీలను స్వీకరించారు.తల్లాడ మండలం మల్లారం గ్రామ పంచాయతీ సర్పంచ్ కే. కిరణ్ కుమార్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పక్కనే ఖాళీగా ఉన్న ప్రభుత్వ బీసీ హాస్టల్ భవనంలోకి మార్చాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎంహెచ్ఓకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు.రాజ్యాంగ పరిరక్షణ వేదిక నుంచి ఖమ్మం మూడవ టౌన్ ప్రాంతం గాంధీ చౌక్ లో ఉన్న ఈద్గాను మరమ్మత్తులు, గోడ నిర్మాణం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్డిఓకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు.వైరా మండలం కోష్టాల గ్రామానికి చెందిన వార్డు సభ్యులు వి. సాంబయ్య గ్రామ సర్పంచ్ తన ఇష్టానుసారంగా నర్సరీ మొక్కలను పెంచుతున్నారని గ్రామానికి నష్టం జరుగుతుందని నివారించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వైరా ఎంపిడిఓ/డి.ఎల్.పి.ఓ. కు రాస్తూ విచారించి తగుచర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.




## గ్యాస్ కొరత ధరల పెరుగుదలపై సీపీఐ రాస్తారోకో

### బీజేపీ ప్రభుత్వ వైఫల్యాల వల్లే గ్యాస్ సంక్షోభం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి



చర్ల : లోకల్ గైడ్ :కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఫల్యాల కారణంగానే గ్యాస్ కొరత ఏర్పడి, గ్యాస్ ధరలు పెరిగాయని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు ఆరోపించారు. గ్యాస్ కొరతను నివారించి సరఫరాను మెరుగుపరచాలని, పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు.సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు చర్ల మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ సమీపంలో సోమవారం మెయిన్ రోడ్డుపై సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇరాన్‌పై జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలని, ప్రపంచ శాంతికి విఘాతం కలిగించే యుద్ధ చర్యలను నిలిపివేయాలని కోరారు. ఈ సందర్భంగా కల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో గ్యాస్ బండల తీవ్ర కొరత ఏర్పడి, గ్యాస్ ధరలు ఒక్కసారిగా రూ 60ల వరకు పెరిగాయని తెలిపారు. గ్యాస్ కొరత కారణంగా హోటళ్లు, హాస్టళ్లు మూతపడే పరిస్థితి ఏర్పడిందని, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బాధ్యతారహిత విధానాలే కారణమని విమర్శించారు. ఈ రాస్తారోకో నిరసన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ, మండల కార్యదర్శి నూప పోతయ్య, సహాయ కార్యదర్శులు కోటి ముత్యాలరావు, చల్లా లక్ష్మీనారాయణ, కోడిరెక్కల రాజారావు, నరసింహారావు, కూసం దుర్గాప్రసాద్, నూప రాముర‌మణ, వెంకటేశ్వర్లు, సాయి, కృష్ణ, ప్రవీణ్, రాజు, తిప్పాపురం సర్పంచ్ నూప సునీత, ఉప సర్పంచ్ కల్లూరి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.


## ఆరు గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలి:బిజెపి




నారాయణపేట మార్చి 16:లోకల్ గైడ్ :రాష్ట్ర ప్రభుత్వం హామీలను తక్షణమే అమలు చేయాల ని డిమాండ్ చేస్తు సోమవా రం బీజేపీ పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజనీర్ కి సమర్పించారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది. కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదు. ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడం తో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారప డాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు.అలాగే వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్లు అర్హులైన లబ్ధిదారులకు అందడంలేదు. మండలంలో దరఖాస్తులు చేసుకున్న అనేక మంది వృద్ధులు, వికలాంగులు మరియు ఒంటరి మహిళలకు ఇప్పటికీ పెన్షన్లు మంజూరు కాలేదు. అర్హులైన అభ్యర్థులందరి దరఖాస్తులను వెంటనే ఆమోదించి వారికి పెన్షన్లు అందించాలని కోరారు.పేదలకు ప్రభుత్వం ప్రకటిం చిన గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు దరఖాస్తులు సమర్పించి నప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదన్నారు. ఆ దరఖాస్తుల ను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాల ని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మిర్చి వెంకటయ్య, టౌన్ బిల్డర్ వెంకటరాములు, శ్యాంసుందర్ గౌడ్ ,ఆశప్ప, రఘురామయ్య గౌడ్,గోపాల్ యాదవ్,డీలర్ అశోక్,సైదప్ప నక్క సత్యనారాయణ,దత్తు జాజాపూర్ మణిశంకర్ మరియు పట్టణ కమిటీ అలాగే వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గీతం వర్సిటీలో లీప్ స్పేస్ పై శిక్షణ..

## పరిశోధకులకు సైన్స్ డైరెక్ట్ ఏఐ మార్గదర్శనం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని విజ్ఞాన వనరుల కేంద్రం (కేఆర్ సీ. (గ్రంథాలయం) ఆధ్వర్యంలో సైన్స్ డైరెక్ట్ ఏఐ సాధనం 'లీప్ స్పేస్' పై ఒకరోజు ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. పరిశోధకులు శాస్త్రీయ సాహిత్యాన్ని సమర్థవంతంగా కనుగొని, విశ్లేషించే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ శిక్షణలో ఎల్సెవియర్ కస్టమర్ సక్సెస్ మేనేజర్ శివాలికా వర్మ ప్రధాన శిక్షకురాలిగా పాల్గొని, సైన్స్ డైరెక్ట్ ఏఐ ఆధారిత ప్లాట్‌ఫామ్ 'లీప్ స్పేస్' వినియోగంపై ఆచరణాత్మక మార్గదర్శకత్వం అందించారు. స్కోపస్ డేటా, సైన్స్ డైరెక్ట్ పూర్తి టెక్స్ట్ వనరులను ఉపయోగించి పరిశోధన అంతర్దృష్టులను ఎలా అభివృద్ధి చేయాలో వివరించారు. సాలిడ్-స్టేట్ బ్యాటరీ టెక్నాలజీ, మైక్రోప్లాస్టిక్స్ ప్రభావం, సీఆర్ఐఎస్పీఆర్ జన్యు సవరణ వంటి ఆధునిక పరిశోధనాంశాలపై అవగాహన కల్పించారు. అలాగే జనరేటివ్ ఏఐ భద్రత, పీఎఫ్ఏఎస్ కాలుష్యం, భారీ భాషా నమూనాల పరిశోధనలలో ప్రముఖ రచయితలను గుర్తించే విధానాన్ని వివరించారు. ఫైండ్ ఫండింగ్ ఫీచర్' ద్వారా పరిశోధన గ్రాంట్లు, సహకార అవకాశాలను గుర్తించే విధానాన్ని కూడా వివరించారు. కార్యక్రమ ప్రారంభంలో ఎల్సెవియర్ సంస్థకు చెందిన ప్రణవ్ శుక్లా గీతం పరిశోధనలకు అందిస్తున్న మద్దతును వివరించారు. ఈ కార్యక్రమంలో గీతం వివిధ విభాగాల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు. కే.ఆర్.సీ.డైరెక్టర్ ఎస్.పి.ఏ.బాలసుబ్రమణియన్, ఉప గ్రంథపాలకుడు కె. రామకృష్ణల పర్యవేక్షణలో నిర్వహించగా, సహాయ గ్రంథపాలకుడు కె.దుర్గాప్రసాద్ సమన్వయం చేశారు.

## వట్టిపోయిన కృష్ణమ్మ... "చి వరి"కి ఉరి లిఫ్టుల ద్వారా నీరందక రైతుల ఆందోళన

### బీటలు వారుతున్న వరి పొలాలు

### ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతుల మొర



నారాయణపేట మార్చి 16లోకల్ గైడ్ ::కృష్ణా నది తీరంలో ఉన్న రైతులు కృష్ణ నది వట్టి పోవడంతో వరి సాగు చేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు.లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చివరి ఆయకట్టుకు సాగు నీరు అందే అవకాశం లేదని ఇప్పటికే చివరి ఆయకట్టులో సాగు చేసిన వరి పంటలు బీటలు వారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రధానంగా కృష్ణ నది తీరంలోని ముడుమాల్ ఏ , బి ఎత్తిపోతల పథకాల కింద ముడుమాల్ పుంజనూర్ కోల్పూర్ అడివి సత్యవర్, మందిపాల్, గజరం దొడ్డి గ్రామాలకు సాగునీరు అందుతుంది. ప్రస్తుతం కృష్ణానది వట్టి పోవడంతో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు.నెల రోజులు గడిస్తే పంటలు చేతికొస్తాయనీ రైతులు తెలిపారు.ఈ లిఫ్టుల కింద సుమారు 2వేల ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు.ప్రస్తుతం వరి పంట పొట్ట పోసుకుంటున్నది.మరో నెల రోజులు సాగునీరు అందితే పంట పండి బయట పడతామని రైతులు చెబుతున్నారు.కానీ కృష్ణ నదిలో నీరు వట్టిపోవడంతో లిఫ్ట్ లకు నీరు అందడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని తెలంగాణలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని రాష్ట్ర ప్రభుత్వం కర్ణాటక రాష్ట్రంతో మాట్లాడి నీటిని విడుదల చేయించి తెలంగాణ రైతుల ఇబ్బందులు తీర్చాలని రైతులు కోరుతున్నారు.నీటి విడుదల కాకపోతే వేల ఎకరాల్లో వరి దెబ్బతిని పంట చేతికి అందక అప్పుల పాలై ఉరి వేసుకోవాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు.రాష్ట్ర ప్రభుత్వం పంటను కాపాడే చర్యలు తీసుకోవా లని కోరుతున్నారు.







**30 ఎకరాలు కౌలుకు తీసుకున్నా**

లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఉండడంతో మాగనూర్ మండలం కోల్పూర్ రైతునర్సింలుగౌడ్ 30 ఎకరాలు లీజుకు తీసుకుని వరి పంట సాగు చేశానని తెలిపారు.ప్రస్తుతం పంట పొట్ట దశలో ఉందని త్వరలో వెన్నెళ్లుతుందని అన్నారు. అయితే కృష్ణ నదిలో నీరు లేక సాగు నీరు అందక పోతే మొత్తం నాశనం అవుతుంద న్నారు.

**మంత్రి దృష్టికి తీసుకొ చ్చాం**

కృష్ణ తీరంలోని లిఫ్ట్ ఇరిగేషన్ కింద రైతులు పడుతున్న ఇబ్బందులను రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకెళ్లామని మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ లింగం తెలిపారు.మంత్రి సానుకూలంగా స్పందించారని కర్ణాటక ప్రభుత్వం సంబంధిత అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేయించి పంటలు కాపాడుతామని హామీ ఇచ్చారని తెలిపారు.

## పాపిరెడ్డి కాలనీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ దుస్థితి

### కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై రవి యాదవ్ ఆగ్రహం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పాపిరెడ్డి కాలనీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ దయనీయ స్థితికి చేరుకోవడంపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన హాల్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలు చిన్నా-పెద్ద కుటుంబ కార్యక్రమాలు నిర్వహించు కోవడానికి ఈ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌ను నిర్మించిందని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హాల్ పూర్తిగా నిర్లక్ష్యానికి గురై దయనీయ స్థితికి చేరుకుందని విమర్శించారు. హాల్‌లో లైట్లు, బోర్డులు కనిపించకపోవడం, ఫ్యాన్లు పాడైపోవడం, స్విచ్‌బోర్డులు మాయమవడం, సీలింగ్ ధ్వంసమవడం, మొత్తం ప్రాంగణం మురికితో నిండిపోవడం వంటి సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే బాత్రూమ్స్ నుంచి దుర్వాసన వస్తోందని, హాల్‌లో ఎక్కడ చూసినా నిర్లక్ష్యమే కనిపిస్తోందని తెలిపారు. "పెళ్లిళ్ల సీజన్ జరుగుతున్న సమయం లో ప్రజలు ఈ హాల్‌ను ఉపయోగించుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే, జీహెచ్‌ఎంసీ అధికారులు ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదు అని రవి యాదవ్ విమర్శించారు. మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌ను తక్షణమే మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జీహెచ్‌ఎంసీ కార్యాలయం, ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట భారీ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ ముదిరాజ్, గడ్డం శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, రాజు గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, రాంబాబు, శివాజీ, శ్రీకాంత్ యాదవ్, ఏలు మల్లయ్య, మల్లేష్, గోపి, తదితరులు పాల్గొన్నారు.



## శేరిలింగంపల్లిలో ఘనంగా

## దావత్-ఎ-ఇఫ్తార్ హరీష్ రావు, మాధవరం కృష్ణారావుతో

### -కలిసి పాల్గొన్న మారబోయిన రవి యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కొండాపూర్: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లాఉద్దీన్ పటేల్ ఆధ్వర్యంలో దావత్-ఎ-ఇఫ్తార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ ఇఫ్తార్ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ నాయకులతో కలిసి పాల్గొని ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందును పంచుకున్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం సామరస్యానికి, సోదరభావానికి ప్రతీకగా నిలిచింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..రంజాన్ మాసం శాంతి, సహనం, దాతృత్వం వంటి విలువలను సమాజానికి అందించే పవిత్ర కాలమని పేర్కొన్నారు. ఉపవాస దీక్ష అనంతరం ఇఫ్తార్ విందును కలిసి పంచుకోవడం ద్వారా పరస్పర ప్రేమాభిమానాలు మరింత బలపడతాయని తెలిపారు. అల్లాహ్ దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పఠాన్ చేరు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, మాధవరం రంగారావు, చందానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నవతా రెడ్డి, ఎర్రబెల్లి సతీష్ రావు, మల్లారెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్, వల్ల హరీశ్ రావు, సంగారెడ్డి, శివరాజ్ ముదిరాజ్, విజయ్ రెడ్డి, మల్లేష్ ముదిరాజ్, గంగాధర్ గౌడ్, మున్నా, సంతోష్, నరేందర్, మజీత్, సంతోష్ నాయుడు, ముజీబ్ తదితర బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రంజాన్ మాసం శాంతి, సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు.

## బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ సభ్యుడిగా

## ఆకుల మహేష్ కుమార్ ఎన్నిక

### -శుభాకాంక్షలు తెలిపిన..బి నారాయణ, కె చెన్నారెడ్డి, కృష్ణ, వి నరేందర్




హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రంగారెడ్డి ప్రాంతానికి చెందిన న్యాయవాది ఆకుల మహేష్ కుమార్ బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ సభ్యుడిగా ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయనకు బి.నారాయణ, కె.చెన్నారెడ్డి, జర్నలిస్ట్ కృష్ణ, వి.నరేందర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికలలో ఆకుల మహేష్ కుమార్ మొత్తం 1085 ఓట్లతో విజయం సాధించారు. ఇతర అభ్యర్థులతో పోలిస్తే ఆయనకు విస్తృత మద్దతు లభించింది. ఈ ఎన్నికలలో 708, 293, 1001 వంటి ఓట్ల తేడాతో ఇతర అభ్యర్థులు ఉన్నప్పటికీ, మహేష్ కుమార్ స్పష్టమైన ఆధిక్యంతో గెలుపొందారు. ఈ సందర్భంగా బి.నారాయణ, చెన్నారెడ్డి, కృష్ణ, వి.నరేందర్ మాట్లాడుతూ..ఆకుల మహేష్ కుమార్ న్యాయవాద వృత్తిలో కష్టపడి పనిచేస్తూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన అంకితభావం, నిబద్ధత వల్లే న్యాయవాదుల నుండి విశేష మద్దతు లభించి బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికయ్యారని తెలిపారు. బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఆయన తెలంగాణ రాష్ట్రంలోని న్యాయవాదుల సంక్షేమం, వృత్తి అభివృద్ధి, న్యాయవ్యవస్థ బలోపేతానికి మరింత కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆకుల మహేష్ కుమార్ పదవీకాలం విజయవంతంగా కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

## పని మనిషి దొంగతనం బట్టబయలు

### -60 గ్రాముల బంగారం స్వాధీనం

### -సీసీటీవీ ఆధారంగా మియాపూర్ పోలీసులు నిందితురాలి అరెస్ట్



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఇంటి దొంగతనాన్ని పోలీసులు చాకచక్యంగా ఛేదించి నిందితురాలిని అరెస్ట్ చేసి దొంగిలించిన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. హాఫీజ్‌పేట్‌లోని ఆదిత్య ఇంపీరియల్ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న శ్వేతా అక్కేనపల్లి అనే ప్రైవేట్ ఉద్యోగి 2026 ఫిబ్రవరి 14న సాయంత్రం తన ఇంట్లో ఉంచిన సుమారు 60 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.4000 నగదు కనిపించకుండా పోయినట్టు మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమ ఇంటికి ప్రతిరోజూ శుభ్రపరిచే పనుల కోసం వచ్చే పనిమనిషిపైనే అనుమానం ఉన్నట్లు ఆమె పోలీసులకు తెలిపింది. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు ఇంట్లో ఉన్న సీసీటీవీ ఫుటేజీని పరిశీలించి దొంగతనానికి పాల్పడిన పనిమనిషిని గుర్తించారు. అనంతరం న్యూ కాలనీ, ఓల్డ్ హాఫీజ్‌పేట్ ప్రాంతంలో నివసిస్తున్న నిందితురాలిని అదుపులోకి తీసుకుని విచారణ జరిపారు. విచారణలో ఆమె సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో పనిచేసే ఇంట్లోనే బంగారు ఆభరణాలను దొంగిలించినట్లు ఒప్పుకుంది. ఆమె వద్ద నుండి హారం, నల్లపూసల గోల్డ్ చెయిన్, బ్రాస్లెట్, చెవి రింగులు సహా మొత్తం దొంగిలించబడిన ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇళ్లలో పని చేసుకునే వ్యక్తులను నియమించే ముందు వారి వివరాలను ధృవీకరించు కోవాలని, అపార్ట్మెంట్లలలో తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా చర్యలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని మియాపూర్ పోలీసులు ప్రజలకు సూచించారు.

## దేశాభివృద్ధికి జనగణన అత్యంత కీలకం.

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ : లోకల్ గైడ్ : దేశాభివృద్ధికి జనగణన అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ అభిలాష అన్నారు.భారత జనాభా గణన - 2027 కి సంబంధించి, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో జనగణన ప్రక్రియ కీలక భూమిక పోషిస్తుందని అన్నారు. అధికారులు చేపట్టే జనగణన ఆధారంగానే ప్రభుత్వం ప్రజలకు అవసరమయ్యే పథకాల అమలు, మౌలిక సదుపాయాల కల్పన, ఇతర ప్రజా ప్రయోజనాల రూపకల్పనలో జనగణన ప్రక్రియ ఆధారం అని అన్నారు. దేశాభివృద్ధికి దిక్సూచిలా నిలిచే జనాభా గణన ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జనగణన ప్రక్రియకు సంబంధించి, గృహాల గుర్తింపు, జనగణన వివరాల నమోదులో తప్పులకు తావు ఉండకూడదని పేర్కొన్నారు. మాస్టర్ ట్రైనర్లు అందించే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని వివరించారు. ఎటువంటి సందేహాలు ఉన్నా మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. జనగణన ప్రక్రియను బాధ్యతగా నిర్వర్తించి, విజయవంతం చేయాలన్నారు. మాస్టర్ ట్రైనర్లు అధికారులకు జనగణనకు సంబంధించి అన్ని అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, సీపీఓ జీవరత్నం, డిపివో శ్రీనివాస్, జెడ్పీ సీఈవో శంకర్,ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి పట్టణం- ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం

### వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా వ్యవసాయ యాంత్రీకరణ పద్ధతులను పాటించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్



. సత్తుపల్లి:లోకల్ గైడ్: నియోజకవర్గం లోని సత్తుపల్లి, వేంసూరు, కల్లూరు, పెనుబల్లి తల్లాడ మండలాలకు సంబంధించిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025-2026 ద్వారా రాయితీ పనిముట్లను ఆయన పంపిణీ చేశారు.ఐదు మండలాల్లోని లబ్ధిదారులకు 50 శాతం సబ్సిడీపై రోటవెటర్స్,



బేయిలర్స్,స్ప్రేయర్లు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ.. ప్రస్తుతం వ్యవసాయం లాభసాటిగా లేదని, పెట్టుబడి భారమవుతుందని తెలిపారు.అందుకే ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రోత్సాహం అందిస్తోందన్నారు.ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో సాంకేతిక, యాంత్రీకరణ మార్పులు వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి,సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహనా కమల్ పాషా, కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్, సత్తుపల్లి ఏఎంసి వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్ప రెడ్డి,సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు,వ్యవసాయశాఖ అధికారులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో మెనూ అమలుశు భ్రతపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు: కలెక్టర్ హైమవతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్ తెలంగాణ) మార్చి16:గురుకుల విద్యాలయాలు మరియు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో మెనూ అమలు, పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కే. హైమవతి హెచ్చరించారు.సోమవారం కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమానికి ముందు జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లను తనిఖీ చేసినప్పుడు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం సరైన పరిమాణంలో విద్యార్థులకు అందించకపోవడం, వంటగదులు మరియు స్టోర్ రూముల్లో పరిశుభ్రత లోపించడం గమనించామని తెలిపారు.




మండల స్థాయి అధికారులు ప్రతి రోజు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజన సమయంలో హాస్టళ్లను తనిఖీ చేసి విద్యార్థులకు సరైన ఆహారం అందేలా పర్యవేక్షించాలని ఆదేశించారు.ఆదివారం రాత్రి జిల్లా కేంద్రంలోని పోస్ట్ మెట్రిక్ బీసీ బాలికల హాస్టల్ మరియు ఎస్సీ వెల్ఫేర్ పోస్ట్ మెట్రిక్ బాలికల హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీ చేసినప్పుడు వంటగదులు, స్టోర్ రూములు అపరిశుభ్రంగా ఉన్నట్లు గమనించానని కలెక్టర్ తెలిపారు. ఈ విషయంపై ప్రశ్నించినప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోస్ట్ మెట్రిక్ బీసీ బాలికల హాస్టల్ సంక్షేమ అధికారిని సస్పెండ్ చేయాలని, వాచ్మెన్ మరియు వంట మనిషిని విధుల నుంచి తొలగించాలని జిల్లా బీసీ సంక్షేమ అధికారిని ఆదేశించారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అన్ని శాఖల అధికారులు ప్రతిరోజూ ఫోటోలతో సహా వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని, గ్యాస్ కృత్రిమ కొరత రాకుండా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ నెల 22న రాష్ట్ర ముఖ్యమంత్రి నంగునూరు మండలం నర్మెట్టలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ, జిల్లా కేంద్రంలో జిల్లా జైలు ప్రారంభోత్సవ కార్యక్రమాలకు అధికారులు సిద్ధం కావాలని సూచించారు.ఈ సందర్భంగా మిషన్ భగీరథ నీటి స్వచ్ఛతపై మిషన్ భగీరథ అధికారులు డెమో నిర్వహించి, ఆర్ఓ నీరు మరియు బోర్ నీటితో పోలిస్తే మిషన్ భగీరథ నీరు ఎలా శుద్ధమైనదో వివరించారు. ప్రజల్లో మిషన్ భగీరథ నీరు త్రాగేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మతో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి, మియాపూర్, మాదాపూర్ లో అక్రమ నిర్మాణాల జోరు

-టౌన్ ప్లానింగ్ అవినీతి బహిర్గతం చేయాలంటూ మదర్ సేవా సమితి విజ్ఞప్తి

-అక్రమ నిర్మాణాలపై మదర్ సేవా సమితి చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి ప్రజావాణిలో ఫిర్యాదు





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి, మియాపూర్, మాదాపూర్ సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని “మదర్ సేవా సమితి” చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్కు ప్రజావాణి ద్వారా ఫిర్యాదు చేశారు. సమితి తెలిపిన వివరాల ప్రకారం, పాపిరెడ్డినగర్, రాజీవ్ గృహకల్ప, కొండాపూర్, గచ్చిబౌలి, నానక్ రామ్గూడ, మియాపూర్, చందానగర్, హఫీజ్పేట్, మాదాపూర్, అయ్యప్ప సొసైటీ తదితర ప్రాంతాలలో నివాస అనుమతులు తీసుకుని, నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల వాణిజ్య సముదాయాలు నిర్మిస్తున్నారని ఆరోపించారు. సరైన సెట్ బ్యాక్, పార్కింగ్ సౌకర్యాలు లేకుండానే 50 నుంచి 300 గజాల స్థలాలలో 5 నుంచి 9 అంతస్తుల భవనాలు నిర్మించి అద్దెలకు ఇచ్చి భారీగా లాభాలు పొందుతున్నారని పేర్కొన్నారు. ఈ అక్రమ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారులు, సర్కిల్ డిప్యూటీ కమిషనర్లు, సిబ్బంది సహకరిస్తున్నారని, లంచాలు తీసుకుని అక్యుపెన్సీ సర్టిఫికెట్లు (ఓసి) జారీ చేస్తున్నారని ఆరోపించారు. దీంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం దెబ్బతింటోందని తెలిపారు. హైకోర్టు, గ్రీన్ ట్రిబ్యునల్ పలుమార్లు హెచ్చరించినప్పటికీ పరిస్థితి మారలేదని, అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో ఇచ్చిన ఫిర్యాదులు, పత్రికలలో వచ్చిన కథనాలను కూడా జతపరిచినట్లు తెలిపారు. “మానవ సేవే మాధవ సేవ” అనే నినాదంతో పనిచేస్తున్న సమితి, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేసింది.

## భవిత కేంద్రం, విద్యా సంస్థల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి...

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల నైపుణ్యాలు పెంపొందించేందుకు ఆధునిక పరికరాలు, వసతుల ఏర్పాట్లు

### విద్యార్దులలో ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం పెరిగేలా పకడ్బందీగా ఎర్లీ చైల్డ్ రీడ్స్ అమలు

### 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు రీడింగ్ స్కిల్స్ పెంపుపై ప్రతిరోజు గంట సమయం తరగతులు

### కొణిజర్ల మండలంలోని భవిత కేంద్రం, చిన్న మునగాల లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు ఎర్లీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





ఖమ్మం, మార్చి - 16:లోకల్ గైడ్ :ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు (దివ్యాంగులైన) అన్ని రకాలుగా శిక్షణ, సహకారం అందించి సాధారణ పిల్లలకు సమానంగా తీర్చిదిద్దడమే భవిత కేంద్రం ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.సోమవారం వైరా నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. కొణిజర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణ గల భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నూతనంగా మెరుగైన మౌళిక సదుపాయాలతో రూపొందించిన పురోగతి పనులను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. వాల్, పెయింటింగ్, బలహీనమైన పిల్లలకు ఫిజియోథెరపీ, వినికిడి, స్పీచ్ థెరపీ మిషనరీ, కృత్రిమ పరికరాలతో అక్కడ విద్యార్థులకు అందిస్తున్న శిక్షణ, వసతులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు మెరుగుపరచాలని, వివిధ బోధన ఉపకరణాలతో నాణ్యమైన విద్యను అందించి వారి మానసిక అభివృద్ధికి కృషి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం కొణిజర్ల మండలం చిన్న మునగాల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించే ఎర్లీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెండు, మూడవ తరగతి గదులలో విద్యార్థులు ఇంగ్లీషు అక్షరాలు, పదాల ఉచ్చారణను కలెక్టర్ చదివించారు. అదే ప్రాగణంలో ఉన్న ఆంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు, గర్భిణి మహిళలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం, కోడిగుడ్లు అందించాలని సిబ్బందికి సూచించి, రికార్డు పుస్తకాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ భవిత కేంద్రాల్లో ప్రత్యేక విద్యా విధానం ద్వారా దివ్యాంగులైన పిల్లలు మానసికంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. చిన్న వయసులోనే ఈ కేంద్రాల్లో చేర్పించడం ద్వారా తల్లిదండ్రుల అవసరం లేకుండా వారి పనులు వారే చేసుకునే స్థాయికి చేరుకుంటారని కలెక్టర్ వివరించారు.జిల్లాలో ప్రభుత్వ అంధుల, బధిరుల పాఠశాల, భవిత కేంద్రాల్లోని దివ్యాంగులైన పిల్లల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్నామని, కావాలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు.ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల నైపుణ్యాలు పెంపొందించేందుకు ఆధునిక యంత్రాలు, వసతులతో వివిధ వైకల్యం కలిగిన శారీరకంగా బలహీనమైన వారికి ఫిజియోథెరపీ, మాటలు రాని వారికి స్పీచ్ థెరపి ఇప్పించడం, వినికిడి సక్రమంగా లేని పిల్లలకు వినికిడి పరికరాలు, ప్రత్యేకమైన బోధన ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.భవిత సెంటర్ లలో ప్రతిపాదించిన అభివృద్ధి పురోగతి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, దివ్యాంగ విద్యార్థులకు అనుకూలంగా భవిత సెంటర్లను తీర్చిదిద్దాలని తెలిపారు. అధికారులు అంగన్వాడీ, భవిత సెంటర్ ప్రభుత్వ అభివృద్ధి పనులు, భవనాలు, పాఠశాలల్లో కిచెన్ షెడ్, శౌచాలయాల నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించాలని అన్నారు.అదే విధంగా నిర్మాణంలో ఉన్న భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసే విధంగా గుత్తేదారులకు సూచనలు ఇవ్వాలని తెలిపారు. శిధిలావస్థ లో ఉన్న అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాల భవనాలను గుర్తించి వాటి స్థానంలో నూతనంగా మంజూరైన భవనాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఏ విషయంలో సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని, పాఠశాల ఆదనపు తరగతి గదులు నిర్మాణాల ఏర్పాటులో జాప్యం చేయకూడదని ఇదివరకే అనుమతులు ఇచ్చిన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎర్లీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. విద్యా ప్రమాణాల పెంపుదలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంఓ ప్రవీణ్ కుమార్, విద్యా శాఖ ఇఇ బుగ్గయ్య, కొణిజర్ల మండల విద్యాధికారి అబ్రహం, హెడ్ మాస్టర్ నాగమల్లేశ్వర రావు, ఏఈ సురేష్, సర్పంచ్ పూనాటి బాబురావు, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రీజనల్ రింగ్ రోడ్ కోసం భూ సేకరణకు రైతులు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ కె. హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్ తెలంగాణ)మార్చి16:సోమవారం గజ్వేల్ సమీకృత కార్యాలయ సముదాయంలోని మీటింగ్ హాల్లో రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణం కారణంగా భూమిని కోల్పోతున్న జగదేవ్పూర్ మండలం చెబర్తి, అల్రాజీపేట, పిర్లపల్లి, ఇటిక్యాల గ్రామాల రైతులతో ఆర్బిట్రేషన్ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గం గుండా రీజనల్ రింగ్ రోడ్ వెళ్లడం ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు. ప్రజా అవసరాల కోసం భూమిని ఇవ్వడానికి రైతులు ముందుకు రావడం శుభపరిణామమని పేర్కొన్నారు.భూమిని త్యాగం చేస్తున్న రైతులకు ప్రభుత్వం తరఫున దక్కాల్సిన నష్టపరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ నియమావళి ప్రకారం అందరికీ ఆమోదయోగ్యమైన పరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చంద్రకళ, తహసిల్దార్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ నగర్ ప్రజల తాగునీటి సమస్యపై అధికారులకు వినతి

### వెంటనే పరిష్కారం కోరిన ఆంజనేయులు సాగర్



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ బస్తీలో ఎత్తైన ప్రాంతంలో అక్కడి నివాసితులకు సరిపడా తాగునీరు చేరడం లేదనీ,. ముఖ్యంగా వేసవి కాలం కావడంతో అక్కడ నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ వెంటనే వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ హరి శంకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎత్తైన ప్రాంతం కారణంగా అక్కడి ఇళ్లకు సరిపడా నీరు చేరేలా ప్రత్యేకంగా బూస్టర్ మోటార్ ఏర్పాటు చేయాలని, అలాగే నీటి పైప్లైన్ ఒత్తిడిని పెంచి తాగునీటి సరఫరాను మెరుగుపరచాలని వినతిపత్రంలో కోరారు. అంతేకాకుండా, సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు తాత్కాలికంగా ఆ ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సరఫరా చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు.దానికి స్పందించిన జనరల్ మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్న సాగర్ , నరసింహ, వెంకటేష్,, రోహిత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పన.




నిర్మల్ :లోకల్ గైడ్ :భైంసా పట్టణంలోని జిపిఎల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు, సింగిల్ యూసేజి ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలపై, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ శాస్త్రవేత్త బి. తిరుపతి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటం వల్ల ప్రజల్లో ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, సింగిల్ యూసేజి ప్లాస్టిక్ నిషేధం లో ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయ మార్గాలను ఆయన విద్యార్థులకు వివరించారు. సి.పి.సి.బి రిజిస్ట్రేషన్ నంబర్ కలిగిన బయో-డిగ్రేడబుల్ (జీవ విచ్ఛిన్నం చెందే) సంచుల వివరాలను విద్యార్థులకు వివరించారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ టి సర్వీసుల మంజూరుకు సింగిల్ విండో వ్యవస్థ

ఖమ్మం :లోకల్ గైడ్ :వినియోగదారుల హెచ్ టి. 11 కేవీ , 33 కేవీ ఆ పై వోల్టేజి సర్వీసుల మంజూరు వేగవంతం చేయడానికి సింగిల్ విండో వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతుందని . ఖమ్మం... సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్... ఇనుగుర్తి శ్రీనివాసాచారి స్పష్టం చేశారు . ఇప్పటి వరకు సింగిల్ విండో ద్వారా 12 హెచ్ టి. 11 కేవీ , 33 కేవీ సర్వీసులు మంజూరు చేశామని చెప్పారు . హెచ్ టి. 11 కేవీ , 33 కేవీ , ఆ పై వోల్టేజి సర్వీసుల మంజూరు వేగవంతం , మరింత సరళీకృతం అయ్యిందని చెప్పారు . హెచ్ టి మానిటర్ సెల్ ను సర్కిల్ ఆఫీస్, కార్పొరేట్ ఆఫీస్ లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు . ఇందులో భాగంగా 11 కేవీ వోల్టేజి దరఖాస్తులను సర్కిల్ ఆఫీస్ ఏ.డి.ఈ కమర్షియల్ అధికారి మానిటర్ చేస్తారని, అలాగే 33 కేవీ వోల్టేజి, ఆపై వోల్టేజి దరఖాస్తులను ఏ.డి.ఈ కమర్షియల్ కార్పొరేట్ ఆఫీస్ అధికారి మానిటర్ చేస్తారన్నారు . ఈ సింగిల్ విండో కొత్త విధానం వలన మొదట వినియోగదారులు టీజీనపీడీసీల్ పోర్టల్లో అవసరమైన పత్రాలతో హెట్ దరఖాస్తులు( టీజీ ఐపాస్ లో నమోదు కానటువంటివి) నమోదు చేసుకున్న తర్వాత కొత్త అప్లికేషన్ నంబర్ ఉత్పన్నమవుతుంది . అలా వచ్చిన కొత్త దరఖాస్తులు టీజీనపీడీసీల్ యొక్క సంబంధిత సర్కిల్లలో డాష్ బోర్డులో కనిపిస్తుంది. ప్రతిరోజూ కమర్షియల్ అధికారులు డాష్ బోర్డుని మానిటర్ చేస్తూ ఉంటారు.. దరఖాస్తు నమోదు చేసుకున్న తర్వాత 11కేవీ , 33 కేవీ ఆ పై వోల్టేజి దరఖాస్తులు సంబంధిత అధికారులకు ఎస్టిమేట్ల కొరకు పంపించబడుతుందని , ఏడి కమర్షియల్ సర్కిల్ ఆఫీస్ ఫీల్డ్ స్టాఫ్ ఫీజిబిలిటీ కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కోసం లొకేషన్ను సందర్శిస్తారు. 33 కేవీ మరియు ఆ పై వోల్టేజి ఎస్టిమేట్లను కార్పొరేట్ ఆఫీస్ అధికారులు అనుమతులు ఇస్తారు. ఇక 33కేవీ ఆ పై వోల్టేజి దరఖాస్తులు అయితే, ఆన్లైన్లో సంబంధిత సి ఇ /కమర్షియల్ & ఆర్ ఎ సి /టీజీ ట్రాన్స్కోహైదరాబాద్ కి ఫీజిబిలిటీ కోసం పంపించబడుతుంది 11కె వోల్టేజి దరఖాస్తులు పరిశీలించి ఫీజిబిలిటీ ఉంటె రెండు రోజుల్లో అప్లోడ్ చేయబడుతుంది. వివిధ కారణాల వల్ల సాధ్యపడకపోతే, 2 రోజులలోపు ఆ సూచనలు వినియోగదారునికి రూపేణా పంపబడుతుంది. అలాగే 33 కేవీ , ఆపై వోల్టేజి దరఖాస్తులు పరిశీలించి వాటికీ కావాల్సిన మౌలిక వసతుల ఏర్పాటుకు పొందుపరచిన సమయానుగుణంగా మంజూరు చేయడం జరుగుతుందన్నారు . సింగిల్ విండో వ్యవస్థ వలన త్వరిత గతిన సర్వీసులు మంజూరు అవుతాయని, ప్రతి సారి ఆఫీసులకు రాకుండా ట్రాక్ చేసుకునే సౌకర్యం ఉందని అన్నారు . దీని వలన అత్యంత పారదర్శకత పెరుగుతుందని, వినియోగదారులు దరఖాస్తుల స్థితి గతులను ఎప్పటి కప్పుడు ఎస్ఎంఎస్ రూపేణా సమాచారం పంపబడుతుందని వివరించారు.

## బొల్లారం ప్రజలకు బహిరంగ విన్నపం.. కాలుష్యం మనకు.. కాసులు ప్రభుత్వానికా




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సీఎంసీ బొల్లారం, 272 డివిజన్ పరిశ్రమల కాలుష్యంతో ఎన్నో ఏళ్ళుగా ఇబ్బందులు పడుతున్న బొల్లారం ప్రాంత ప్రజలకు కనీస సౌకర్యాలు కూడా అందకపోవడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత నలభై ఏళ్లుగా పరిశ్రమల నుండి వెలువడు తున్న కాలుష్యంతో బొల్లారం పరిసరాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రత్యేకంగా భూగర్భ జలాలు కలుషిత మవడంతో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చిందని, చాలామంది ప్రజలు స్వచ్ఛమైన నీటి కోసం ఇతర ప్రాంతాలపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. పరిశ్రమల కాలుష్యాన్ని భరించాల్సిన పరిస్థితి ఒకవైపు ఉంటే, మరోవైపు తాగునీటి కోసం అదనపు ఖర్చులు చేయాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం బొల్లారం ప్రాంత ప్రజలకు ఉచితంగా తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చినా ఆ హామీ అమలు కాలేదని ప్రజలు గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు కూడా ప్రభుత్వం ప్రజల పక్షాన ఉన్నామని చెబుతూనే, నీటి సరఫరాకు మీటర్లు ఏర్పాటు చేసి బిల్లులు వసూలు చేయడం అన్యాయమని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమల వల్ల కాలుష్యానికి గురైన ప్రాంతాలశ్రీశీ నివసిస్తున్న ప్రజలకు కనీసం ఉచితంగా తాగునీరు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, అలాంటి పరిస్థితిలో నీటి బిల్లులు వేయడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బొల్లారం ప్రాంతంలో కాలుష్య సమస్యను శాశ్వతంగా పరిష్కరించడంతో పాటు ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు ఉచితంగా అందించేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## అసెంబ్లీ సమావేశాల్లో “ ఆశవర్కర్స్ “సమస్యల గురించి చర్చించాలి



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 16 :తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ఆశా వర్కర్ సమస్యల పై చర్చించాలని సి ఐ టి యు సింగరేణి మండల కన్వీనర్ కే. నరేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆశ వర్కర్స్ తో నిరసన తెలియజేసి మెడికల్ ఆఫీసర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కే. నరేంద్ర మాట్లాడుతూ ఆశా వర్కర్స్ కి నేలకు 18, 000 / వేల రూపాయల ఫిక్స్ వేతనం చెల్లించాలని , కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు కనీస వేతనాన్ని అమలు చేయాలని, ఆశ వర్కర్స్ కి రిటైర్మెంట్ బెనిఫిట్స్ చట్టం చేయాలని, ఇన్సూరెన్స్ , పి ఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, నాలుగు లేబర్ కోడ్ బిల్లులు ను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని, ఆశా వర్కర్స్ ను పర్మినెంట్ చేయాలని , ఆశా వర్కర్స్ పై వేధింపులు ఆపి , ఉద్యోగ భద్రత కల్పించాలని కే. నరేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించాడు . రేపు కలెక్టరేట్ ముందు జరిగే ధర్నా , ఈ నెల 26 వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు ఎల్లబోయిన రాధ , మండల అధ్యక్ష కార్యదర్శులు వాంకుడోత్ కమల , ఎన్. పద్మ , కళ్యాణి , సరస్వతి , చంద్రమ్మ , నాగలక్ష్మి , దేవ కరుణ , వీ . నాగమ్మ , ఆర్ . పద్మ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాల్లో " ఆశవర్కర్స్ "సమస్యల గురించి చర్చించాలి



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 16 :తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ఆశా వర్కర్ సమస్యల పై చర్చించాలని సి ఐ టి యు సింగరేణి మండల కన్వీనర్ కే. నరేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆశ వర్కర్స్ తో నిరసన తెలియజేసి మెడికల్ ఆఫీసర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కే. నరేంద్ర మాట్లాడుతూ ఆశా వర్కర్స్ కి నేలకు 18, 000 / వేల రూపాయల ఫిక్స్ వేతనం చెల్లించాలని , కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు కనీస వేతనాన్ని అమలు చేయాలని, ఆశ వర్కర్స్ కి రిటైర్మెంట్ బెనిఫిట్స్ చట్టం చేయాలని, ఇన్సూరెన్స్ , పి ఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, నాలుగు లేబర్ కోడ్ బిల్లులు ను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని, ఆశా వర్కర్స్ ను పర్మినెంట్ చేయాలని , ఆశా వర్కర్స్ పై వేధింపులు ఆపి , ఉద్యోగ భద్రత కల్పించాలని కే. నరేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించాడు . రేపు కలెక్టరేట్ ముందు జరిగే ధర్నా , ఈ నెల 26 వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు ఎల్లబోయిన రాధ , మండల అధ్యక్ష కార్యదర్శులు వాంకుడోత్ కమల , ఎన్. పద్మ , కళ్యాణి , సరస్వతి , చంద్రమ్మ , నాగలక్ష్మి , దేవ కరుణ , వీ . నాగమ్మ , ఆర్ . పద్మ తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వంతో మేకలతండా రమేష్ కు ఘనంగా నీవాళ్లు, నగదు వితరణ

-ధరవత్ వంశీ కృష్ణ, ఎల్ ఐ సీ రమేష్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 16 : కారేపల్లి మండలం దుబ్బతండా పంచాయతీ మేకలతండా గ్రామనివాసి అంగోత్ రమేష్ వృత్తి రీత్యా సుతారీ పనికి వెళ్లి వస్తున్న క్రమంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి గాయాలుపలై అత్యవసర చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచినాడు. రమేష్ మరణ వార్త తో మేకలతండా గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రమేష్ గ్రామం లోఉన్న ప్రతీ ఒక్కరితో ఆప్యాయంగా ఉంటు అందరికి వ్యవసాయం పనులకు సహాయపడే వాడు, ఎవ్వరు పిలిచినా వెంటనే స్పందించే వ్యక్తి రమేష్ మరణించడు అన్న వార్త గ్రామ ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు. అత్యంత బాధాకరమైన విషయం రమేష్ భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. భా భా అనీ పిల్లలు పిలుస్తుంటే అక్కడ ఉన్న వారందరు రమేష్ పార్థివా దేహాన్ని చూస్తూ కన్నీటి పర్వంలో మునిగిపోయినారు.రమేష్ కొంతకాలం కామేపల్లి మండలం కొత్తలింగాల గ్రామం లోని ఖమ్మం ఇల్లందు వెళ్ళు ప్రధాన రహదారికీ అనుకోని ఉన్న " భరత్ పెట్రోల్ బంక్ " లో పనిచేసినాడు. ఆ సమయలో రమేష్ బంక్ యజమాని (ఓనర్) ధరవత్ వంశీ కృష్ణ, తోటి సిబ్బంది తో ఎంతో కళాగొలప్పుగా ఉంటూ ఓనర్ దెగ్గర ఆప్యాతాను సంపాదించుకున్నాడు. రమేష్ వార్త విన్న పెట్రోల్ బంక్ యజమాని వృత్తి లో చేసిన స్మృత్రులను గుర్తుచేసుకుంటూ మేకలతండా గ్రామానికి చేరుకొని రమేష్ పార్థివా దేహాన్ని సందర్శించి పూల మాలతో ఘనంగా నీవాళ్లు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి ప్రగాఢ సానుభూతి నీ వ్యక్తపరిచినాడు. చిన్న పిల్లల మనో రోదనకు చెలించి పోయినా వంశీ కృష్ణ తనవంతు గా 10,000 / రూపాయలను ఆర్థికంగా అందజేసినాడు.అదేవిధంగా మేకలతండా గ్రామ నివాసీ ఎల్ ఐ సీ భూక్యా రమేష్ దాతృత్వంతో రమేష్ కుటుంబ సభ్యుల 3,000 / రూపాయలను వితరణ అందజేసినాడు. ఈ కార్యక్రమం లో మాజీ ఎం పీ టీ సీ రమేష్, భూక్యా కబీర్, భూక్యా కుమార్, శ్రీకాంత్, చిన్న, వెంకటి, కుమార్, రామ, విజయ్, బోడు, వినోద్, అభి తదితరులు పాల్గొన్నారు.

## జీ పీ వర్కర్స్ లేనిదే పంచాయతీ అభివృద్ధి లేదు

-సర్పంచ్ వీసాం మోతి వీరస్వామి

-వర్కర్స్ కు ఘనంగా సన్మానం



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 16 : సింగరేణి మండలం రేగులగూడెం గ్రామ పంచాయతీ నందు జీ పీ వర్కర్స్ కు సర్పంచ్ వీసాం మోతి వీరస్వామి, కాంగ్రెస్ పార్టీ కారేపల్లి జిల్లా నాయకుడు , మాజీ దేవస్థానం చైర్మన్ అడ్డగోడ ఐలయ్య తో కలిసి ఘనంగా సన్మానం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మోతి వీరస్వామి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లో ముందుండి, ముఖ్యపత్ర వహించేది వర్కర్స్ నే , వర్కర్స్ లేనిదే గ్రామ రహదారులు శుభ్రత విషయంలో వర్ణితితం. పరిశుభ్రత కార్యాచరణ లో ఎన్నీ ఇబ్బందులు ఉన్న ఏమాత్రం వెనుకడుగు వెయ్యకుండా డ్రైనేజీ ఏంత అస్తవేస్తంగా , ఎంత దుర్వసన వస్తున్న వృత్తి కీ ఏ మాత్రం అన్యాయం చెయ్యకుండా మాట మాట్లాడకుండా అధికారులు చెప్పిన వెంటనే పనులను త్వరగతిగా పూర్తి చేసి అటు గ్రామ ప్రజల మన్నలను అధికారుల ప్రశశాలను పొందుతున్నారు. వారిసేవలు ఎనలేనివిగా వర్ణించినారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి వీసాం రవి కుమార్, ఉపసర్పంచ్ ఆవుల సత్యనారాయణ, వార్డ్ మెంబర్లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డబోయిన రాంకోటి, పిట్టల వెంకటేశ్వర్లు (ఇస్తారు ), పిట్టల మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు సమస్యల పరిష్కారం నిమిత్తం చేసుకున్న



దరఖాస్తులను పరిశీలించి కచ్చితంగా సమాధానం ఇస్తూ తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (52) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ 23, ఇతర శాఖలకు 29, మొత్తం 52 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకోండి

-రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నీకోలాస్.



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): పాఠశాలల్లో సమస్యలు రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, ఐ ఏ ఎస్ నవీన్ నికోలస్ సూచించారు. సోమవారం అత్తా పూర్ రాంబాగ్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని అన్ని తరగతి గదులను పరిశీలించి విద్యార్థులను ప్రశ్నించి వారి అభ్యాస స్థాయిలను పరిశీలించారు.పాఠశాలలో బోధన విధానం, విద్యార్థుల అభ్యాస స్థాయిలపై



ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాలలో ఎక్కడైనా లోపాలు ఉన్నట్లయితే వాటిని తక్షణమే సరిచేయాలన్నారు. అలాగే విద్యార్థుల అభ్యాస స్థాయిలను 15 రోజులలోపు మెరుగుపరచాలని ఆదేశించారు. పాఠశాలలో పరిశుభ్రత పూర్తి స్థాయిలో నిర్వహించకపోవడం గమనించిన డైరెక్టర్ స్కావెంజర్‌ను వెంటనే తొలగించి పాఠశాల పరిశుభ్రతను మెరుగుపరచాలని ఆదేశించారు.అదనంగా పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల కోసం ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాంతంలో ప్రతిపాదిత పాఠశాల స్థలాన్ని కూడా పరిశీలించారు.ఈ సందర్భనలో మండల విద్యాధికారి కె. శంకర్ రాథోడ్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఫీజులను విడుదల చేయాలని కోరుతూ టిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

ఫీజు బకాయలు రాకపోతే చాక్ డౌన్ చేస్తాం

టిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బాలు



(లోకల్ గైడ్ ):తెలంగాణ లెక్చరర్ల ఫోరం టిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలని కోరుతూ ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా టిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బాలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 8 వేల కోట్ల రూపాయల ఫీజు బకాయిలు పెండింగ్లో ఉండడం వలన వివిధ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు వేతనాలు సరిగా పొందక తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కోవడం జరుగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేసి అధ్యాపకులకు,విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలనే కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తుందని, ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న గతంలో చెప్పినట్లుగా పెండింగ్ బకాయిలను విడుదల చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు,ఫీజు బకాయిలను విడుదల చేయకపోతే రాబోయే రోజుల్లో అధ్యాపకులు అందరం కలిసి చాక్ డౌన్ నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సురేష్,బాల్ రెడ్డి,ప్రభాకర్,మురళి,నరేష్ కుమార్, మోహన్,భాస్కర్, మహిపాల్,సయ్యద్,శ్రీనివాస్, అఖిల్,సతీష్ కుమార్,రాజేష్ అంజయ్య,నర్సింలు,దేవరాజ్ అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

## శ్రీరామనవమి ఉత్సవాలకు ఐటీడీఏ పీవోకు ఆహ్వానం

శాస్త్రోక్తంగా ఉత్సవాలు నిర్వహించాలని అధికారులకు పీవో బి రాహుల్ సూచనలు



భద్రాచలం : లోకల్ గైడ్ :శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన కార్యనిర్వాహణ అధికారి దామోదర్ రావు, అర్చక స్వాములు సోమవారం నాడు ఐటీడీఏ పీవో చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి, శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం, పట్టాభిషేకం ఉత్సవాలకు విచ్చేయాలని అధికారిక ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో మాట్లాడుతూ, శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం, పట్టాభిషేకం వంటి మహత్తర ఆధ్యాత్మిక పర్వదినాలు ప్రజలలో భక్తి, శ్రద్ధ, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. దేవస్థానంలో నిర్వహించే ఈ ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా, భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ఘనంగా నిర్వహించాలని దేవస్థాన అధికారులకు సూచించారు. ముఖ్యంగా ఆలయ ఆచారాలు, పూజా విధానాలు, ఉత్సవ కార్యక్రమాలు పురాతన సంప్రదాయాలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఉత్సవాల సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. దర్శన సౌకర్యాలు, శాంతి భద్రతలు, తాగునీరు, వైద్య సదుపాయాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భవాని రామకృష్ణ, అమరవాది రామాచార్యులు, ఎస్‌టీజీ కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన వినతులను సత్వర పరిష్కారం చేయాలి

కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్ తెలంగాణ)మార్చి16:సిద్దిపేట సమీకృత జిల్లా కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు సత్వరంగా పరిష్కరించేలా చర్యలు



తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులను జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో కలిసి కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి ఫిర్యాదులు అందజేస్తారని, వాటిని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 217 దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఆర్ఓ నాగరాజమ్మ, ఏఓ రాజ్‌కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శిదిలవ్యవస్థలో ఉన్న పాఠశాల గదిని హెచ్ఎం కూల్చివేంయించిన ఎవీ అనిల్ సార్ గారు...

ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అనిల్ సార్ మాట్లాడుతూ...

గత 60 సంవత్సరాల క్రితం నిర్మించిన గదిని ఈ రోజు కూల్చివేయ్యటం జరిగిందన్నారు



(లోకల్ గైడ్ ):రానున్న వర్షకాలం లో ఏదైనా విపత్తు జరిగితే పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని గ్రామస్థులంతా కలిసి తీసుకున్న నిర్ణయనికి సంతోషం వ్యక్తం చేసారు.. త్వరలోనే వంట గదిని ప్రభుత్వ సహకారంతో ప్రారంభం చేస్తామని తెలియచేసారు ఇంకా మిగిలి ఉన్న ప్రహరీ గోడ పాఠశాల గదులకు పెయింట్ వేయించడానికి దాతలు ముందుకు రావాలని సూచించారు...కార్యక్రమంలో ముల్క శ్రీనివాస్ ఆకుల భాస్కర్ గొడుగు శ్రీనివాస్ కొత్తూరీ రాజారాం ఆకుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు....

## ఢిల్లీ జంతర్ మంతర్‌లో యువజన కాంగ్రెస్ ధర్నాకు తరలిన మిడ్జిల్ మండల నాయకులు




మిడ్జిల్, మార్చి 16: (లోకల్ గైడ్ ):యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ భాను తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నిర్వహించనున్న "ఎటాక్ బోల్" కార్యక్రమం మరియు భారత వ్యతిరేక యుఎస్ ట్రేడ్ డీల్‌కు వ్యతిరేకంగా చేపట్టిన ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు మిడ్జిల్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు సోమవారం ఢిల్లీకి తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి మిడ్జిల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గోదా కృష్ణ యాదవ్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, నవాబుపేట మండల అధ్యక్షుడు నీలకంఠం, రాజాపూర్ మండల అధ్యక్షుడు గణేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఇర్ఫాన్, కొండల్ తదితరులు ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న యుఎస్ ట్రేడ్ డీల్‌కు వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. దేశ ప్రయోజనాలను కాపాడే దిశగా యువత గొంతెత్తి నిరసన వ్యక్తం చేయాలని వారు పేర్కొన్నారు.

## కలెక్టర్ ని కలిసేందుకు వెళ్లిన విషారదన్ మహారాజ్ ని అరెస్టు చేసిన పోలీసులు



ఖమ్మం :లోకల్ గైడ్ : ఖమ్మం : వెలుగుమట్ల భూదాన బాధితుల న్యాయం కోసం భారీ ధర్నాను నిరవర దీక్షలను చేపట్టి ఈ రాజ్యం మెడలు వంచి ఆ వెలుగుమట్ల భూమిలోనే ఇల్లు నిర్మించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది .. కానీ 311మందికే అని ప్రకటించడం 101 మందికి వారి గ్రామాల్లో ఇందిరమ్మ స్కీమ్ ఇస్తామని అనటం ఇంకా 400 మంది అర్హులైన వారిని గుర్తించకపోవడం పట్ల విశారాధన్ మహారాజ్ కలెక్టర్ ను కలిచేందుకు మధ్యాహ్నం ఒంటిగంటకు ఆసమీప ప్రాంతనికి రాగానే పోలీసులు అరెస్టు చేశారు . కొనిజర్ల పోలీస్ స్టేషన్ నుండి వైరా పోలీస్ స్టేషన్కు తరలించి అక్కడ నుండి మధిర టౌన్ పోలీస్ స్టేషన్ నుండి మధిర రూరల్ పోలీస్ స్టేషన్ కి తరలించారు.. విశారదన్ రాక తెలుసుకున్న కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ కలెక్టరేట్ కే రాకుండా ఉండటం అనేది సిగ్గుచేటు . మీరు ఎన్ని అరెస్టులు చేసినా ఎంత నిబంధన పెట్టినా ఈ ఉద్యమాన్ని ఈ దేశ రాజధాని ఢిల్లీ దాకా తీసుకువెళ్లిన సరే అమర నిరాహార దీక్షలు చేసైనా సరే 62 ఎకరాల భూదాన భూమిని న్యాయబద్ధంగా సాధిస్తాం .. మీరు కూల్చిన 725 ఇళ్లను మీతోనే పక్కాభవనాలు అదే ప్లేస్ లో కట్టిస్తాం .. అప్పటివరకు మా పోరాటం ఆగదని విషారాధన మారాజు వెల్లడించారు .. ఖమ్మం ప్రాంతానికి చెందిన పోడకండి రాంబాబు బీసీ ఎస్సీ , ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శిగా ఉంటూ ఈ బాధితులను ఆర్గనైజ్ చేస్తున్నాడని అతని ఇంటి చుట్టూ పోలీసులు పాహారాబెట్టి అతను అరెస్టు చేయాలని చూస్తున్నారు .. రాంబాబు జోలికి వెళితే పోలీసులపై న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని అన్నారు .. విశారదన్ వెంటనే విడుదల చేయాలని బాధితులు అతని వెంటే అన్ని స్టేషన్లకు తిరుగుతున్నారు .

## అంతర్గాం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలకు బీరువాను అందించిన19889 పదో తరగతి పూర్వ విద్యార్థులు

పెద్దపల్లి జిల్లా.అంతర్గం మండలం మార్చి.16(లోకల్ గైడ్)పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో 1988బి89 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు వారి జ్ఞాపకంగా వారు చదువుకున్న పాఠశాలకు బీరువాను ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే కాలంలో మా తోటి సోదర,సోదరిలకు,వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, గ్రామంలో, మండలంలో ఉన్నటువంటి నిరుపేదలకు ఎలాంటి ఆపద వచ్చిన కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేస్తామని ఎవరికి ఏ ఆపద వచ్చిన మాకు తెలపాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఏకాంబరం, ఓదెల వేణుగోపి, ధరణి శ్రీనివాస్, పెంద్రు శ్రీనివాస్ రెడ్డి, గరిమెళ్ళ సురేష్, బోడకుంట శ్రీనివాస్, ఇండిబెల్లి రవీందర్, కారు శ్రీనివాస్, జమ్ముల నాగలక్ష్మి, మేకల అరుణ, ఇండిబెల్లి రాజేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి 5వేల కోట్లు కేటాయించాలి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 16. (లోకల్ గైడ్) తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్గొండ జిల్లా కమిటీ రాష్ట్ర బడ్జెట్లో 5000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారుఆధ్వర్యంలో గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అధ్యక్షుడు కొండ వెంకన్న డిమాండ్ చేశారు .2026-27 రాష్ట్ర బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించాలని,గత బడ్జెట్ లో కేటాయించిన 70 కోట్లు ఈ మార్చి నెల లోనే ఖర్చు చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 17న ఉదయం 10 గంటల నుండి ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాకు గీత కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తుంది.ఫిబ్రవరి 16న సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ నల్లగొండ కి కలిసినం. వృత్తికి సంబంధించిన కొన్ని సమస్యలు పరిష్కరించారు. వారికి మనందరి తరపున ధన్యవాదాలులి. పెండింగ్ ఎక్స్‌గ్రేషియా 3 కోట్లు వెంటనే ఇచ్చారు.మిగతా 11 కోట్లు ఇస్తామన్నారు. నీరాకేఫ్ ని తెరిపిస్తామన్నారు. దీనికి సంబంధించి టెండర్ ప్రక్రియ ప్రారంభించారు. కాటమయ్య రక్షణ కవచం పంపిణీ చేస్తున్నారు. వృత్తి చేసే వాళ్లందరికీ ఇస్తామన్నారు. మిగతా సమస్యలు సభ్యులందరికీ జీవిత బీమా సౌకర్యం, కొత్త వారికి పెన్షన్, ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ 4 వేలకు, ఎక్స్‌గ్రేషియా 10 లక్షలకు పెంచుతామన్న వాగ్దానం అమలు కాలేదు.ఏజెన్సీ గీత కార్మికుల సమస్య పరిష్కారం కాలేదు. అందుకని మిగతా మన అన్ని సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు అచ్చాలు. జిల్లా ఉపాధ్యక్షుడు వేములకొండ పుల్లయ్య. నర్సింగ్ సైదులు. మూగదాల వెంకటేశం. మాధగుని రామస్వామి.తందారు పెల్లి యాదయ్య. సో ముత్యాలు. సురుగళ్ల యాదయ్య. నక్కల విజయ్. నాగర్ కంటి బిక్షమయ్య. చనగోని అంజయ్య. కర్ణాటక వెంకటేశం. కాసాని సత్తయ్య. కాటం యాదగిరి గౌడ్. వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# నైపుణ్యమే ఉపాధికి కొలమానం



మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో చదువుల్లో హేతుబద్ధమైన సంస్కరణలు రావాలి. నైపుణ్యమే ఉపాధికి కొలమాన్న సంగతిని గుర్తించాలి. ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు ప్రైవేటు ఉద్యోగాలు కూడా ఎండమావుల్లా తయారవడంతో చదువుకున్న వారి పరిస్థితి 'ముందు నుయ్యి, వెనుక గొయ్యి' చందంగా మారింది. ఉద్యోగాలంటే సాఫ్ట్‌వేర్ రంగమే స్ఫురణకు రావడం సహజం. అయితే అదే సాఫ్ట్‌వేర్ రంగం అనిశ్చిత పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నది. టెక్ కంపెనీలు ఉద్యోగులకు లే ఆఫ్‌లు, పింక్ స్లిప్‌లతో వీడ్కోలు సందేశాలు పంపడమే ఇందుకు కారణం. అన్ని టెక్ కంపెనీలు ఇదే బాటలో పయనిస్తున్న కారణంగా ఒక కంపెనీలో ఉద్యోగం తొలగిస్తే, వేరే కంపెనీల్లో ఉద్యోగం లభిస్తుందన్న గ్యారంటీ లేదు. టెక్‌హబ్‌గా పేరొందిన హైదరాబాద్‌లో కూడా అనేక కంపెనీలు ఉద్యోగులకు శ్రీముఖాలు పంపిస్తూ, సెలవంటూ చల్లగా జారుకుంటున్నాయి. ఒక ఏడాదిలోనే అమెజాన్ నాలుగు పర్యాయాలు ఉద్యోగులను ఇంటికి సాగనంపింది. సాఫ్ట్‌వేర్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ 9 వేల మందికి ఉద్వాసన చెప్పాలని నిర్ణయించుకుంది. సుమారు 12వేల మందికి పైగా సాఫ్ట్ వేర్ ఉద్యోగులకు టిసిఎస్ నోటీసులు పంపింది. గూగుల్, ఇంటెల్ కంపెనీలు వేలాది మంది ఉద్యోగులకు పింక్ స్లిప్‌లు సిద్ధం చేసింది. దాదాపు 20 నుండి 25 లక్షల మందికి ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఉపాధి కల్పిస్తున్న హైదరాబాద్ టెక్‌హబ్ ఉద్యోగులను యుద్ధప్రాతిపదికన తొలగించడానికి సంసిద్ధంగా ఉంది. ఎఐ సృష్టించిన పెనుప్రకంపనల్లో సాఫ్ట్‌వేర్ రంగం కకావికలమైపోతున్నది. ఇంకా చదువుకుంటున్న మన యువత అవగాహన లేకుండా సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల కోసం కలలు కనడం మానుకోవాలి. సాఫ్ట్‌వేర్ కల నెరవేరాలంటే అహరహం శ్రమించాలి. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పట్ల శ్రద్ధ చూపాలి. గతంలో మాదిరిగా ప్రతిభ లేకున్నా ఫేక్ సర్టిఫికెట్లతో, ఫేక్ ఎక్స్‌పీరియన్స్‌తో ఉద్యోగాలు పొందాలను కోవడం ఇక జరగనిపని. పలు దేశాల్లో ఉద్యోగులకంటే స్వయం ఉపాధి ద్వారా అధిక సంపాదన చేస్తున్న వారెంతో మంది ఉన్నారు. దేశ యువత కూడా మూస ధోరణిలో పయనించకుండా సంపాదన కున్న ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలి. విద్యార్థి దశలోనే నైపుణ్యతకు సానబెట్టాలి. అత్యంత క్రమశిక్షణతో, నైపుణ్యతతో సాగిన ఒకప్పటి మన విద్యావ్యవస్థలోని అంకితభావం వర్తమానంలో అగుపించడంలేదనే విమర్శల్లో నిజంలేకపోలేదు. ఉద్యోగాల వేటలోపడిన యువత నైపుణ్యాన్ని అలవరచుకోకుండా ఇంకా డిగ్రీలను, బట్టీ చదువులను నమ్ముకోవడం వలన ఎలాంటి ప్రయోజనం చేకూరదు. విద్యావంతుల శాతం పెరుగుతున్నది. ప్రభుత్వ ఉద్యోగాలు గగనకుసుమంలా మారిపోయాయి. ప్రైవేటు సంస్థలు కూడా అందరికీ ఉద్యోగాలిచ్చే పరిస్థితుల్లో లేవు. భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు మరింత సన్నగిల్లే అవకాశాలు కనిపించడమే కాకుండా ఉద్యోగ భద్రత కూడా ప్రశ్నార్ధకం కావచ్చు. ఒకప్పుడు భారత్‌తో సహా అనేక ప్రపంచ దేశాలు నిరుద్యోగ సమస్యతో సతమతమైన విషయాన్ని మరువలేం. పెరిగిన అవసరాలు మానవ జీవితాలను దుర్భరం చేస్తున్న దశలో అనేక మంది మేధావులు, ఆర్థిక నిపుణులు ప్రపంచ వాణిజ్యాన్ని సరళతరం చేసారు. సరళీకృత ఆర్థిక విధానాలకు అంకురార్పణ గావించారు. గ్లోబలైజేషన్ వలన వివిధ దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు మెరుగైనాయి. సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచమంతా విస్తరించింది. ప్రపంచం ఒక కుగ్రామంగా మారింది. అనేక రంగాలు ప్రపంచంతో అనుసంధానించబడ్డాయి. వ్యవసాయ ఆధారిత దేశాలు కూడా సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చెందాయి. వ్యవసాయమే ప్రధాన ఉపాధిగా జీవించే యువతకు వ్యవసాయేతర రంగాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయి. నిరుద్యోగ సమస్య తీవ్రత తగ్గింది. అవకాశాలు ఇబ్బడిముబ్బడిగా వచ్చి చేరడంతో ఆర్థికంగా ఉన్నత స్థితికి చేరడానికి యువతకు మార్గం సుగమం కాబడింది. విద్య, ఉద్యోగ రంగాల్లో పోటీతత్వం పెరిగిన కారణంగా ఉద్యోగాల్లో ప్రతిభ కీలకంగా మారింది. నైపుణ్యానికే అగ్రతాంబూల మిచ్చే పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో ప్రతిభకు అర్థం మారింది. తాము చదివిన చదువుల్లో, చేస్తున్న ఉద్యోగాల్లో నైపుణ్యత అవసరం. మారుతున్న పరిస్థితులకు, సాంకేతిక ప్రపంచంలో వెల్లువెత్తుతున్న నూతన పరిజ్ఞానానికి అనుగుణంగా యువత తమను తాము ఎప్పటికప్పుడు మార్చుకోవాలి. కృత్రిమమేధ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. కృత్రిమ మేధ వలన ప్రస్తుతమున్న ఉపాధి అవకాశాలకు గండి పడే అవకాశాలున్నాయి. వందల సంఖ్యలో చేసే ఉద్యోగాలను కేవలం పదుల సంఖ్యలో పూర్తి చేసే సాంకేతిక పరిజ్ఞానం రావడంతో ఇక నుంచి ఉపాధి అవకాశాలు అందుకోవడం అంత సులభం కాదు. స్కిల్ డెవలప్‌మెంట్ వల్లనే ఉద్యోగాలు లభిస్తాయి. నైపుణ్యం ఉంటేనే ఉపాధి అవకాశాలు దరికి చేరతాయి. ప్రభుత్వ ఉద్యోగాలు దొరకని నేపథ్యంలో కష్టమైనా ఇష్టంగా మలచుకుని సాఫ్ట్‌వేర్ ఆఫీసుల్లోనే పని చేయాలనే తత్వం నేటి యువతలో ప్రబలింది. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ రంగం అనేక ఒడిదుడుకుల మధ్య నడుస్తున్నది. కాబట్టి నైపుణ్యాల దిశగా యువతను నడిపించాలి. 2030వ సంవత్సరాన్ని లక్ష్యంగా చేసుకుని నేటి యువతలో సాంకేతిక, వృత్తి నైపుణ్యాలు పెంపొందించాలి. ఏ దేశమైనా అభివృద్ధి పథంలో దూసుకుపోవాలంటే ప్రతీ ఒక్కరూ చదువుకోవాలి. ఆ చదువు ద్వారా నైపుణ్యాన్ని అలవరచుకోవాలి. ప్రపంచమంతా యాంత్రీకరణ దిశగా, కృత్రిమ మేధ వైపు పయనిస్తుంటే ఇంకా చాలా దేశాలలో విద్యార్థులకు సరైన బోధన అందడం లేదు. అరకొర సదుపాయాలతో, విద్యాప్రమాణాల లేమితో చదువుకున్నా, చదువుకొన్నా శూన్య ఫలితాలే వస్తున్నాయి. ఐరాస ఆశించిన ఫలితాలు రావాలంటే నాణ్యమైన విద్యతోపాటు, సాంకేతిక నైపుణ్యం యువతకు అందేటట్టు చూడాలి. గ్రామీణ ప్రాంత యువతలో ప్రస్తుత పరిస్థితి అధ్వానంగా ఉంది. ఆర్థిక అసమానత్వం వలనే యువతకు సరైన విద్య దొరకడం లేదు. ఆర్థిక స్తోమత కలవారు పట్టణాలకో, నగరాలకో వలసపోయి వృత్తిపరమైన, సాంకేతిక పరమైన నైపుణ్యాలను అలవరచుకుని ఉద్యోగాలు సంపాదించుకుంటున్నారు. ఆర్థిక స్తోమత లేని వారంతా నైపుణ్యాలకు దూరమై, చదువుకున్నా, నిరక్షరాస్యులుగానే పరిగణింపబడుతున్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా బాల్యం నుండే విద్యార్థులకు చదువుల్లో బలమైన పునాది పడాలి. సృజనాత్మకత, సునిశిత పరిశీలన, శాస్త్రీయ దృక్పథం, సాంకేతిక పరమైన అంశాల్లో తగిన శిక్షణ నివ్వాలి. ఉన్నత విద్యలో నైపుణ్యత సాధిస్తేనే ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

# వాడని ఖాతా.. 'బతికిందిలే!'




బ్యాంకు పొదుపు ఖాతాలో లావాదేవీలు పదేళ్లుగా నిలిచిపోయాయా.. వాడుకలోలేని ఖాతాగా బ్యాంకు నిర్ణయించి అందులోని మొత్తాలు ఆర్బీఐకి బదిలీ చేసిందా.. డబ్బు వెనక్కి రాలేదని, అవి ఎలా వస్తాయని చింతిస్తున్నారా.. అలాంటి ఖాతాల కోసం ఆర్బీఐ కొత్తగా ఓ పథకాన్ని ప్రకటించింది. దీంతో నిలిచిపోయిన ఖాతాతోపాటు అందులోని డబ్బు కూడా వెనక్కి వచ్చేస్తుంది. దేశంలో 2025 జూన్ నాటికి భారత బ్యాంకింగ్ వ్యవస్థలో రూ.67,000 కోట్లకుపైగా క్లెయిమ్ చేయని మొత్తాలు పొదుపు ఖాతాల్లో ఉన్నట్లుగా రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఇటీవల ప్రకటించింది. పదేళ్లకు పైగా నిరుపయోగంగా ఉన్న ఖాతాల్లోని మొత్తాన్ని బ్యాంకులు ఆర్బీఐకు బదిలీచేస్తాయి. ఈ డిపాజిట్ల చెల్లింపులను సులభతరం చేసేందుకు ఈ ఏడాది అక్టోబరు 1న కొత్త పథకాన్ని ప్రారంభించింది. 2026 సెప్టెంబరు 30 వరకు ఇది అమలులో ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లో పెద్దసంఖ్యలో నిరుపయోగంగా ఉన్న బ్యాంకు ఖాతాలను తెరిచి వాటిలో మొత్తాలు తిరిగి పొందేందుకు ప్రజలకు ఇది చక్కని అవకాశం. వ్యక్తిగతంగా, సంస్థల పేర్లతో ఉన్న ఖాతాలు తిరిగి తెరవొచ్చు.

మీ ధనం మీ హక్కు..

అవగాహన లేక దీర్ఘకాలం నుంచి క్లెయిమ్ చేయని బీమా పాలసీలు, బ్యాంకు డిపాజిట్లు, డెవిడెండ్లు, షేర్లు, మ్యూచువల్ ఫండ్స్ రాబడులతో సహా గడువు ముగిసిన ఖాతాల్లోని మొత్తాన్ని తిరిగి పొందేలా కేంద్రం ఓ కార్యక్రమాన్ని ప్రారంభించింది. 'మీ ధనం మీ హక్కు' పేరుతో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభించిన ఈ అవగాహన కార్యక్రమం మూడు నెలలు (అక్టోబరు నుంచి డిసెంబరు) దాకా కొనసాగుతుంది. లావాదేవీలు నిలిచిపోయిన పొదుపు ఖాతాలను నిర్దేశించిన కాల వ్యవధి తరువాత బ్యాంకులు పక్కన పెట్టి వాటిలో మొత్తాలను ఆర్బీఐకి పంపుతాయి. ఇలాంటి మొత్తాలు ఆర్బీఐ ఆధ్వర్యంలోని డిపాజిటర్ ఎడ్యుకేషన్, అవేర్‌నెస్ (డీఈఏ) నిధికి జమవుతాయి. ఖాతాల నిర్వహణ, ఇతర అనేక అంశాలపై ఖాతాదారుల్లో అవగాహన కల్పించేందుకు నిధులు ఖర్చు చేస్తారు. దేశవ్యాప్తంగా క్లెయిమ్ చేయని ఇలాంటి మొత్తాలు ఆర్బీఐ వద్ద రూ.వేల కోట్లకు చేరుకోవడంతో సులభతర విధానంలో ఖాతాదారులు తిరిగి పొందేలా ఏర్పాట్లు చేశారు.

పోర్టల్‌లో వివరాలు తెలుసుకోవచ్చు...

లావాదేవీలు నిలిచిపోయిన పొదుపు ఖాతాల వివరాలు ఖాతాదారులు కూడా తెలుసుకునేందుకు ఉద్గం (యూడీజీఏఎం) పేరుతో ఆర్బీఐ పోర్టల్ ప్రారంభించింది. ఖాతాదారులు https://udgam.rbi.org.in పోర్టల్‌లోవారి పేరు, మొబైల్ నంబరుతో రిజిస్టర్ అవ్వాలి. తదుపరి మరిన్ని వివరాలు అప్‌లోడ్ చేసి పలు బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని మొత్తాల వివరాలు తెలుసుకోవచ్చు. 2024 మార్చి 4 నాటికి 30 బ్యాంకుల వివరాలను పోర్టల్‌లో అప్‌లోడ్ చేశారు. ఖాతాల వివరాలు తెలుసుకోవడానికే పోర్టల్ ఉపయోగపడుతుంది. ఖాతా తిరిగి వినియోగంలోకి వచ్చి, అందులోని మొత్తాలు తిరిగి తీసుకోవాలంటే సంబంధిత బ్యాంకు బ్రాంచికి వెళ్లాల్సిందే.

బ్యాంకులకూ ప్రోత్సాహకాలు

4-10 ఏళ్లుగా వాడుకలోని పొదుపు ఖాతాలు తిరిగి తెరిపించేందుకు కృషి చేసే బ్యాంకులకు ఆర్బీఐ ప్రోత్సాహకాలు ప్రకటించింది. ఖాతాల నిరుపయోగ కాలపరిమితిని బట్టి ప్రోత్సాహక రుసుం కూడా మారనుంది. బ్యాంకు సిబ్బంది తమ పరిధిలోని ఖాతాలను గుర్తించి సంబంధిత చిరునామాకు వెళ్లి ఖాతాదారులు, వారి వారసుల నుంచి అవసరమైన వివరాలు, పత్రాలు సేకరించి ఖాతాలు తిరిగి తెరవాలి.

# పాపికొండల్లో వైల్డ్ డాగ్స్

## పెద్ద పులులను సైతం ఎదిరించే ధైర్యం ఈ కుక్కల సొంతం ఆహారం కోసం నిరంతరం సంచారం



బుట్టాయగూడెం: అరుదైన జంతు జాలానికి నిలయమైన పాపికొండల అభయారణ్యంలో క్రూర జంతువులైన అడవి కుక్కలు (వైల్డ్ డాగ్స్) గుంపులుగా సంచరిస్తున్నాయి. ఇవి అటవీ ప్రాంతంలోని అనేక జంతువులను వేటాడుతుంటాయి. పులిని సైతం అడవి కుక్కలు భయపెట్టగలవని చెబుతుంటారు. అడవి కుక్కలు సంచరించే ప్రదేశాల్లో పులులు కూడా సంచరించవని.. వాటి ఉనికిని కనిపెట్టి తప్పించుకుని తిరుగుతాయని ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు. పరిమాణంలో ఊరకుక్కల కంటే కొంచెం పెద్దవిగా ఉండే వైల్డ్‌డాగ్స్ వాటి కంటే బరువు, శక్తి కలిగిన పెద్ద పులులను సైతం సమూహ శక్తితో తరిమికొట్టగలవు. అడవిలో సంచరించే అడవి పందిని ఈ వైల్డ్‌డాగ్స్ చిటికెలో వేటాడి ఆహారంగా మార్చుకుంటాయి. వాటి బరువుతో పోల్చుకుంటే ఎన్నో రెట్లు పెద్దవైన కణితి(సాంబార్ డీర్), మనిమేగం లాంటి పెద్ద జింక జాతి జంతువులను కూడా ఈ అడవి కుక్కల సమూహం వెంటాడి వేటాడతాయి. ఈ వైల్డ్‌డాగ్ గుంపులు ఒకే ప్రదేశంలో స్థిరంగా ఉండకుండా నిరంతరం వేర్వేరు ప్రాంతాలకు తిరుగుతూనే ఉంటాయి. ఇవి ఊర కుక్కల కంటే కాస్త పెద్దవిగా ఉంటాయి. వీటి తోకకు వెంట్రుకలు కుచ్చుగా ఉంటాయి. ఇవి యూరప్ దేశాల్లో నల్ల మచ్చలతో కనిపిస్తాయి.

### అభయారణ్యాల్లో అధికంగా సంచారం

అభయారణ్యాలుగా ఉన్న పాపికొండలు, నాగార్జున సాగర్, శ్రీశైలం అభయారణ్యం, గుండ్ల బ్రహ్మేశ్వరం అభయారణ్యంలో అడవి కుక్కల సంచారం ఎక్కువగా ఉందని వైల్డ్‌లైఫ్ అధికారులు చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో కూడా అడవి కుక్కల సంచారం అధికంగా ఉన్నట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. పాపికొండల అభయారణ్యంలో సుమారు 200 కుక్కలకు పైగా గుంపులుగా సంచరిస్తున్నట్లు గుర్తించామని ప్రస్తుతం వాటి జాడ అల్లూరి సీతారామరాజు అటవీ ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో గోదావరి పరీవాహక ప్రాంతాల్లో గ్రామాలు ఖాళీ అవుతున్న నేపద్యంలో ఇవి స్వేచ్ఛగా సంచరించడానికి మరింత అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

### సమతుల్యతకు ప్రధాన భూమిక

వైల్డ్ డాగ్స్ జీవావరణ సమతుల్యతలో ప్రధాన భూమిక పోషిస్తుంటాయి. మాంసాహార జంతువులైన చిరుత పులి, పెద్దపులి, అడవి కుక్కల సంఖ్య తగ్గిపోతే వాటి ఆహార జంతువులైన వివిధ జంతువులు, జింకల సంఖ్య అమాంతంగా పెరిగి అడవిలోని వృక్షాలు తగ్గిపోతాయి. రైతులకు ఇబ్బంది కలిగించే అడవి పందులు, జింకల సంఖ్య పెరుగుదల ప్రమాదకరంగా మారకుండా నియంత్రణలో ఈ అడవి కుక్కలు ప్రధాన భూమిక పోషిస్తాయని అధికారులు అంటున్నారు.

# అమెరికా ఆంక్షల ఎఫెక్ట్.. భారత్‌కు భారీ డిస్కౌంట్‌తో రష్యన్ ఆయిల్!





: రష్యా చమురువ్యాపారంలో అమెరికా ఆంక్షలు కొత్త మార్పులకు దారి తీస్తున్నాయి. ముఖ్యంగా రష్యా అగ్రశ్రేణి చమురు ఉత్పత్తి సంస్థలైన రాస్‌నెఫ్ట్ , లుకోయిల్‌లపై ఆంక్షలు అమల్లోకి రావటంతో క్రూడాయిల్ ధరలు రికార్డు స్థాయిలో తగ్గాయి. దీంతో భారత్‌కు చమురు సరఫరా చేసే విధానం మారింది. ఇది మన రిఫైనరీలకు భారీ లాభాలను అందించే అవకాశం ఉంది. రష్యా నుంచి భారత్‌కు సరఫరా అయ్యే ముడిచమురు ధరలు గత రెండేళ్లలో ఎన్నడూ లేనంత తక్కువకు చేరాయి. రాస్‌నెఫ్ట్, లుకోయిల్‌లపై అమెరికా ఆంక్షలు విధించాక లాభదాయకంగా ఉన్న అక్కడి చమురు వ్యాపారం తారుమారైంది. ప్రస్తుతం రష్యా ప్రధాన చమురు అయిన ఉరల్స్‌ను డెలివరీ ఆధారంగా బ్రెంట్ ముడి చమురు ధర కంటే బ్యారెల్‌కు ఏడు డాలర్ల వరకు తగ్గింపుతో భారత రిఫైనరీలకు అందించడానికి సిద్ధమయ్యారు. ఆంక్షలు లేనప్పుడు ఈ తగ్గింపు కేవలం మూడు డాలర్లుగా ఉండేది. ఈ కొత్త ఆఫర్ డిసెంబరులో లోడ్ చేసి, జనవరిలో భారత్‌కు చేరే చమురుకు వర్తిస్తుంది. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించిన తర్వాత నుంచి తక్కువ ధరల కారణంగా రష్యా చమురును భారత్ భారీగా కొనుగోలు చేస్తూ వచ్చింది. కానీ, నవంబర్ 21 నుంచి ఆంక్షలు అమల్లోకి రావటంతో భారతీయ రిఫైనరీలు రష్యా చమురు ఆర్డర్లను కొంతకాలం నిలిపివేశాయి. అయితే, ఈ వారంలో ఉరల్స్ చమురు ధర బాగా తగ్గడంతో భారత రిఫైనరీల వైఖరి మారింది. ఆంక్షలు లేని సంస్థల నుంచి చమురును కొనుగోలు చేయడానికి కొన్ని రిఫైనరీలు సుముఖత వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుతం ఐదో వంతు మాత్రమే ఆంక్షలు లేని సంస్థల నుంచి వస్తుందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

బ్రిటన్‌కు స్టీల్ టైకూన్ లక్ష్మీ మిత్తల్ గుడ్‌బై..?

గాజ్‌ప్రామ్ నెఫ్ట్ , సర్గుట్‌నెఫ్టెగాస్ వంటి ఇతర రష్యా చమురు సంస్థలపై కూడా ఇప్పటికే ఆంక్షలు ఉన్నాయి. ఈ కారణంగా భారతీయ రిఫైనరీలు పశ్చిమాసియా లాంటి ఇతర ప్రాంతాల నుంచి ఎక్కువ ముడి చమురు కొనుగోలు చేయడం ప్రారంభించాయి. ఇప్పుడు ఈ భారీ తగ్గింపు ఆఫర్ వల్ల మళ్లీ రష్యా చమురు వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది.

# హ్యూమనాయిడ్ రోబోలు ఆటగాళ్లు.. అమ్మలు..




హ్యూమనాయిడ్ రోబోలు.. అచ్చం మనలానే ఉండే, ఆలోచించగలిగే రోబోలు. ఇవి మన జీవితంలో భాగమైపోయే రోజులు మరెంతో దూరంలో లేవు. చైనాలో జరుగుతున్న రోబో గేమ్స్.. ఏకంగా గర్భం దాలుస్తున్న రోబో.. రోబోల షాపింగ్ మాల్‌లే ఇందుకు నిదర్శనం.

### రోబోల గేమ్స్

చైనాలోని బీజింగ్‌లో ప్రపంచంలోనే మొట్టమొదటి హ్యూమనాయిడ్ రోబో గేమ్స్.. శుక్రవారం నుంచి 3 రోజులపాటు జరిగాయి. అమెరికా, జర్మనీ, జపాన్ వంటి 16 దేశాలకు చెందిన హ్యూమనాయిడ్ రోబో క్రీడాకారులు పాల్గొన్నారు.

ఏయే క్రీడలు: ఫుట్‌బాల్, పరుగు పందేలు, మార్షల్ ఆర్ట్స్, డ్యాన్స్, టేబుల్ టెన్నిస్, బాస్కెట్ బాల్, ఔషధాలు వేరు చేయడం, వస్తువులను జాగ్రత్తగా తీసుకోవడం, క్లీనింగ్ సేవలు వగైరా

### ఎన్ని టీములు: 280

మొత్తం ఎన్ని రోబోలు: సుమారు 500కుపైగా

టికెట్ ధర: సుమారు రూ.1,600 నుంచి రూ.7,000 వరకు

విశేషాలు: ఒక ఫుట్‌బాల్ మ్యాచ్‌లో నాలుగు రోబోలు ఒకరినొకరు ఢీకొట్టి పడిపోయాయట. లేవలేకపోతుంటే.. వాటిని నిర్వాహకులు లేపుతుంటే చూసిన వాళ్లంతా తెగ నవ్వుకున్నారట. 1500 మీటర్ల పరుగు పందెంలో మరో రోబో పరిగెడుతూ పరిగెడుతూ హఠాత్తుగా పడిపోయిందట. 'చార్జింగ్ అయిపోయిందేమో' అని తెగ జోకులు వేసుకున్నారట. విజేత సుమారు 6.29 నిమిషాల్లోనే గమ్యం చేరుకుందట. ఈ విభాగంలో మనుషుల వరల్డ్ రికార్డు 3.26 నిమిషాలట.

ముక్తాయింపు: ఏతావాతా తేలిందేంటంటే.. ఈ హ్యూమనాయిడ్లు పూర్తిస్థాయిలో తమంతట తాము పనిచేయలేకపోయాయట. మనుషుల సాయం కావాల్సి వచ్చిందట.

### ఏ పనైనా చేసిపెడతాయ్!

రోబోలు బాబూ.. రోబోలు.. ఇళ్లు తుడిచి, బట్టలు ఉతికే రోబోలు.. మీ దుకాణంలో నమ్మకంగా, సమర్థంగా పనిచేసే రోబోలు.. ఇలాగే అమ్ముతూ ఉంటారేమో అక్కడ.

ఎక్కడ: బీజింగ్‌లో.. ప్రపంచంలోనే మొట్టమొదటి రోబో షాపింగ్ మాల్ తెరిచారట. అక్కడి హైటెక్ ఈ-టౌన్ డిస్ట్రిక్ట్‌లో ఈ మాల్‌లో 100 రకాల రోబోలు అమ్మకానికి పెట్టారట.

కనీస ధర: సుమారు రూ.25వేలు. గరిష్టంగా లక్షల నుంచి కోట్ల వరకు ఉందట.

ఆకర్షణ: అల్బర్ట్ ఐన్‌స్టీన్‌ను పోలిన హ్యూమనాయిడ్. దీని ధర 97,000 డాలర్లు... అంటే రూ.85 లక్షలే.

ఏం చేస్తాయి?: వంట,కాఫీ తయారీ, పెయింటింగ్, ఆటలు వగైరా.

### రోబో గర్భిణి

ఇక భవిష్యత్తులో ఆడవాళ్లే గర్భం దాల్చాలన్న అవసరం ఉండకపోవచ్చు. దానికీ మేమున్నాం అంటూ హ్యూమనాయిడ్ రోబోలు వచ్చేస్తున్నాయి.

ఎవరు?: సింగపూర్‌లోని నాన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ జాంగ్ కిఫెంగ్ ప్రపంచంలోని మొట్టమొదటి గర్భిణి రోబోను రూపొందించారు.

ఎలా?: మహిళలు ఎలాగైతే 9 నెలలూ గర్భం మోసి బిడ్డలను కంటారో ఈ రోబో కూడా అలాగే చేస్తుంది.

ఏంటిది?: ఇదంతా పూర్తిగా కృత్రిమ గర్భ సాంకేతికత. రోబో కడుపులో దీన్ని ఏర్పాటుచేస్తారు. ఇందులో బిడ్డ ఎదగడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లూ చేశారట. మహిళల్లో ఉమ్మనీరు ఎలా ఉంటుందో.. ఇందులోని అలాంటి ద్రవాన్నీ ఉంచారట. ఈ సాంకేతికత ఇప్పటికే పరిణత దశలో ఉంది. దీన్ని రోబో గర్భంలో ప్రవేశపెట్టడమే మిగిలి ఉందట.

కొత్తదా? అయితే ఇదేమీ కొత్తది కాదని జాంగ్ అంటున్నారట. గతంలో అపరిపక్వ దశలో ఉన్న గొర్రె పిల్లను ఇలాంటి కృత్రిమ గర్భంలోనే పెట్టి, ఒక పిల్లను సృష్టించారట. అది బతికే ఉందనీ.. ఇదీ అలాంటి ప్రక్రియే అంటున్నారాయన.

ఎప్పటికి?: వచ్చే ఏడాదికి సిద్ధమైపోతుందట.

ధర: సుమారు రూ.12.96 లక్షలు

భవిష్యత్తు: ఇదే నిజమైతే.. ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో ఊహించడం కష్టం. ఎందుకంటే.. మహిళలకు ఇక, గర్భధారణ కష్టమే ఉండదు. ఇక, ఎంతమంది పిల్లలనైనా రోబోలు కనొచ్చు. ఎవరి అండం, వీర్య కణాలతోనైనా రోబోల్లో ప్రవేశపెట్టి పిల్లలను పుట్టించవచ్చు. ఏమో.. ఏం జరుగుతుందో.. వేచి చూడాల్సిందే.

## ప్రపంచవ్యాప్తంగా పెరిగిన ఆయుర్దాయం..

# భారత్‌లోనూ మెరుగైన ప్రగతి

**గత 60 ఏళ్లలో ప్రపంచ సగటు ఆయుర్దాయంలో గణనీయమైన పెరుగుదల**

**భారత్‌లో 46 ఏళ్ల నుంచి 72 ఏళ్లకు చేరిన సగటు ఆయుష్షు**

**ప్రపంచంలో అత్యధిక ఆయుర్దాయంతో జపాన్ అగ్రస్థానం**

**అమెరికాతో సమానంగా ఆయుర్దాయం సాధించిన చైనా**

**మెరుగైన వైద్యం, జీవన ప్రమాణాలే పెరుగుదలకు కారణం**



ఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా మానవుల సగటు ఆయుర్దాయం గత ఆరు దశాబ్దాల్లో గణనీయంగా పెరిగింది. మెరుగైన వైద్య సదుపాయాలు, పరిశుభ్రత, జీవన ప్రమాణాలు ఇందుకు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. 1960లో ప్రపంచ సగటు ఆయుర్దాయం 51 సంవత్సరాలు కాగా, 2023 నాటికి అది 73.3 ఏళ్లకు చేరింది. కరోనా మహమ్మారి కారణంగా కొద్దిపాటి తగ్గుదల కనిపించినా, ఆ తర్వాత తిరిగి పుంజుకుంది. ఐక్యరాజ్యసమితి జనాభా విభాగం గణాంకాల ప్రకారం, అత్యధిక ఆయుర్దాయం కలిగిన దేశాల్లో జపాన్ అగ్రస్థానంలో ఉంది. 1960లో అక్కడ సగటు ఆయుష్షు 68 ఏళ్లు కాగా, 2023 నాటికి అది 84 ఏళ్లకు పెరిగింది. ఇటలీ వంటి యూరోపియన్ దేశాల్లో కూడా ఇది 83.7 ఏళ్లుగా నమోదైంది. పటిష్టమైన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలు, మంచి ఆహారపు అలవాట్లే దీనికి కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇదే సమయంలో, అమెరికాలో ఆయుర్దాయం పెరుగుదల ఇతర అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే నెమ్మదిగా ఉంది. 1960లో 70 ఏళ్లుగా ఉన్న ఆయుష్షు, 2023 నాటికి 78.4 ఏళ్లకు మాత్రమే చేరింది. ఊబకాయం, ఆరోగ్య సంరక్షణలో అసమానతలు వంటి సమస్యలు ఇందుకు కారణంగా ఉన్నాయి. మరోవైపు, చైనా ఈ విషయంలో అద్భుతమైన ప్రగతి సాధించింది. 1960లో కేవలం 33 ఏళ్లుగా ఉన్న సగటు ఆయుర్దాయం, 2023 నాటికి 78 ఏళ్లకు పెరిగి అమెరికాను దాదాపుగా సమీపించింది. ఇదే కాలంలో భారత్‌లో కూడా సగటు ఆయుర్దాయం గణనీయంగా మెరుగుపడింది. 1960లో 46 ఏళ్లుగా ఉన్న భారతీయుల సగటు ఆయుష్షు, 2023 నాటికి 72 ఏళ్లకు చేరడం విశేషం.

## పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం : లోకల్ గైడ్ : జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న ఎస్‌హెచ్‌ఓలు, కోర్టు డ్యూటీ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ పాత కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు తమ ఉన్నతాధికారులకు తెలియజేస్తూ ఉండాలని సూచించారు. కేసులకు సంబంధించి ఏవైనా సందేహాలు తలెత్తితే డీసీఆర్‌బీ అధికారులకు తెలియజేసి వాటిని నివృత్తి చేసుకోవాలని తెలిపారు. కేసు నమోదైనప్పటి నుంచి పరిష్కారం అయ్యే వరకు ప్రతి అంశాన్ని ఆన్‌లైన్‌లో పొందుపరచాలని టెక్ టీం ఆపరేటర్లకు సూచించారు. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసే క్రమంలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఐటీ సెల్ సహకారం తీసుకోవాలని అన్నారు. 5 ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కేసులకు సంబంధించిన ఫైళ్లను క్రమపద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు. నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి బాధితులకు న్యాయం చేకూర్చడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు, డీసీఆర్‌బీ సీఐ శ్రీనివాస్, ఎస్‌బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## తమ్ముడి మృతికి కారణమైన అన్న అరెస్టు




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) మార్చి16:పట్టణంలోని బోయగల్లి ప్రాంతంలో జరిగిన కుటుంబ వివాదంలో తమ్ముడి మృతికి కారణమైన అన్నను, అతని భార్యను టూ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బోయగల్లి ప్రాంతానికి చెందిన వంగలి రాములు, వంగలి ప్రభు, వంగలి కొండలు ముగ్గురు అన్నదమ్ములు. వారికి సంబంధించిన పాత ఇంటి విషయంలో వివాదం నెలకొంది. ఆ ఇంటిని వంగలి కొండలు తీసుకుని మిగతా ఇద్దరికీ డబ్బులు చెల్లించినప్పటికీ, ఆ ఇంటిని తన పేరుపై మార్చేందుకు అవసరమైన సంతకం చేయకుండా వంగలి రాములు వేధింపులకు పాల్పడినట్లు తెలుస్తోంది.అదేవిధంగా వారి అమ్మమ్మకు చెందిన 60 గజాల భూమిని ఎవరికి తెలియకుండా వంగలి రాములు తన భార్య చంద్రకళ పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ప్రశ్నించిన వంగలి కొండలను రాములు మరియు అతని భార్య చంద్రకళ తిట్టి అవమానించినట్లు సమాచారం.ఈ అవమానాన్ని భరించలేక వంగలి కొండలు 15-06-2026న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. అనంతరం ఆరోగ్యం విషమించడంతో కుటుంబ సభ్యులు మొదట సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి, తర్వాత మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ 26-02-2026న ఆయన మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.మృతుని రెండవ అన్న వంగలి ప్రభు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఇన్స్పెక్టర్ ఉపేందర్ తెలిపారు. ఈ కేసులో నిందితులైన వంగలి రాములు మరియు అతని భార్య చంద్రకళను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## సిద్ధాపూర్‌లో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ

### కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మిశ్రుత్ బేగం ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం




( లోకల్ గైడ్ షాద్ నగర్)కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో మా సోమవారం తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మైనారిటీ మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కొత్తూరు మండలం మహిళా విభాగం అధ్యక్షురాలు మిస్రుద్ బేగం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.సిద్ధాపూర్ గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముప్పై మంది మహిళలకు మూడు నెలల పాటు ఉచితంగా టైలరింగ్ కోర్సు నేర్పించనున్నారు. మహిళలు స్వయం ఉపాధి పొందేలా నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు.ఈ శిక్షణ ద్వారా మహిళలు టైలరింగ్‌లో ప్రావీణ్యం సాధించి తమ కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమానికి గ్రామంలోని మహిళలు ఉత్సాహంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిద్ధాపూర్ గ్రామ సర్పంచ్ విస్లావత్ బాసు నాయక్ మరియు కొత్తూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరినాథ్ రెడ్డి మరియు సిద్ధాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లారం శేఖర్ రెడ్డి వార్డు సభ్యులు మాజీ ఎంపీటీసీ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ లెవెల్ కుంగ్ ఫు పోటీల్లో న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థుల ఘన విజయం



( లోకల్ గైడ్ షాద్ నగర్) షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని ఠాగూర్ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన 'నేషనల్ లెవెల్ ఓపెన్ కుంగ్ ఫు కరాటే ఛాంపియన్‌షిప్' పోటీల్లో స్థానిక న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ పర్యవేక్షణలో శిక్షణ పొందిన విద్యార్థులు తమ విన్యాసాలతో అందరినీ ఆకట్టుకొని పలు ట్రోఫీలు, మెడల్స్, సర్టిఫికేట్లను కైవసం చేసుకున్నారు. కుంగ్ ఫు మాస్టర్ బాలరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ జాతీయ స్థాయి పోటీలకు వివిధ జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుంగ్ ఫు గ్రాండ్ మాస్టర్ వీరాచారి హాజరై, పోటీలను పర్యవేక్షించడమే కాకుండా విజేతలకు బహుమతులు అందజేశారు. న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీకి చెందిన విద్యార్థులు ప్రేమ్ కుమార్, రాహుల్ కట్ట, ఫైట్ విభాగాల్లో అగ్రస్థానంలో నిలిచి ట్రోఫీలను సొంతం చేసుకున్నారు. వీరితో పాటు అకాడమీకి చెందిన మరికొందరు చిన్నారులు కూడా మెరుగైన ప్రదర్శన ఇచ్చి మెడల్స్, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. విద్యార్థుల ప్రతిభపై మాస్టర్ అహ్మద్ ఖాన్ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## త్రివేణిలో ఇఫ్తార్ విందు



ఖమ్మం: లోకల్ గైడ్:రంజాన్ మాసం సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ఇఫ్తార్ విందును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలలో గల ముస్లిం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ సోదరులు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ముస్లిం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ వారికి ఇఫ్తార్ ను ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయ మిత్రులు పరస్పరం ఆలింగం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల అకాడమిక్ ఇంచార్జి ఎండి ముస్తఫా మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా ఉపవాసం చేయడం ద్వారా మానవుల జీవితంలో ఆహార పదార్థాలకు ఆకలికి దప్పికకు ఉన్న ప్రాధాన్యతను తెలుసుకోవడం తద్వారా ధనవంతులైన వారు పేదవారికి రంజాన్ తోఫా రూపంలో సహాయం చేయడం కోసం ఈ పండుగను ఆచరిస్తారని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్ పోర్ట్ ఇన్చార్జ్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మేకగూడ గ్రామ దత్తత కార్యక్రమం

### సర్పంచ్ మారు రాజు నాయక్ ఆధ్వర్యంలో దత్తత కార్యక్రమం

### వివిధ గ్రామాల్లో ఉచిత పశు వైద్య శిబిరం




( లోకల్ గైడ్ షాద్ నగర్)రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల పరిధిలో పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం, పశువైద్య కళాశాల రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో మేకగూడ గ్రామ దత్తత కార్యక్రమ ప్రారంభోత్సవం సోమవారం రోజున ఘనంగా నిర్వహించడం జరిగినది. దీనితో పాటుగా భారత వ్యవసాయ పరిశోధనా మండలి ఏఐఎన్పి, సిఈడిఏ, ఎస్సీ ఎస్పి,పశు సంవర్ధక శాఖ, తెలంగాణ ప్రభుత్వం మరియు నాట్కో ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో మేకగూడ, సంఘీగూడ, పిట్టలగూడ గ్రామాలలో ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంత రైతులలో పశుసంవర్ధక రంగంపై అవగాహన మరియు శాస్త్రీయ పద్ధతుల అవలంబన మరియు విలువ ఆధారిత పదార్థాల తయారీపై అవగాహన ముఖ్య ఉద్దేశంగా ప్రారంభించబడినది. మేకగూడ గ్రామ సర్పంచ్ మారు రాజు నాయక్ అధ్యక్షతన నిర్వహించబడిన ఈ కార్యక్రమానికి డాక్టర్ ఎం. కిషన్ కుమార్ , విస్తరణ సంచాలకులు, పివిఎన్ఆర్టీవీయు ముఖ్యఅతిథిగా మరియు గౌరవ అతిధులుగా డాక్టర్ డి. మాధురి అసోసియేట్ డీన్, పశువైద్య కళాశాల, రాజేంద్రనగర్, డా. శ్రీనివాసరావు రంగారెడ్డి జిల్లా పశువైద్యాధికారి పాల్గొని రైతులకి మినరల్ మిక్చర్ మరియు పశుగ్రాస మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. డా.ఎం. కిషన్ కుమార్ మాట్లాడుతూ... పశుసంవర్ధక రంగం రైతుల ఆదాయాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని, రైతుల పాల ఉత్పత్తి మంచి స్థాయిలో ఉన్నప్పటికీ సరైన ధర పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యకు పరిష్కారంగా పాలకు విలువ పెంచే ఉత్పత్తులు తయారు చేసి మంచి ఆదాయం పొందవచ్చని రైతులకు సూచించారు. డా.ఎం.మాధురి మాట్లాడుతూ... శాస్త్రీయ జ్ఞానాన్ని గ్రామీణ స్థాయికి తీసుకెళ్లి రైతులకు అందుబాటులో ఉంచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. అలాగే మేకగూడ గ్రామాన్ని ఒక ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయడానికి విశ్వవిద్యాలయం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు . రంగారెడ్డి జిల్లా పశు వైద్యాధికారి డా. శ్రీనివాస రావు మాట్లాడుతూ... మేకగూడ గ్రామ ప్రజలు పశు సంవర్ధక రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు కానీ సరియైన పోషణ పద్ధతులు మరియు పశు ఉత్పత్తుల నిర్వహణలో సరియైన అవగాహన లేక ఆశించిన మేరకు లాభాన్ని గడించలేకపోతున్నారు. ఈ దత్తత కార్యక్రమం ద్వారా గ్రామ రైతులకు ఈ సమస్యలకు సంబంధించిన సమాచారం నేరుగా అందించి గ్రామంలో పశుసంవర్ధక సేవలను మెరుగుపరచడానికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేకగూడ గ్రామ ఉప సర్పంచ్ ఎడ్ల శ్రీశైలం, నందిగామ గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ పాల్గొని మేకగూడ గ్రామాన్ని దత్తత తీసుకోవడం తమకి సంతోషకరమని ఇది వారి గ్రామ రైతుల ఆర్థిక అభివృద్ధి మెరుగుపరచడంలో తోడ్పడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమ సమన్వయకర్తగా ప్రో.డా.సిహెచ్. సత్యనారాయణ వ్యవహరిస్తూ ఈ కార్యక్రమం ఒక గొప్ప ఉద్దేశంతో ప్రారంభించినదని దీనికి రైతుల యొక్క సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించబడిన ఉచిత పశు వైద్య శిబిరం ద్వారా 158 పశువులకి ఉచిత వైద్య సేవలు అందించడం జరిగినది ఇందులో 93 గర్భకోశ సంబంధిత వ్యాధులు, 65 ఇతర వ్యాధులకు సంబంధించిన చికిత్స అందించడం జరిగినది. డా. వంశీ, డా. విష్ణువర్ధన్ గౌడ్ మరియు ఇతర రంగారెడ్డి జిల్లా పశువైద్యులు మరియు పశువైద్య సహాయకులు ఈ కార్యక్రమానికి తమ సహాయ సహకారాలు అందించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన విశ్వవిద్యాలయ అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, పశు వైద్యులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభానికి విస్తృత ఏర్పాట్లు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)మార్చి16:సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో ఏర్పాటు చేసిన టీజీ ఆయిల్ ఫెడ్ ఆయిల్ పామ్ పరిశ్రమను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ నెల 22న ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సీపీ సాధన రష్మీ పెరుమాళ్ సోమవారం సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతు మహోత్సవం కోసం 120 స్టాళ్లు ఏర్పాటు చేయడంతో పాటు భారీ బహిరంగ సభకు సుమారు 30 వేల మంది హాజరయ్యే అవకాశం ఉన్నందున తాగునీరు, పార్కింగ్, భద్రత, వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సీఎం పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.



## జాతీయస్థాయి కరాటేలో సత్తా చాటిన జడ్పీహెచ్ఎస్ రాయికల్ విద్యార్థినీలు

### అభినందించిన హెచ్ఎం జయ మరియు కరాటే మాస్టర్ నరేందర్ నాయక్




( లోకల్ గైడ్ షాద్ నగర్)రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండలం రాయికల్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థులు రతన్ టాటా జాతీయస్థాయి కరాటే పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచారు. షాద్నగర్ పట్టణంలోని రంగారాయ ఆడిటోరియంలో జరిగిన ఈ పోటీల్లో రాయికల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన తనుకుమారి, రోజా మరియు మంజుల, తేజశ్రీ పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచారని కరాటే సీనియర్ మాస్టర్ నరేందర్ నాయక్ తెలిపారు . గెలుపొందిన విద్యార్థులకు సినీ హీరో రమాకాంత్ నాయక్ చేతుల మీదుగా బహుమతులను అందుకోవడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం జయ మరియు ఉపాధ్యాయులు విద్యార్థి తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ నరేందర్ నాయక్ తో పాటు మాస్టర్ పీరు నాయక్, మాస్టర్ వినయ్ పాల్గొన్నారు.



## ఇంచెంచెర్వుపల్లిలో గ్రామపంచాయితీ భవనానికి భూమిపూజ



ములుగు జిల్లా, ఇంచెంచెర్వుపల్లి, లోకల్ గైడ్ :ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం, ఇంచెంచెర్వుపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఇశ్రా, ఉపసర్పంచ్ సరిత ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పంచాయితీ కార్యదర్శి మద్ది మహేందర్, గ్రామపంచాయితీ సిబ్బంది, విలేజ్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండర్ కామ అశోక్, నిఘా పత్రిక ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బుద్దే రాజు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నూతన గ్రామపంచాయితీ భవనం నిర్మాణం పూర్తయిన తరువాత గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సునీత, రాజు, చంద్రు, మురళి, ప్రవళిక, స్రవంతి, సంపత్ పాల్గొన్నారు.




## 25వ వార్డు నూతన కమిటీ ఎన్నిక



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ ఆదేశాల మేరకు మంచిర్యాల బెల్లంపల్లి పట్టణ 25వ వార్డు నూతన కమిటీనీ ఎన్నుకున్నారు.ఎం హెచ్ డి బెల్లంపల్లి నియోజకవర్గం ఇంచార్జి కృష్ణ పెల్లి రాజలింగు,అధ్యక్షుడు దాసరి బానయ్య ఆధ్వర్యంలో వార్డు అధ్యక్షుడిగా ఆయిల రామచందర్,ఉపాధ్యక్షుడిగా ఆయిళ్ల మధునయ్య,కార్యదర్శిగా ముల్కల శ్యామ్ ను ఎన్నుకున్నట్లు వెల్లడించారు.కార్యవర్గ సభ్యులుగా ఆయిల్ల శంకర్,గోగర్ల మల్లేష్,గొడిశల కిరణ్,జంగపల్లి రాజు,మాటూరి రాజు,గోగర్ల మల్లయ్య,కాంపెల్లి రాజేష్ లను ఎన్నుకున్నారు.వార్డులో సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన సభ్యులు తెలిపారు.

## శేరిలింగంపల్లిలో కమర్షియల్ గ్యాస్ కొరత.. హాస్టల్, హోటల్ యాజమాన్యాలు కష్టాలలో

### -బ్లాక్ మార్కెట్‌లో సిలిండర్ ధరలు ఆకాశాన్నంటాయి..తక్షణ చర్యలు కోరుతున్న నిర్వాహకులు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి పరిధిలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత తీవ్రంగా ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా ఐటీ కంపెనీలలో పనిచేసే యువత నివసించే హాస్టళ్లలో వంట సౌకర్యాలు దెబ్బతిన్నాయి. గ్యాస్ సరఫరా లోపంతో హాస్టల్ యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటుండగా, ప్రైవేట్ హోటళ్లు కూడా సంక్షోభ పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి.పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటీవల కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు కేవలం 20 శాతం మాత్రమే అందుబాటులో ఉన్నాయని వెల్లడించడంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. ఈ నేపథ్యంలో అనేక హాస్టల్, హోటల్ నిర్వాహకులు కట్టెల పొయ్యిలను ఆశ్రయిస్తూ వంటలు నిర్వహిస్తున్నారు.అయితే కట్టెల పొయ్యి సౌకర్యాలు అందరికీ సరిపడా లేకపోవడంతో కొంతమంది నిర్వాహకులు తమ సంస్థలను తాత్కాలికంగా మూసి వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు బ్లాక్ మార్కెట్‌లో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ. 8000 వరకు పెరగడం పరిస్థితిని మరింత విషమం చేసింది. ఈ వ్యవహారంపై స్పందించిన జస్టిస్ మూమెంట్ ఆఫ్ ఇండియా కో-కన్వీనర్ దేవరకొండ బాలకృష్ణ బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తక్షణ పరిష్కారం సాధించి హాస్టల్ యాజమాన్యాలకు ఉపశమనం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు. అబ్దుల్ రాహుఫ్ కు పండ్లు తినిపిస్తున్న ఎమ్మెల్యే.

### తాండూర్లో పెద్ద సంఖ్యలో హాజరైన ముస్లింలు, మత పెద్దలు.



లోకల్ గైడ్/తాండూర్: నియోజకవర్గంలో పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం పాటించే ముస్లిం సోదరులకు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తాండూరు పట్టణం క్లాసిక్ గార్డెన్స్లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. విందుకు పట్టణంలోని ముస్లీం సోదరులతో పాటు మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరు అయ్యారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఇస్తార్ ప్రార్థనల అనంతరం ముస్లీం మత పెద్దలకు ఖర్జూరం తినిపించారు. రోజంతా ఉపవాసం ముగిసిన తర్వాత కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి చేసే ఇఫ్తార్ విందు తాండూరు ముస్లిం పెద్దలతో కలిసి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రంజాన్ మాసం అత్యంత పవిత్రమైనదని, పవిత్ర ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపవాస దీక్ష ఆచరించడం ద్వారా పేదవాడి ఆకలి బాధ ఎలా ఉంటుందో ప్రతి ఒక్కరికీ తెలుస్తుంది. మనకున్న దానిలో కొంత పేదలకు దానం చేయడం ద్వారా అల్లాహ్ ఆశీస్సులు లభిస్తాయి అని తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాల వల్ల కనీస అవసరాల వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయి సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.యుద్ధాలు ఆగిపోయి ప్రపంచవ్యాప్తంగా శాంతి సమాధానాలు విలసిల్లాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ పవిత్ర రంజాన్ మాసంలో అల్లాహ్ ను ప్రార్థించుకుందామన్నారు. ఈ ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గుట్టల బజార్ శ్రీ రామకృష్ణ విద్యాలయంలో
# కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : శ్రీ రామకృష్ణ విద్యాలయం లో వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ (విహే) సహకారంతో ఏర్పాటు చేసిన డిజిటల్ లెర్నింగ్ సెంటర్ ( కంప్యూటర్ ల్యాబ్ ) ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది . ఈ సందర్భంగా శ్రీ దేవకి వాసుదేవ రావు అధ్యక్షతన , వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ తమ సేవా కార్యక్రమాలను విస్తరించుకుంటూ ఖమ్మం గుట్టల బజార్ (3 టౌన్) లోని శ్రీ రామకృష్ణ విద్యాలయం ప్రాంగణంలో తమ మూడవ కేంద్రాన్ని ప్రారంభించింది . ఈ డిజిటల్ లెర్నింగ్ సెంటర్ గ్రోయల్ సంస్థ సహకారంతో ఏర్పాటు చేయబడింది . అలాగే కొన్ని కంప్యూటర్లను అభయ ఫౌండేషన్ సహకారంతో రేగళ్ల రేక్సనోర్ద్ సంస్థ ప్రాయోజితం చేసింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ శివనాధుల శ్రీనివాస్ ( షీ టీం ) , బాలాజీ హాస్పిటల్స్‌కు చెందిన డా. గుగులోత్ శ్యామ్ కుమార్ మరియు పాఠశాల కమిటీ ఉపాధ్యక్షులు , 32వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి డోన్వన్ సరస్వతి రవి నాయక్ పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా డా. గుగులోత్ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ నేటి తరానికి విద్యార్థులకు ప్రాయోగిక కంప్యూటర్ పరిజ్ఞానం చాలా అవసరం అని పేర్కొన్నారు . తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు . అలాగే శ్రీ రామకృష్ణ విద్యాలయం విద్యార్థులకు తన ఆసుపత్రిలో ఉచిత వైద్య సంప్రదింపులు అందిస్తానని హామీ ఇచ్చారు . సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ శివనాధుల శ్రీనివాస్ , షీ టీం సభ్యులతో కలిసి విద్యార్థులు , తల్లిదండ్రులు మరియు సిబ్బందికి షీ టీం సేవలు మరియు మహిళలు , బాలికల భద్రతపై అవగాహన కల్పించారు . విద్యార్థుల తల్లిదండ్రులు , శ్రేయోభిలాషులు మరియు పాఠశాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .



# దేశంలో ఏకక సెక్యులర్ పార్టీ కాంగ్రెస్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 16. (లోకల్ గైడ్).నల్గొండలోని క్లాక్ టవర్ సెంటర్ మదీనా మజీద్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర రోడ్డు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఏకైక సెక్యులర్ పార్టీ కాంగ్రెస్ .కేంద్రంలోని బిజెపి కులమాతాలను రెచ్చగొడుతూ రాజకీయాలు చేస్తుంది.సంవత్సరానికి 2 కోట్ల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని మోసం చేసింది.మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది .ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నాం .వైయస్సార్ హయాంలోనే ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ అమలు చేయడం జరిగింది.నల్లగొండ పట్టణంలో గత 30 సంవత్సరాల నుంచి హిందూ ముస్లింలంతా కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఘర్షణలు లేకుండా పండుగలు జరుపుకుంటున్నారు.రాబోయే మూడు సంవత్సరాలలో నల్గొండ పట్టణంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇండ్లు కట్టిస్తాం.రంజాన్ పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఇప్పటికే సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది ..ముస్లింలంతా రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటున్నాను.ఈ సందర్భంగా వారందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



## సిద్దిపేట యువతకు
## భారీ జాబ్ మేళా పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్




సిద్దిపేట జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్ తెలంగాణ)మార్చి16:సిద్దిపేట జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వచ్చే నెలలో భారీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు పోలీస్ కమిషనర్




రష్మీ పెరుమాళ్ తెలిపారు. కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఇప్పటికే 20కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొనడానికి ముందుకు వచ్చాయని చెప్పారు. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు తమ విద్యార్హతకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉండగా, రిజిస్ట్రేషన్ లింక్ ఈ నెల చివర్లో విడుదల చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీపీ కోరారు.

## వెల్కటూరు బీసీ బాలుర వసతి గృహం ఆకస్మిక తనిఖీ



సిద్దిపేట జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్ తెలంగాణ)మార్చి16:సిద్దిపేట అర్బన్ మండలం వెల్కటూరు గ్రామంలో ఉన్న ప్రభుత్వ వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సోమవారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా హాస్టల్‌లోని విద్యార్థులతో కలెక్టర్ ఆప్యాయంగా మాట్లాడి వారి వసతులు, భోజన నాణ్యత గురించి వివరాలు తెలుసుకున్నారు. వంటగది మరియు స్టోర్‌రూమ్‌ను తనిఖీ చేసిన కలెక్టర్, వంటగది పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు.అలాగే ప్రభుత్వం నిర్ణయించిన కామన్ డైట్ మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని, విద్యార్థులకు రుచికరమైన మరియు పోషకాహారంతో కూడిన భోజనం అందించాలని ఆదేశించారు. భోజనం అందరికీ సరిపడేలా ఉండాలని కూడా సూచించారు. క్రమశిక్షణతో చదువుపై దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. జీవితంలో ఒక లక్ష్యం పెట్టుకుని సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు ప్రోత్సాహం ఇచ్చారు.



# మే 20న ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ ఎన్నికలు

-కేంద్ర సహాయ ఎన్నికల అధికారిగా మామిడి సోమయ్య నియామకం

-మార్చి 26 వరకు నామినేషన్ల స్వీకరణ





హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) దేశవ్యాప్త ఎన్నికల షెడ్యూల్‌ను సంఘం ప్రధాన ఎన్నికల రిటర్నింగ్ అధికారి (సీఆర్వో) సంతోష్ చతుర్వేది విడుదల చేశారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన జాతీయ కౌన్సిలర్లు, అనుబంధ జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు ఈ ఎన్నికలలో పాల్గొననున్నారు. ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ అధ్యక్ష ఎన్నికలు మే 20న ఢిల్లీలో నిర్వహించనున్నాయి. ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్రాల వారీగా ఎన్నికల అధికారుల నియామక ప్రక్రియ కొనసాగుతోంది. ఇందులో భాగంగా తెలంగాణకు చెందిన ఐఎఫ్‌డబ్ల్యూజే ప్రతినిధి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్యను కేంద్ర సహాయ ఎన్నికల అధికారి (ఏసీఆర్వో)గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా జరిగే ఐఎఫ్‌డబ్ల్యూజే ఎన్నికలకు ఏసీఆర్వోగా బాధ్యతలు అప్పగించడం గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. సంఘం నియమాలు, నిబంధనల ప్రకారం పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు. జాతీయ అధ్యక్షుడి ఎన్నికతో పాటు రాష్ట్రాల వారీగా జాతీయ మండలి సభ్యులు, రాష్ట్ర ప్రతినిధుల ఎన్నికలు కూడా జరగనున్నాయి. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం మార్చి 16 నుంచి 26 వరకు నామినేషన్ల స్వీకరణ, 28న పరిశీలన, ఏప్రిల్ 5న ఉపసంహరణ, మే 20న పోలింగ్ నిర్వహించ బడుతుంది. తెలంగాణ రాష్ట్రం నుంచి 12 మంది జాతీయ మండలి సభ్యులు, మరో 12 మంది రాష్ట్ర ప్రతినిధుల ఎన్నిక జరుగనున్నట్లు తెలిపారు.

# పట్టణంలో పోలీసుల విస్తృత తనిఖీలు...






మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో పోలీసులు సోమవారం ఆకస్మిక విస్తృత తనిఖీలు చేపట్టారు.బెల్లంపల్లి ఎసిపి గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కిరణ్ కుమార్ నేతృత్వంలో తనదైన శైలిలో సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు,ఎస్ఐలు సిబ్బంది పట్టణంలో పలు టీ స్టాల్ లు,పాన్ టేలాలు తదితర ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు చేశారు.అనుమానాస్పద వ్యక్తులను తనిఖీలు చేయడమే కాకుండా అంబేద్కర్ కాంటా చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేశారు.పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పట్టణంలో ఆకస్మిక తనిఖీలు చేయడంతో ఏం జరుగుతుందోనని ఆందోళన చెందారు.కాగా ఎప్పటిలాగే తనిఖీలలో భాగంగా ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లు పోలీసు అధికారులు తెలిపారు.ఈ తనిఖీలలో బెల్లంపల్లి వన్ టౌన్ రూరల్,తాండూరు,మందమర్రి సిఐలు కె శ్రీనివాసరావు,విహెచ్ హనోక్,దేవయ్య,పర్శ రమేష్,పట్టణ టు టౌన్,తాళ్ల గురిజాల,కన్నెపల్లి,రామకృష్ణాపూర్,కాసిపేటఎస్సైలు కిరణ్ కుమార్,రామకృష్ణ,భాస్కర్ రావు,శ్రీధర్,గంగాధర్ సిబ్బంది పాల్గొన్నారు.

## కిసాన్ క్రెడిట్ కార్డు రుణ పరిమితి రూ.5 లక్షలకు పెంపు

-లోక్‌సభలో ఎంపీ కేశినేని శివనాథ్ ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం

న్యూఢిల్లీ, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కిసాన్ క్రెడిట్ కార్డు (కెసీసీ) ద్వారా స్వల్పకాలిక వ్యవసాయ రుణ పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని కేంద్ర ఆర్థిక శాఖ విసహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. 2025-26 కేంద్ర బడ్జెట్‌లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారీగా జారీ చేసిన కిసాన్ క్రెడిట్ కార్డుల సంఖ్య, గత ఐదేళ్లలో రైతులు పొందిన రుణాలు, చెల్లింపులు, రుణ పరిమితి పెంపు అంశాలపై ఆయన ప్రశ్నించారు. మంత్రి తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి, 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాల్లో మొత్తం 66,37,482 కిసాన్ క్రెడిట్ కార్డు ఖాతాలు ఉన్నాయి. ఈ ఖాతాల ద్వారా రూ.84,522 కోట్ల మేర రుణాలు అందించబడినట్లు పేర్కొన్నారు. జిల్లాల వారీగా చూస్తే, అనంతపురం జిల్లాలో అత్యధికంగా 6,73,570 ఖాతాలు ఉండగా, వాటి ద్వారా రూ.10,134 కోట్ల రుణాలు మంజూరయ్యాయి. ఎన్టీఆర్ జిల్లాలో 1,94,154 ఖాతాల ద్వారా రూ.1,677 కోట్ల రుణాలు అందించబడినట్లు తెలిపారు. సవరించిన వడ్డీ రాయితీ పథకం కింద రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కలిపి 2024-25లో రూ.69,420.99 కోట్ల రుణాలు విడుదల చేయగా, అదే ఏడాది ప్రాంప్ట్ రీపేమెంట్ ఇన్సెంటివ్ కింద రూ.595.38 కోట్ల చెల్లింపులు జరిపినట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్ బిసి), ఆంధ్రప్రదేశ్ నివేదిక ఆధారంగా జిల్లాల వారీగా కిసాన్ క్రెడిట్ కార్డుల జారీ, రుణాల పంపిణీ, రుణాల వినియోగంపై వివరాలు సమర్పించినట్లు మంత్రి తెలిపారు.

# దుష్ప్రచారాలు నమ్మవద్దు..
# ఎంపీ పుట్టా మహేష్ కుమార్

హైదరాబాద్/ఏలూరు, హైదరాబాద్ మొయినాబాద్ లో నిన్న జరిగిన జరిగిన డిన్నర్ పార్టీ సంఘటనలో తనపై వచ్చిన కథనాలను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఖండించారు. ఆదివారం పోలీసు విచారణ ముగించుకుని హైదరాబాద్ లోని తన నివాసానికి చేరుకున్న ఎంపీ మీడియాకు వీడియో ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారు. తాను ఎలాంటి వ్యక్తినో రెండేళ్లుగా ఏలూరు ప్రజలు, పార్టీ నేతలు, కార్యకర్తలు అందరికీ తెలుసునన్నారు. తనకు ఎటువంటి దురలవాట్లు లేవని, ఏ తప్పు చేయలేదని, కేవలం ఒక స్నేహితుడు పిలిస్తే కలవడానికి మాత్రమే మొయినాబాద్ వెళ్ళానని, కలిసి వచ్చే సమయంలో జరిగిన కొన్ని సంఘటనలపై మీడియాలో రకరకాల కథనాలు వచ్చాయని, వాటిని ఎవ్వరూ నమ్మవద్దని, పోలీసు విచారణకు సహకరిస్తానని, పూర్తి వివరాలతో త్వరలో ప్రజల ముందుకు వస్తానని ఎంపీ తన ప్రకటనలో తెలిపారు. నిజం గెలుస్తుందని, ఎటువంటి ఆందోళన చెందవద్దని ప్రజలకు, అభిమానులకు ఎంపీ తన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం
## ఏలూరు జిల్లా సమావేశం నిర్ణయించింది

ఏలూరు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం నేతల నేస్తం పథకా నికి రూ 25000 ప్రతి చేనేత కార్మికునికి ఇచ్చి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఏలూరు జిల్లా సమావేశం నిర్ణయించింది ఈరోజు ఉదయం స్థానిక శనివారపు పే ట వీవర్స్ కాలనీలో గుత్తి పోతురాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి సంఘం జిల్లా కార్యదర్శి పిచ్చుక


# దరఖాస్తు చేసుకొని వ్యక్తికి ఇందిరమ్మ ఇల్లు ఎలా వస్తుంది?



ఎదిరలో 14 మంది బీఆర్ ఎస్
కార్యకర్తలకె వచ్చాయి
గమనించండి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.
మీ ప్రభుత్వంలో ఇల్లు లేని వ్యక్తికి
ఎందుకు డబుల్ బెడ్ రూమ్
ఇల్లు ఇవ్వలేదో ముందు చెప్పండి
మీ పార్టీ నేతల్లాగా కబ్జాలు..
కుంట కట్టలు
తవ్వుకోవడం లేదు
ప్రజా పాలన ప్రజాపాలనలాగే
కొనసాగిస్తున్నాం

జిల్లేడు చౌదరిగూడెం, ( లోకల్ గైడ్ ): గత పదేళ్ళ పాలనలో డబుల్ బెడ్రూమ్ ఇల్లు ఇవ్వని మీరు ఇందిరమ్మ ఇల్లు మంజూరు విషయంలో మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎదిర మాజీ సర్పంచ్ బాల్ రాజ్, పద్మారం మాజీ సర్పంచ్ చెనిగారి నర్సింలు, మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ జక్కని రవిలు దుయ్యబట్టారు. జిల్లేడు చౌదరిగుడ మండల పరిధిలోని ఎదిర గ్రామంలో 24 ఇండ్లు మంజూరు అయితే అందులో 14 మంది అర్హులైన టిఆర్ఎస్ వారికి ఇచ్చామని తెలిపారు . కృష్ణయ్య అనే వ్యక్తికి ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడడం వెనక రాజకీయ కుట్ర దాగుందన్నారు. కృష్ణయ్య ఉమ్మడి కుటుంబంలో ఒక ఇల్లు వస్తే అది కూడా కట్టుకోలేదు కానీ నాయకులను పోగేసుకొని ఇంటి విషయం రాద్ధాంతం చేయడం సిగ్గుచేటన్నారు.ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. రెండో విడతలు ఇల్లు మంజూరు చేస్తాం దరఖాస్తు చేసుకోమని చెప్పిన పట్టించుకోలేదన్నారు.వారి ఇంటికి వెళ్లి మంజూరైన ఇల్లు కట్టుకోమని సముదాయించినా ఆ కుటుంబంలో ఎవరు ఒప్పుకోక పోగా రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కొందరు స్థానిక నాయకులు రెచ్చగొట్టి కాంగ్రెస్ పై ఆరోపణలు చేయిస్తున్నారు ఈ దిక్కుమాలిన కుట్రలు మానుకోవాలని చురకలంటించారు. అదేవిధంగా గతంలో దళిత బంధు పేరిట కేవలం వాళ్ళ పార్టీ కార్యకర్తలకు ఇచ్చి మిగతా దళితులను విస్మరించిన చరిత్ర మీ పార్టీదని గుర్తు చేశారు. కొందరు స్థానిక నాయకులు గుంటకట్టలను తవ్వి భూకబ్జాలకు పాల్పడుతూ వస్తున్నారని అలాంటి వారి గురించి మీరు గ్రామానికి వచ్చి తెలుసుకోవాలని సూచించారు. ఇప్పటికైనా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మీరు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడండి మీ పార్టీ నాయకులు చేసే కబ్జాలపై దృష్టి సారించి పేద ప్రజలకు న్యాయం చేయండి. షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, జిల్లేడు చౌదరిగుడా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రం పల్లి రాజు ఆధ్వర్యంలో ప్రజాపాలన 100% ప్రజా పాలనగాకొనసాగుతుందన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో సర్పంచులు రావిర్యాల నీలయ్య, చందు నాయక్, కుమార్, మాజీ సర్పంచి పాలమూరు యాదయ్య, అశోక్, కుమార్, ప్రసాద్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# మన దేశంలో చాలా మందికి ఉండే పోషకాహార లోపాలు ఇవే.. వీటిని తగ్గించాలంటే ఏయే ఆహారాలను తినాలి..?



అన్ని రకాల పోషకాలు ఉండే ఆహారాలను రోజూ తీసుకుంటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం అన్న విషయం అందరికీ తెలిసిందే. పోషకాలు ఉండే ఆహారాలను మనం రోజూ తీసుకోవాల్సి ఉంటుంది. పోషకాహారం వల్ల మనకు ఎలాంటి అనారోగ్య సమస్యలు, వ్యాధులు రాకుండా ఆరోగ్యంగా ఉంటాం. పోషకాల విషయానికి వస్తే కార్బొహైడ్రేట్లు, కొవ్వులు, ప్రోటీన్లతోపాటు విటమిన్లు, మినరల్స్ కూడా ముఖ్యమే. ఇవన్నీ ఉండే ఆహారాలను రోజూ తీసుకుంటేనే మనకు మేలు జరుగుతుంది. అయితే పిండి పదార్థాలు, కొవ్వులు, ప్రోటీన్లను చాలా మంది రోజూ తీసుకుంటారు. కానీ విటమిన్లు, మినరల్స్ ను అన్నింటినీ రోజూ భర్తీ చేసేలా మాత్రం ఆహారం తినరు. కానీ మనం ఆరోగ్యంగా ఉండాలంటే ఇవి కూడా అవసరమే. అయితే మన దేశంలో చాలా మందికి కొన్ని రకాల పోషకాహార లోపాలు కామన్‌గా ఉంటున్నాయి. ఈ లోపాలతో అధిక శాతం మంది బాధపడుతున్నారు.

### విటమిన్ డి..

మన దేశంలో చాలా మంది ఎదుర్కొంటున్న పోషకాహార లోపాల్లో విటమిన్ డి లోపం ప్రథమ స్థానంలో ఉంటుందని చెప్పవచ్చు. ప్రస్తుతం చాలా మందికి కఠిన శ్రమ చేయడం లేదు. దీంతో సూర్య రశ్మిలో గడిపే అవకాశం లభించడం లేదు. ఫలితంగా శరీరం విటమిన్ డిని తయారు చేసుకోవడం లేదు. దీంతో విటమిన్ డి లోపం సమస్య అనేక మందిలో ఏర్పడుతోంది. విటమిన్ డి మనకు సహజసిద్ధంగా లభిస్తుంది. రోజూ ఉదయం కాసేపు శరీరానికి సూర్య రశ్మి తగిలేలా ఎండలో నిలబడాలి. దీని వల్ల శరీరంలో సహజసిద్ధంగా విటమిన్ డి తయారవుతుంది. దీంతో విటమిన్ డి లోపం నుంచి సునాయాసంగా బయట పడవచ్చు. ఇక విటమిన్ డి మనకు పలు ఆహారాల్లోనూ లభిస్తుంది. బెండకాయలు, పాలు, పాల ఉత్పత్తులు, నారింజ పండ్లు, కోడిగుడ్లు, పుట్ట గొడుగులు, చేపలు, కొన్ని రకాల నూనెల్లో మనకు విటమిన్ డి లభిస్తుంది. ఇది మనకు రోజుకు 600 ఐయూ మోతాదులో అవసరం అవుతుంది. కనుక ఆయా ఆహారాలను తీసుకుంటున్నా కూడా విటమిన్ డి లోపం నుంచి బయట పడవచ్చు.

### విటమిన్ బి12..

ఇక మన దేశంలో చాలా మంది ఎదుర్కొంటున్న పోషకాహార లోపాల్లో విటమిన్ బి12 కూడా ఒకటి. ఎక్కువగా శాకాహారులు ఈ విటమిన్ లోపం బారిన పడుతుంటారు. అలాగే థైరాయిడ్ ఉన్నవారు, డయాబెటిస్ ఉన్నవారు, అధికంగా బరువు ఉన్నవారు విటమిన్ బి12 లోపంతో ఇబ్బంది పడుతుంటారు. విటమిన్ బి12 సాధారణంగా మనకు నాన్ వెజ్ ఆహారాల్లో ఎక్కువగా లభిస్తుంది. చికెన్, మటన్, చేపలు, రొయ్యలు, మటన్ లివర్, గుడ్లతోపాటు కొన్ని రకాల వెజ్ ఆహారాల్లోనూ దీన్ని పొందవచ్చు. పుట్టగొడుగులు, విత్తనాలు, నట్స్, సోయా, చీజ్ వంటి ఆహారాల ద్వారా ఇది మనకు లభిస్తుంది. ఇది మనకు రోజుకు 2.4 మైక్రోగ్రాముల మోతాదులో అవసరం అవుతుంది. కనుక ఆయా ఆహారాలను రోజూ తీసుకుంటుంటే విటమిన్ బి12 లోపాన్ని తగ్గించుకోవచ్చు.

### ఫోలేట్, ఐరన్..

ఇక మన దేశంలో చాలా మందికి ఫోలేట్ లోపం కూడా ఉంటుందని సర్వేలు చెబుతున్నాయి. ఫోలేట్ మనకు రోజుకు 400 ఎంసీజీ మోతాదులో అవసరం అవుతుంది. అదే గర్భిణీలకు అయితే 600 ఎంసీజీ మోతాదులో కావాలి. ఫోలేట్ మనకు ఎక్కువగా ఆకుపచ్చని కూరగాయలు, నిమ్మజాతి పండ్లు, రాజ్మా, కోడిగుడ్లు, పప్పు దినుసులను తినడం ద్వారా లభిస్తుంది. ఆయా ఆహారాలను రోజూ తీసుకుంటే ఫోలేట్ లోపం నుంచి బయట పడవచ్చు. అలాగే మన దేశంలో చాలా మందికి ఐరన్ లోపం కూడా ఉంటుందని డాక్టర్లు చెబుతున్నారు. ఐరన్ లోపం వల్ల చాలా మంది రక్తహీనత సమస్యతో బాధపడుతున్నారు. మహిళలకు ఈ సమస్య అధికంగా ఉంటుంది. కనుక వారు ఐరన్ ఉండే ఆహారాలను రోజూ తినాల్సి ఉంటుంది. ఐరన్ మనకు రోజుకు 9 నుంచి 15 మిల్లీగ్రాముల మోతాదులో అవసరం అవుతుంది. పాలకూర, పుంటికూర, డార్క్ చాకొలెట్, దానిమ్మ పండ్లు, యాపిల్స్, టమాటాలు, చేపలు, మటన్, మటన్ లివర్ వంటి ఆహారాలను తినడం వల్ల ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. ఇలా ఆయా పోషకాల లోపం ఉన్నవారు ఆయా ఆహారాలను తింటుంటే ఆయా పోషకాహార లోపాల నుంచి సులభంగా బయట పడవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

# కోడిగుడ్లను రోజులో అసలు ఏ సమయంలో తింటే మంచిది..? ఉదయం, మధ్యాహ్నం లేదా రాత్రి..?



కోడిగుడ్లలో ఒక్క విటమిన్ సి తప్ప అన్ని పోషకాలు ఉంటాయి. అందుకనే కోడిగుడ్లను సంపూర్ణ పౌష్టికాహారంగా పిలుస్తారు. రోజూ ఒక కోడిగుడ్డును తినాలని పోషకాహార నిపుణులు, వైద్యులు సూచిస్తుంటారు. కోడిగుడ్లను రోజూ ఒకటి చొప్పున తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. కోడిగుడ్ల ద్వారా పూర్తి స్థాయిలో పోషకాలను పొందాలంటే వాటిని ఉడకబెట్టి తినడమే ఉత్తమమైన మార్గం అని కూడా సూచిస్తుంటారు. అయితే కోడిగుడ్లను తినడం వల్ల అనేక పోషకాలను పొంది పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. కానీ గుడ్లను రోజులో అసలు ఏ సమయంలో తినాలి, వీటిని ఉదయం, మధ్యాహ్నం లేదా సాయంత్రం.. ఏ సమయంలో తింటే మనకు ఎక్కువ పోషకాలు లభిస్తాయి, ఏ సమయంలో వాటిని తినడం వల్ల ఎక్కువ మేలు జరుగుతుంది..? అని చాలా మంది ఆలోచిస్తుంటారు. అయితే ఇందుకు పోషకాహార నిపుణులు సమాధానాలు చెబుతున్నారు.

### జింక్ అధికంగా..

కోడిగుడ్లను ఉడికించేందుకు సాధారణంగా చాలా తక్కువ సమయం పడుతుంది. ఒక కోడిగుడ్డు పూర్తిగా హార్డ్ బాయిల్ అయ్యేందుకు సుమారుగా 10 నిమిషాల సమయం పడుతుంది. కనుక వీటిని చాలా త్వరగా ఉడికించవచ్చు. ఇక గుడ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా జింక్ అధికంగా ఉంటుంది. ఇది తెల్ల రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. జింక్ వల్ల పురుషుల్లో శృంగార సామర్థ్యం పెరుగుతుంది. వీర్యం ఉత్పత్తి అవుతుంది. శుక్ర కణాల కదలికలు సరిగ్గా ఉంటాయి. దీని వల్ల సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి. కోడిగుడ్లలో ఉండే మెగ్నిషియం కండరాలను ప్రశాంతంగా మారుస్తుంది. కండరాల నొప్పులను తగ్గించి కండరాలకు బలం కలిగేలా చేస్తుంది. దీంతో కండరాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి.

### శక్తి స్థాయిలకు..

కోడిగుడ్లలో ఐరన్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది హిమోగ్లోబిన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. రక్తం వృద్ధి చెందేలా చూస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. అలాగే నీరసం, అలసట తగ్గుతాయి. యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. కోడిగుడ్లను తినడం వల్ల ప్రోటీన్లను అధికంగా పొందవచ్చు. దీని వల్ల శరీరానికి శక్తి లభించి చురుగ్గా పనిచేస్తారు. శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. బద్ధకం తగ్గిపోతుంది. కోడిగుడ్లను తినడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఇలా కోడిగుడ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

### ఎప్పుడు తినాలి..?

ఇక కోడిగుడ్లను ఉదయం తినడం వల్ల ఎక్కువ లాభాలు ఉంటాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ముఖ్యంగా ఉదయం వ్యాయామం చేసిన అనంతరం గుడ్లను తింటే శరీరానికి శక్తి లభించి యాక్టివ్‌గా ఉంటారు. రోజంతా చురుగ్గా పనిచేయగలుగుతారు. రోజంతా శారీరక శ్రమ చేసేవారు కూడా ఉదయం గుడ్లను తింటే మేలు జరుగుతుంది. ఎక్కువ సేపు పనిచేయగలుగుతారు.

నీరసం, అలసట రాకుండా ఉంటాయి. అయితే కోడిగుడ్లను ఉడకబెట్టి తింటే ఎక్కువ మేలు జరుగుతుంది. ఇక శక్తి పెద్దగా అవసరం లేదని భావించేవారు గుడ్లను మధ్యాహ్నం ఉడకబెట్టి తినవచ్చు. అయితే కోడిగుడ్లను రాత్రి పూట తినకూడదు. తింటే శరీరంలో అనవసరంగా క్యాలరీలు, కొలెస్ట్రాల్ చేరుతాయి. ఇవి మనకు హాని చేస్తాయి. కనుక కోడిగుడ్లను ఉదయం లేదా మధ్యాహ్నం మాత్రమే తినాల్సి ఉంటుంది.

# ఈ విటమిన్లను రోజూ తీసుకోవాల్సిన అవసరం లేదు.. వారంలో రెండు సార్లు చాలు..




మనల్ని ఆరోగ్యంగా ఉంచడంలో పోషకాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. పోషకాల్లో అనేక రకాలు ఉంటాయి. వాటిల్లో విటమిన్లు కూడా ఒకటి. విటమిన్లు ఎ, బి కాంప్లెక్స్, సి, డి, ఇ, కె ఇలా అనేక రకాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే రోజూ అన్ని రకాల విటమిన్లను మనం శరీరానికి అందేలా చూసుకోవాలి. అయితే విటమిన్లలో రెండు రకాలు ఉంటాయి. కొన్ని నీటిలో కరుగుతాయి. కొన్ని కొవ్వుల్లో కరుగుతాయి. నీటిలో కరిగే విటమిన్లను మన శరీరం నిల్వ ఉంచుకోదు. అధికంగా ఉంటే బయటకు పంపిస్తుంది. కనుక ఇలాంటి విటమిన్లను మనం రోజూ తీసుకోవాలి. అదే కొవ్వులో కరిగే విటమిన్లను అయితే శరీరం నిల్వ ఉంచుకుంటుంది. కనుక ఈ విటమిన్లను రోజూ తీసుకోవాల్సిన అవసరం లేదు. విటమిన్లు బి, సిలు నీటిలో కరుగుతాయి. కనుక వీటిని రోజూ తీసుకోవాలి. విటమిన్లు ఎ, డి, ఇ, కె లు కొవ్వులో కరుగుతాయి. కనుక వీటిని వారంలో 2 లేదా 3 సార్లు తీసుకుంటే సరిపోతుంది.

### ఇవి కొవ్వులో కరుగుతాయి..

విటమిన్లు ఎ, డి, ఇ, కె లు కొవ్వులో కరుగుతాయి. మనం తినే ఆహారాల్లో ఉండే ఈ విటమిన్లు మన శరీరంలో నిల్వ ఉండే కొవ్వులో కరుగుతాయి. అప్పుడు మన శరీరంలోని కొవ్వు వినియోగం అవుతుంది. అనంతరం ఆ విటమిన్లను శరీరం శోషించుకుని నిల్వ చేస్తుంది. దీంతో విటమిన్లు ఎ, డి, ఇ, కె లు మనకు లభిస్తాయి. వీటిని శరీరం శోషించుకున్న తరువాత లివర్ లేదా కొవ్వు కణజాలంలో నిల్వ ఉంచుతుంది. అవసరం అయినప్పుడు ఉపయోగించుకుంటుంది. కనుక విటమిన్లు ఎ, డి, ఇ, కె లను వారంలో రెండు సార్లు లభించేలా చూసుకుంటే సరిపోతుంది. కొవ్వులో కరిగే ఈ విటమిన్ల వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి. విటమిన్ ఎ కంటిచూపును మెరుగు పరుస్తుంది. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

### అనేక ఉపయోగాలు..

విటమిన్ డి వల్ల రోగ నిరోధక శక్తి పెరగడంతోపాటు ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే విటమిన్ ఇ చర్మాన్ని రక్షిస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. క్యాన్సర్ కణాలను నాశనం చేస్తుంది. విటమిన్ ఇ వల్ల పురుషుల్లో నపుంసకత్వ సమస్య తగ్గుతుంది. శిరోజాలు, చర్మం ఆరోగ్యంగా ఉంటాయి. విటమిన్ కె వల్ల గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీని వల్ల తీవ్ర రక్త స్రావం జరగకుండా అడ్డుకోవచ్చు. అలాగే విటమిన్ కె ఎముకల నిర్మాణానికి, దృఢత్వానికి సహాయం చేస్తుంది. కనుక కొవ్వులో కరిగే ఈ విటమిన్లను మనం వారంలో రెండు సార్లు లభించేలా చూసుకుంటే సరిపోతుంది. ఇక ఈ విటమిన్లు కొవ్వులో కరుగుతాయి కనుక మన శరీరంలో కొవ్వు కూడా ఉండాల్సిందే. కొందరు అసలు కొవ్వు ఉండొద్దని భావిస్తారు. కానీ అది సరికాదు. ఎందుకంటే ఆయా విటమిన్లు కరిగేందుకు, పలు రకాల జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడేందుకు కొవ్వు అవసరం అవుతుంది. కనుక శరీరంలో పరిమిత మోతాదులో కొవ్వు తప్పనిసరిగా ఉండాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

### ఈ ఆహారాలను తినాలి..

విటమిన్లు ఎ, డి, ఇ, కెలను పొందడం కోసం మనం భిన్న రకాల ఆహారాలను తినాల్సి ఉంటుంది. బాదంపప్పు, జీడిపప్పు, వాల్ నట్స్, పిస్తా, గుమ్మడి విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలు, చియా సీడ్స్, అవిసె గింజలు, చేపలు, పాలు, కోడిగుడ్లు, చికెన్, మటన్, రొయ్యలు, పాలకూర, గుమ్మడికాయలు, యాపిల్స్, క్యారెట్లు, చీజ్, టమాటాలు, వెన్న, నెయ్యి, పుట్ట గొడుగులు, మటన్ లివర్, మొలకలు, సోయా బీన్స్ వంటి ఆహారాలను తరచూ తీసుకుంటుంటే ఆయా విటమిన్లు అన్నింటినీ పొందవచ్చు. అయితే రోజూ ఉదయం శరీరానికి సూర్య రశ్మి తగిలేలా కనీసం 20 నిమిషాల పాటు ఎండలో ఉంటే మనకు కావల్సినంత విటమిన్ డి లభిస్తుంది. దీని వల్ల చర్మం కింది పొరల్లో ఉండే కొవ్వులో విటమిన్ డి తయారవుతుంది. ఇలా ఆయా విటమిన్లను తరచూ పొందడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చు.

# కోత పెట్టకుండా కణతి మాయం.. థైరాయిడ్ ట్యూమర్స్‌కు ఆధునిక చికిత్స

బీపీ, షుగర్ తరువాత ఎక్కువగా వినిపించే రుగ్మత థైరాయిడ్! ఈ సమస్య మహిళల్లోనే అధికంగా కనిపిస్తుంది. మెడ భాగంలో సీతాకోక చిలుక ఆకారంలో ఉండే ఒక ప్రధానమైన గ్రంథినే థైరాయిడ్ అంటారు. దీని నుంచి థైరాయిడ్ హార్మోన్లు విడుదల అవుతాయి. ఇవి మానవ శరీర జీవక్రియల్లో కీలకపాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా మనిషి పుట్టిన దగ్గర నుంచి ఎదగడానికి.. అంటే బ్రెయిన్ డెవలప్‌మెంట్, ఎత్తు పెరగడానికి, బాలికల్లో అయితే రజస్వల కావడానికి, స్త్రీలలో నెలసరి, గర్భం దాల్చడం ఇలా అనేక జీవక్రియల్లో పాలుపంచుకుంటాయి. థైరాయిడ్‌లో సమస్య ఉత్పన్నం అయితే.. ఈ జీవక్రియలన్నీ గాడితప్పే ప్రమాదం ఉంది. థైరాయిడ్ సమస్యలను నియంత్రించే ఔషధాలు ఉన్నాయి. ముఖ్యంగా థైరాయిడ్ ట్యూమర్స్ ఏర్పడితే.. గతంలో వాటిని మందులతో కాకుండా శస్త్రచికిత్స ద్వారా తొలగించేవారు. ఇప్పుడు ఎలాంటి కోత లేకుండా థైరాయిడ్ గ్రంథిపై ఏర్పడిన కణితిని సులభంగా తొలగించవచ్చు. అయితే ఆపరేషన్ లేకుండా కణితులను ఏ పద్ధతి ద్వారా తొలగిస్తారు? ఎలా తొలగిస్తారు? ఎలాంటి వాటిని తొలగించవచ్చు? శస్త్రచికిత్సతో పోలిస్తే ఈ ఆధునిక పద్ధతి వల్ల కలిగే లాభాలేంటి? తదితర అంశాలను నేటి 'ఊపిరి'లో తెలుసుకుందాం. థైరాయిడ్ గ్రంథి పనితీరుపైనే మనిషి జీవక్రియలు ఆధారపడి ఉంటాయి. పిల్లలు వయసుకు తగ్గ ఎత్తు పెరగడం లేదన్నా, బాలికలు సరైన వయసులో రజస్వల కాలేదన్నా, మహిళలు గర్భం దాల్చడంలో అవరోధాలు ఏర్పడుతున్నా.. థైరాయిడ్ సమస్య కారణం కావచ్చు. అందుకే గర్భధారణ సమస్యలతో వచ్చినవారికి మొట్టమొదటగా థైరాయిడ్ పరీక్షలు చేయిస్తుంటారు వైద్యులు. ఇంతటి ప్రధానమైన థైరాయిడ్ గ్రంథిలో ప్రధానంగా మూడురకాల సమస్యలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. మొదటిది హైపో థైరాయిడ్, రెండోది హైపర్ థైరాయిడ్, మూడోది థైరాయిడ్ ట్యూమర్స్. హైపో లేదా హైపర్ థైరాయిడ్ సమస్యలను మాత్రలతో నియంత్రించవచ్చు. కానీ, థైరాయిడ్ ట్యూమర్స్.. అంటే కణితులను మాత్రం ఆపరేషన్ ద్వారా తొలగించాల్సి ఉంటుంది. అంటే గొంతు దగ్గర చిన్నపాటి కోతపెట్టి సర్జరీ చేయాల్సి ఉంటుంది. దీనివల్ల గొంతుపై కోత పెట్టిన మరక ఏర్పడటంతోపాటు రోగి మూడు నాలుగు రోజులపాటు దవాఖానలో అడ్మిట్ అవ్వాల్సి ఉంటుంది. అంతే కాకుండా నొప్పి, ఇతరత్రా కారణాల వల్ల రోగి కోలుకునేందుకు కొంత సమయం కూడా పడుతుంది. వీటన్నిటినీ అధిగమించి, ఎలాంటి కోత లేకుండా థైరాయిడ్ గ్రంథిపై ఏర్పడిన కణితిని సులభంగా తొలగించే చికిత్సా విధానం అందుబాటులోకి వచ్చింది.

01

థైరాయిడ్ ట్యూమర్స్

థైరాయిడ్ గ్రంథిపై ఏర్పడే కణితులే.. ట్యూమర్స్. ఇవి ఏర్పడటం వల్ల గొంతు భాగంలో వాపు రావడం లేదా గడ్డ ఏర్పడటం కనిపిస్తుంది. 20 నుంచి 40 ఏండ్ల వయసున్న మహిళల్లో ఇవి రావడం సర్వసాధారణమని చెప్పవచ్చు. ఈ కణితులు రెండు రకాలుగా ఉంటాయి.

1. సాధారణ ట్యూమర్స్. వీటినే బినైన్ ట్యూమర్స్ అని కూడా అంటారు.
2. క్యాన్సర్ ట్యూమర్స్.

లక్షణాలు

గొంతు వద్ద వాపు రావడం.

ఈ వాపు అనేది ఆహారం తీసుకునేటప్పుడు లేదా మింగేటప్పుడు పైకీ కిందకీ కదులుతుంది.

నొప్పి ఉండదు.

గొంతులో ఎలాంటి ఆటంకం కలిగినట్లు అనిపించదు.


చాలా తక్కువ మందిలో మాత్రం కణితి పరిమాణం పెరిగినప్పుడు ఆహారం తీసుకుంటుంటే పట్టేసినట్లుగా అనిపిస్తుంది.

### నిర్ధారణ పరీక్షలు :

వాపు వచ్చినప్పుడు ముందుగా థైరాయిడ్ గ్రంథి పనితీరుకు సంబంధించిన పరీక్షలు చేస్తారు. టీఎస్‌హెచ్, టీ3, టీ4 పరీక్షలు చేస్తారు. దీని ద్వారా థైరాయిడ్ గ్రంథి పనితీరు ఎలా ఉందనేది తెలుస్తుంది. సాధారణంగా థైరాయిడ్ సమస్యల్లో హార్మోన్స్ అనేవి తగ్గిపోతుంటాయి. దీనివల్ల టీఎస్‌హెచ్ అనేది పెరిగిపోతుంది. ఈ సమస్యకు మాత్రలు వాడితే సమస్య నియంత్రణలోకి వస్తుంది. కొంతమందిలో హార్మోన్స్ అధికంగా ఉంటాయి. అలాంటి వారిలో టీఎస్‌హెచ్ సంఖ్య తగ్గుతుంది. దీనికి కూడా మాత్రలు లేదా ఇతరత్రా చికిత్సలు అందుబాటులో ఉన్నాయి.

### వాపు వచ్చినప్పుడు

గొంతు వద్ద వాపు లేదా గడ్డలాగా వచ్చినప్పుడు అల్ట్రాసౌండ్ స్కాన్ చేయాలి. ఇందులో వచ్చిన గడ్డ లేదా కణితి.. క్యాన్సర్ గడ్డనా? లేక బినైన్.. అంటే నాన్ క్యాన్సర్ గడ్డనా? అనేది తెలుస్తుంది. అయితే కొన్ని సందర్భాల్లో స్కానింగ్ చేసినప్పుడు సరిగ్గా తెలియకపోవచ్చు. అలాంటప్పుడు సూది పరీక్ష చేస్తారు. దీనినే వైద్యపరిభాషలో ఎఫ్ఎన్ఏసీ (ఫైన్ నీడిల్ ఆస్పిరేషన్ సైటాలజీ) టెస్ట్ అంటారు. ఈ ప్రక్రియలో స్కాన్ చేస్తూనే ఒక చిన్న నీడిల్ ద్వారా కణితిలోని కొన్ని కణాలను బయటికి తీసి, మైక్రోస్కోప్‌లో పరీక్షిస్తారు. ఇందులో రోగికి ఏర్పడింది నాన్ క్యాన్సర్ గడ్డనా లేక క్యాన్సర్ గడ్డనా అనేది నిర్ధారణ అవుతుంది. అయితే థైరాయిడ్ ట్యూమర్స్ వచ్చిన బాధిత రోగుల్లో 95 శాతం మందికి నాన్ క్యాన్సర్ ట్యూమర్సే ఉంటాయి. థైరాయిడ్ గ్రంథిపై క్యాన్సర్ కణితులు చాలా అరుదుగా.. 5 శాతం లోపు మందిలో మాత్రమే ఏర్పడే అవకాశాలు ఉంటాయి. థైరాయిడ్ కణితి ఏర్పడిన రోగులకు సూది పరీక్ష చేసినప్పుడు అది నాన్ క్యాన్సర్ అని నిర్ధారణ జరిగితే.. వారికి ఎలాంటి చికిత్స అవసరం లేదు. కేవలం రెగ్యులర్ చెకప్ చేయించుకుంటూ



### ఫాలోఅప్‌లో ఉంటే సరిపోతుంది.

### కణితి పెద్దగా ఉంటే..

థైరాయిడ్ కణితి 3 సెం.మీ. కన్నా పెద్దగా ఉండి, ఆహారం తీసుకున్నప్పుడు ఇబ్బందికరంగా ఉంటే సాధారణంగా శస్త్రచికిత్స చేయాల్సి ఉంటుంది. ఈ చికిత్సలో భాగంగా గొంతు వద్ద చిన్నపాటి కోత పెట్టి థైరాయిడ్ గ్రంథిపై ఏర్పడిన కణితిని తొలగిస్తారు. కొన్ని సందర్భాలలో కణితితోపాటు ఆ థైరాయిడ్ గ్రంథి మొత్తం తొలగించాల్సి రావొచ్చు.

### నాన్ సర్జికల్ ట్రీట్‌మెంట్స్

నాన్ సర్జికల్ ట్రీట్‌మెంట్ అంటే ఆపరేషన్ లేకుండా చికిత్స చేయడం. ఈ నాన్ సర్జికల్ ట్రీట్‌మెంట్‌లో మూడు రకాల పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. అందులో 1.మైక్రోవేవ్ అబ్లేషన్ 2. రేడియో ఫ్రీక్వెన్సీ అబ్లేషన్ 3. ఇథనాల్ అబ్లేషన్. అయితే అన్నిరకాల థైరాయిడ్ గడ్డలకు ఈ నాన్ సర్జికల్ ట్రీట్‌మెంట్ చేయడం కుదరదు. కేవలం బినైన్.. అంటే నాన్ క్యాన్సర్ గడ్డలున్నప్పుడు మాత్రమే ఈ విధానాన్ని ఎంచుకోవాల్సి వస్తుంది. ఈ చికిత్స చేయాలంటే రోగికి అల్ట్రాసౌండ్ పరీక్షలోనూ, ఎఫ్ఎన్ఏసీ సూది పరీక్షలోనూ అది నాన్ క్యాన్సర్ గడ్డ అని నిర్ధారణ కావాలి. అంతేకాకుండా కణితి పరిమాణం 3-4 సెం.మీ. మేరకు ఉండాలి. అలాంటి పరిస్థితుల్లో మాత్రమే ఈ నాన్ సర్జికల్ ట్రీట్‌మెంట్ చేసే వీలుంటుంది.

### పరిమాణం పెద్దగా ఉంటే..

థైరాయిడ్ గ్రంథిపై ఏర్పడిన కణితి పరిమాణం 4 నుంచి 5సెం.మీ. ఉండటమే కాకుండా అందులో నీటి శాతం ఎక్కువగా ఉన్నప్పుడు చికిత్సను రెండు దశలుగా చేస్తారు. మొదటి దశలో ఇథనాల్ అనే రసాయన పదార్థాన్ని నీడిల్ ద్వారా ఇంజక్ట్ చేస్తారు. దీనివల్ల గడ్డలోని నీటి శాతం తగ్గిపోయి, గడ్డ పరిమాణం 2 లేదా 3 సెం.మీలకు తగ్గుతుంది. ఈ చికిత్స చేసిన నెల లేదా రెండు నెలల తరువాత మిగిలిపోయిన కణితి భాగాన్ని మైక్రోవేవ్ లేదా రేడియో ఫ్రీక్వెన్సీ పద్ధతిలో కాల్చివేస్తారు. ఈ పద్ధతి వల్ల థైరాయిడ్‌ను డీటెండ్ చేసుకోవచ్చు. హార్మోన్‌లను రీప్లేస్‌మెంట్ చేయాల్సిన అవసరం ఉండదు. భవిష్యతులో ఆపరేషన్ చేయాల్సిన పరిస్థితి రాదు.

### చికిత్స విధానం

నాన్ సర్జికల్ ట్రీట్‌మెంట్ విధానంలో ఒక చిన్నపాటి నీడిల్‌ను థైరాయిడ్ గ్రంథిపై ఉన్న కణితిపైకి పంపించి, అల్ట్రాసౌండ్ స్కాన్‌లో చూస్తూ ఆ కణితిలోని కణాలను కాల్చివేస్తారు. ఈ ప్రక్రియలో థైరాయిడ్ గ్రంథికి ఎలాంటి హాని కలగదు. ఈ చికిత్స తరువాత ఎలాంటి మాత్రలు వాడాల్సిన అవసరం ఉండదు. శస్త్రచికిత్స పద్ధతితో పోల్చితే ఈ నాన్ సర్జికల్ విధానంలో రోగికి చాలా లాభాలు ఉన్నాయి. ముఖ్యంగా కోత లేని చికిత్స కావడం వల్ల గొంతుపై ఎలాంటి గాటు మరక ఏర్పడదు. అంతేకాకుండా ఈ చికిత్సను డేకేర్‌లోనే.. అంటే ఉదయం వస్తే సాయంత్రానికల్లా పంపించేస్తారు. దవాఖానలో అడ్మిట్ కావల్సిన అవసరం రాదు. కోత ఉండనందున ఎలాంటి నొప్పి కూడా ఉండదు. దీనివల్ల రోగి త్వరగా కోలుకుంటాడు.

# చంద్రుని పుట్టుక కోసం..




భూగోళం పుట్టుక కోసం రాలిన సురగోళాలెన్నో అంటూ అత్యంత కవితాత్మకంగా పలవరించాడు దాశరథి. చంద్రుని పుట్టుక కోసం నిజంగానే ఓ భారీ సురగోళం రాలి కనుమరుగైందట! అవున్నిజమే. భూమికి ఏకైక ఉపగ్రహమైన చందమామ ఆవిర్భావానికి సంబంధించిన అత్యంత ఆసక్తికరమైన అంశాన్ని తాజా అధ్యయనం ఒకటి వెలుగులోకి తెచ్చింది. చాలాకాలం క్రితం, అంటే ఏకంగా 450 కోట్ల ఏళ్ల నాడు మన సౌరకుటుంబంలో అటూఇటుగా అంగారకుని సైజుతో కూడిన థెయా అనే భారీ గ్రహం కూడా ఉండేదట. ఆ లెక్కన పరిమాణంలో దాన్ని భూమికి అక్క వంటిదన్నమాట! అది కాస్తా (తొలి)నాటి భూమితో ఢీకొట్టి ముక్కలు చెక్కలైందట. వాటిలో చిన్నాచితకా ముక్కలన్నీ నామరూపాల్లేకుండా పోగా, మిగిలిపోయిన అతి పెద్ద భాగమే మన చందమామగా రూపుదిద్దుకుంది! అంటే చంద్రునికి జన్మనిచ్చే క్రమంలో దాని తల్లి ఏకంగా ప్రాణత్యాగమే చేసిందన్నమాట. అంతేకాదు, థెయా ఢీకొన్న ఫలితంగా భూ అక్షం కూడా భారీ మార్పుచేర్పులకు లోనై ఇప్పుడున్న క్రమంలోకి మారింది. దాంతో జీవకోటి ప్రాదుర్భావానికి, అందుకు అనువైన వాతావరణం అమరేందుకు భూమి మరింత వీలుగా మారిందట. అలా థెయా తాను కనుమరుగైపోతూ కూడా ఇటు భూమికి ఎనలేని సాయం చేయడమే గాక, అటు చంద్రునికి ఏకంగా ఉనికినే ఏర్పరచింది.

## గుట్టు విప్పిన ఐసోటోపులు


థెయా ఉనికిని ఖగోళ శాస్త్రవేత్తలు చాలాకాలం క్రితమే దాదాపుగా నిర్ధారించారు. అయితే అది ఎంత పరిమాణంలో ఉండేది, దాని మూలాలేమిటి, కూర్పు ఎలాంటిది వంటి ప్రశ్నలకు ఇంకా జవాబులు లభించాల్సే



ఉంది. వీటికి సమాధానాలు కనిపెట్టేందుకు జర్మనీలోని మాక్స్ ప్లాంట్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ సోలార్ రీసెర్చ్, యూనివర్సిటీ ఆఫ్ షికాగో ఒక భారీ ప్రయోగానికి తెరతీశారు. అందులో భాగంగా ఇనుము, రాళ్లు తదితరాలతో పాటు అపోలో అంతరిక్ష యాత్రలో భాగంగా చంద్రుని పై నుంచి, పలు సమీప ఉల్కల నుంచి వ్యోమగాములు తెచ్చిన ఆరు నమూనాల ఐసోటోపులను పరీక్షించారు. ముఖ్యంగా భూమి, చంద్రుడు, ఉల్కల తాలూకు ఐసోటోపుల పరస్పర నిష్పత్తిని రివర్స్ ఇంజనీరింగ్‌గా పేర్కొనే ప్రక్రియ ద్వారా పోల్చి చూశారు.

### చందమామ ఎలా పుట్టాడంటే..?

# శని వలయాలు 'కనిపించుట' లేదు!




థెయా మన సౌరకుటుంబ లోపలి భాగంలోనే ఏర్పడిందని, అందులోనూ భూమి కంటే సూర్యునికి దగ్గరగా ఉండేదని తేల్చారు. అంతేగాక సౌరమండలంలో భూ గ్రహం ఉన్న అకర్బన మండల పరిధిలోనే థెయా కూడా ఉండేదని అధ్యయన సారథి తిమో హాప్ వివరించారు. "భూమి కంటే కూడా సూర్యునికి థెయా దగ్గరగా ఉండేది గనుక మరింత వేడిగా, వాయుమయంగా ఉండేదన్నది వాస్తవం. భూమితో పోలిస్తే చంద్రుడు చాలా పొడిగా ఉండేందుకు ఇది కూడా ముఖ్య కారణమే" అని ఆయన వివరించారు. బుధ, శుక్ర గ్రహాల నుంచి కూడా నమూనాలను సేకరించగలిగిన నాడు థెయాకు సంబంధించి మరిన్ని ఆసక్తికరమైన అంశాలు కచ్చితంగా వెలుగులోకి వస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ వివరాలను సైన్స్ జర్నల్ తాజా సంచికలో ప్రచురించారు.

శని. అందమైన వలయాలతో సౌరకుటుంబం మొత్తంలోనూ అత్యంత ప్రత్యేకంగా కన్పించే గ్రహం. అది కాస్తా తాజాగా భారీ మార్పుచేర్పులకు లోనవుతోంది. అంటే మరేమీ లేదు. శని గ్రహం చుట్టూ అందంగా చుట్టుకుని కన్పించే వలయాలు దాదాపుగా 'మటుమాయం'అయిపోతున్నాయి! ఆదివారం రాత్రి వినువీధిలోకి విహంగవీక్షణం చేసిన ఔత్సాహికులందరికీ ప్రపంచవ్యాప్తంగా ఈ పరిణామం కొట్టొచ్చినట్టుగా కన్పించి ఆశ్చర్యపరిచింది. అయితే అంతమాత్రాన శని గ్రహానికి నిజంగానే ఏదో 'శని'దాపురించిందని మనమెవరమూ ఆందోళన పడాల్సిన పనేమీ లేదట! ఎందుకంటే దాని వలయాలు నిజానికి ఎటూ మాయం కాలేదని ఖగోళ శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు. "అది కేవలం మన దృక్ భ్రాంతి మాత్రమే. ఎందుకంటే ప్రస్తుతం శని భూమికి ఏటవాలు కోణంలో ఉంది. దాంతో దాని తాలూకు వలయాలు భూమి నుంచి కన్పించడం తాత్కాలికంగా దాదాపు అసాధ్యంగా మారింది. మరీ ముఖ్యంగా ఔత్సాహికులు ఉపయోగించే చిన్నాచితకా టెలిస్కోపుల సాయంతో వాటిని చూడటం కనాకష్టం"అని వారు వివరించారు.

### 'రింగ్'క్రాసింగ్!

ప్రస్తుతం భూమి నుంచి చూస్తే శని వలయాలు మాయమైనట్టు కన్పించేందుకు రింగ్ ప్లేన్ క్రాసింగ్‌గా పేర్కొనే అరుదైన దృగ్విషయమే కారణమట. ఈ సమయంలో భూుమి సరిగ్గా శని గ్రహం తాలూకు వలయాల తలానికి సమాంతరంగా పయనిస్తుందని సైంటిస్టులు చెప్పుకొచ్చారు. దాంతో ఈ సమయంలో భూమి నుంచి చూస్తే ఆ వలయాలు పైనుంచో, కిందినుంచో కాకుండా సరిగ్గా ఒక పక్కనుంచి మాత్రమే కన్పిస్తాయి. దాంతో అవక్కడ లేవనే అనిపిస్తుంది.

అదీ సంగతి!



ఎంత రింగ్ క్రాసింగ్ ప్రభావమైనా సరే, అంత పెద్ద శని గ్రహాన్ని పాముల మాదిరిగా చుట్ట చుట్టుకుని ఉండే అందాల వలయాలు కన్పించకుండా పోవడం ఏమిటని అనిపించడం సహజమే. కాకపోతే అందుకు సహేతుకమైన కారణం కూడా లేకపోలేదని సైంటిస్టులు చెబుతున్నారు. "శని వలయాలు ఏకంగా 2.8 లక్షల కిలోమీటర్ల వ్యాసంతో కూడుకుని ఉంటాయి. కానీ అంతా చేస్తే వాటి మందం మాత్రం కేవలం కొన్ని పదుల మీటర్లే! పైగా ఈ దశలో వాటినుంచి భూమికేసి వెలువడే సూర్యరశ్మి కూడా అత్యంత స్వల్పం. వెరసి సుదూరంలో ఉన్న మన భూ గ్రహం నుంచి వాటిని సమాంతరంగా, అంటే ఒక పక్కగా చూసినప్పుడు దాదాపుగా కన్పించవు. దాంతో అవసలు లేవనే అన్పిస్తుంది"అని వివరించారు.

సమాన వంపు కోణం!

శని అక్షం కూడా భూ అక్షం మాదిరిగానే సరిగ్గా 26.7 డిగ్రీల కోణంలో వంపు తిరిగి ఉంటుంది. దీనికి తోడు సూర్యుని చుట్టూ పరిభ్రమించేందుకు శనికి ఏకంగా 29.4 ఏళ్లు పడుతుంది. దాంతో రెండు గ్రహాల పరిభ్రమణ క్రమంలో భూమి నుంచి మనం శని వలయాలను చూసే కోణం విపరీతంగా మారుతూ ఉంటుంది. ఆ క్రమంలో కొన్నేళ్ల పాటు అవి సాధారణ టెలిస్కోపుల నుంచి కూడా మనకు కొట్టొచ్చినట్టుగా కనువిందు చేస్తాయి. కాకపోతే ప్రతి 13 నుంచి 15 ఏళ్లకోసారి మాత్రం కొంతకాలం పాటు ఇలా అసలు కన్పించకుండా పోతాయి. అసలున్నాయా, లేవా అనిపిస్తాయి. ఈ ఏడాది మార్చి 23న తొలిసారి రింగ్‌ప్లేన్ క్రాసింగ్ జరిగింది. కానీ అది ఉదయం పూట కావడంతో భూమి నుంచి దాదాపుగా కన్పించకుండాపోయింది. తాజాగా ఆదివారం మాత్రం ఈ పరిణామం సాయం సమయంలో జరగడంతో అందరికీ కనువిందు చేసిందన్నమాట. మరో ఐదేళ్లకల్లా, అంటే 2030 నాటికి శని వలయాలు భూమి నుంచి ఎప్పట్లా మళ్లీ పూర్తిస్థాయిలో కనువిందు చేయనున్నాయి.

# ఆత్మనిగ్రహం... ఆత్మస్థైర్యం

మనస్సు చంచలమైనది. అది నిరంతరం ఏదో ఒక దానిగురించి ఆలోచిస్తూ ఉంటుంది. అలాంటి మనస్సును స్వేఛగా వదిలేస్తే ఇంద్రియాలకు అధీనమైపోతుంది. కామక్రోధాదులను బలపరుస్తుంది. అహంకార మమకారాలను వ ృద్ధి చేస్తుంది. ఈ క్రమంలో ఇంద్రియాలకు లాలసుడైన మనిషి విచక్షణను కోల్పోయి క్షణిక సుఖాలకు దగ్గర అవుతాడు. దీంతో అభివ ృద్ధి నిలిచిపోయి అథఃపాతాళంలోకి పడిపోయే ప్రమాదం ఉంటుంది. అందుకే మనస్సును ఎప్పటికప్పుడు నిగ్రహించుకుంటూ ఇంద్రియ వశం కాకుండా మంచి పనులు మాత్రమే చేయాలనే నిబద్ధతతో మనస్సును అధీనంలో ఉంచుకోవడమే ఆత్మ నిగ్రహం. చంచలమైన మనస్సును నిశ్చలంగా చేయడం సాధారణమైన విషయం కాదు. సామాన్యులకే కాదు, అత్యంత శూరుడైన అర్జునికి కూడా మనస్సును నిగ్రహించుకోవడం సాధ్యం కాలేదు. మనసును నిగ్రహించడం వాయువును బంధించడం కన్నా కష్టమైందని అర్జునుడే స్వయంగా అన్నాడు. భారత యుద్ధం ప్రారంభం కావడానికి ముందు తనకు సారథ్యం వహిస్తున్న శ్రీ క ృష?నితో అర్జునుడు ఈ మాటలు పలికాడు. యుద్ధంలో ప్రతిపక్షం మీద ద ృష్టి సారించి తన తాత భీష్ముడు, గురువు ద్రోణాచార్యుడు, సహాధ్యాయ గురుపుత్రుడు అశ్వత్థామ, అన్నదమ్ములైన కౌరవ సోదరులను చూసి విషాదంలో పడి పోయాడు. వారంతా తన స్వజనం కావడంతో యుద్ధం చేయడానికి అతనికి మనస్కరించలేదు. దాంతో అతని చేతిలో నుంచి ధనస్సును జార విడుస్తూ "క ృషా? నాకు విజయం వద్దు... రాజ్య సుఖాలు వద్దు... ఆచార్యుణి?, పితామహుణి?, బంధువులను నేను సంహరించలేను" అంటూ మౌనం వహించి విముఖుడై కూర్చుండిపోయాడు. అతని మనస్సు నిగ్రహాన్ని కోల్పోయింది. అందువల్లనే అర్జునికి ఇలాంటి స్థితి ఏర్పడింది. ఇది గమనించిన శ్రీ క ృష?డు అర్జునుణి? యుద్ధానికి సన్నద్ధం చేయడానికి ఎంతో శ్రమ పడాల్సి వచ్చింది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 18 అధ్యాయాలుగా ఉండే భగవద్గీతను బోధించాడు. భౌతికమైనవి, తాత్వికమైనవి అనేకానేక విషయాలు తాను గురువుగా మారి అర్జునునికి బోధించాడు.



దాంతో అర్జునుడు శత్రువులను సంహరించడానికి అంగీకరించాడు. మనోనిగ్రహం పొందడం చేతనే అర్జునుడు తిరిగి మామూలు స్థితికి వచ్చాడు. తన ధర్మాన్ని తాను నిర్వర్తించాడు. దీనినే మనం నిత్య జీవిత పోరాటంలో పాఠంగా మలచుకోవాలి. ఆ పాఠం మనల్ని సత్యసంధులుగా, న్యాయవేత్తలుగా, నీతిపరులుగా తీర్చిదిద్దుతుంది. మనో నిగ్రహం అలవడితే సద్గుణ సంపన్నులు అవుతారు. భక్తి, జ్ఞాన, వైరాగ్య భావనలు కలిగి, సమద ృష్టి అలవడుతుంది. అయితే ఆత్మ నిగ్రహానికి, ఆత్మస్థైర్యానికి అవినాభావ సంబంధం ఉంది. ఆత్మ స్థైర్యం ఉన్న మనిషికి ఆత్మ నిగ్రహం ఏర్పడుతుంది. ఆత్మ పట్ల నమ్మకం, విశ్వాసం ప్రోది చేసుకున్న వ్యక్తి ఆత్మ స్థైర్యాన్ని సంపూర?ంగా కైవసం చేసుకోవచ్చు. స్వార్థరహితమైన మనసు, ప్రవత్తి, వ్యాపకం వంటివి మనిషి ధీరోదాత్తతకు ఉపకరణాలు. ఏ ప్రలోభాలకూ లొంగని స్వభావం వల్ల మనిషి ఆత్మస్థైర్యాన్ని సంతరించుకుంటాడు. దైవం పట్ల ప్రత్యేక శ్రద్ధ లేకపోయినప్పటికీ తన పట్ల గురి, నమ్మకం ఉన్న వ్యక్తి ఆత్మస్థైర్య సంభూతుడే అవుతాడు. ఆత్మ స్థైర్యం మనిషి శక్తి సామర్థ్యాలను ద్విగుణీక ృతం చేస్తుంది. పిరికితనాన్ని పారదోలుతుంది. విద్యార్జనకు, ఆరోగ్య సాధనకు తోడ్పడుతుంది. భిన్నత్వం గల సమాజంలో ఏకతాభావన సాధించేందుకు బలం ఇస్తుంది. ఆధ్యాత్మిక అంశంలో సైతం ముందుకు సాగేందుకు తోడ్పడుతుంది. అందువల్ల జీవితంలో ఉన్నత సోపానాలను అధిరోహించాలనుకునే ప్రతివ్యక్తి ఆత్మస్థైర్యం పెంపొందించుకుంటే ఆత్మనిగ్రహం దానికదే సొంతమవుతుంది. మనోనిగ్రహం ఆధ్యాత్మిక సాధనకు అత్యవసరం. లౌకిక విషయాల సాధనకు కూడా మనో నిగ్రహం అవసరం. అలాంటపుడే మనిషి సజ్జనుడుగా నలుగురిలో కీర్తింపబడతాడు. చంచల చిత్తమైన మనస్సును, విషయలోలత్వం నుంచి మరల్చి ఆత్మయందే స్థాపితం చేసి ఆత్మకు సర్వదా అధీనమై ఉండేటట్లు చేయాలని భగవద్గీత కూడా స్పష్టం చేసింది.

# ఫోన్.. సమస్యల జోన్

**స్మార్ట్‌ఫోన్స్‌తో 12 ఏళ్లలోపు పిల్లలపై తీవ్ర ప్రభావం**

**పొంచి ఉన్న మానసిక అనారోగ్యం, ఊబకాయం**


**చుట్టుముడుతున్న నిరాశ, నిద్రలేమి సమస్యలు**

**స్క్రీన్ వినియోగం తగ్గించాలంటున్న నిపుణులు**

తిండి, బట్ట, నీడ.. వాటి సరసన స్మార్ట్‌ఫోన్ కూడా వచ్చి చేరింది. ఎంతలా అంటే ఈ ఉపకరణం లేకుంటే జీవితమే లేదన్నంతగా. టీనేజ్‌కు రాకముందే పిల్లల వద్ద స్మార్ట్‌ఫోన్లు ఉంటున్నాయంటే అతిశయోక్తి కాదు. 12 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలు స్మార్ట్‌ఫోన్ కలిగి ఉండటం హానికరమని ఒక కొత్త అధ్యయనం తెలిపింది. చంటి పిల్లలు ఏడవకుండా ఉండేందుకు తల్లిదండ్రులు వారి స్మార్ట్‌ఫోన్లలో వీడియోలను చూపిస్తున్నారు. పిల్లలకు నడక మొదలైన నాటి నుంచే వారికి మొబైల్ ఫోన్లు అలవాటు చేస్తున్నారు. 'ఫోన్ ఇస్తే చాలు.. స్క్రీన్ స్క్రోల్ చేస్తూ ఓ మూలన కూర్చుంటారు. వాళ్లతో ఎటువంటి ఇబ్బంది ఉండదు'అనే ఆలోచనతో బలంగా అమలు చేస్తున్నారు. చదువు, విజ్ఞానం కోసం పిల్లలు స్మార్ట్ ఫోన్స్‌తో వెచ్చించే సమయం పిసరంత అయితే.. వీడియో గేమ్స్, రీల్స్, చాటింగ్‌కు సమయం కొండంత ఉంటోంది. అయితే పిల్లలకు స్మార్ట్‌ఫోన్స్ ఇవ్వడం స్వయంగా అనారోగ్యాన్ని తెచ్చిపెట్టినట్టేనని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పీడియాట్రిక్స్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం 12 ఏళ్లలోపు పిల్లలు స్మార్ట్‌ఫోన్ కలిగి ఉండటం వల్ల మానసిక అనారోగ్య సమస్యలు, ఊబకాయం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని తేలింది. అంతేకాదు.. ఇతరులతో పోలిస్తే స్మార్ట్‌ఫోన్స్ ఉన్న పిల్లల్లో నిరాశ, నిద్రలేమి వంటి ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయని వెల్లడైంది.

### ఎవరు విశ్లేషించారంటే..

యూఎస్‌లో 2018 నుంచి 2020 మధ్య కాలంలో అడాల్‌సెంట్ బ్రెయిన్ కాగ్నిటివ్ డెవలప్‌మెంట్ (ఏబీసీడీ) అధ్యయనంలో 10,588 మంది కౌమారదశ పిల్లలు పాలుపంచుకున్నారు. నేషనల్



ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ నిధులు సమకూర్చిన ఈ అధ్యయనం యూఎస్‌లో 'మెదడు అభివ ృద్ధి, పిల్లల ఆరోగ్యం'పై అతిపెద్ద దీరకాలిక అధ్యయనంగా నిలిచింది. చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆఫ్ ఫిలడెల్ఫియా, బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం, కొలంబియా విశ్వవిద్యాలయ పరిశోధకులు ఈ అధ్యయన సమాచారాన్ని విశ్లేషించారు. వారి కంటే మెరుగ్గా..: ఏబీసీడీ అధ్యయనంలో పాల్గొన్న వారిలో 63.6% మందికి స్మార్ట్‌ఫోన్స్ ఉన్నాయి. సగటున 11 ఏళ్లకే వారు ఈ ఉపకరణాన్ని దక్కించుకున్నారు. ఆ డేటా ఆధారంగా చిన్న పిల్లల వద్ద స్మార్ట్‌ఫోన్ ఉండటం వల్ల నిద్రలేమి, ఊబకాయం వంటి ప్రమాదాలు పెద్దవారి కంటే ఎక్కువగా ఉన్నాయని పరిశోధకులు నిర్ధారించారు. స్మార్ట్‌ఫోన్ కలిగి ఉన్నవారిలో తక్కువ వయసున్న పిల్లల్లో ఆరోగ్య ఫలితాలు మరింత దిగజారుతున్నాయని వెల్లడైంది. 12 సంవత్సరాల వయసులోపు స్మార్ట్‌ఫోన్ పొందిన పిల్లలను, స్మార్ట్‌ఫోన్ లేని పిల్లలను కూడా ఈ అధ్యయనం పోల్చింది. ఒక సంవత్సరం తరువాత స్మార్ట్‌ఫోన్‌లు లేనివారు వాటిని కలిగి ఉన్న వారి కంటే మెరుగైన మానసిక ఆరోగ్యాన్ని అనుభవిస్తున్నారని పరిశోధకులు కనుగొన్నారు. పిల్లల దగ్గర ట్యాబ్లెట్ పీసీలు లేదా ఐప్యాడ్స్ వంటి ఇతర పరికరాలు ఉండవచ్చని.. వాటి వినియోగం వల్ల కూడా ఫలితాలు ఇలాగే ఉంటాయని తెలిపారు. ఓ కన్నేసి ఉంచండి..: అయితే స్మార్ట్‌ఫోన్లు కౌమారదశలో ఉన్న అందరి ఆరోగ్యానికి హానికరమని తాము చెప్పడం లేదని పరిశోధకులు స్పష్టం చేశారు. సానుకూల, ప్రతికూల పరిణామాలను సమతౌల్యం చేస్తూ అధిక స్క్రీన్ వినియోగం వల్ల తలెత్తే అనారోగ్య సమస్యలను జాగ్రత్తగా పరిశీలించాలని వారు సూచిస్తున్నారు. పిల్లలకు ఫోన్ ఇచ్చే ముందు ఎంత సమయం వాడాలనే అంశాన్ని స్పష్టంగా వివరించాలన్నారు. బెడ్‌రూమ్‌లో, భోజనం, హోంవర్క్ సమయంలో ఎలా వాడాలో తెలియజేయాలని... ప్రైవసీ, కంటెంట్ సెట్టింగ్స్‌ను మార్చాలని సూచిస్తున్నారు. పిల్లలు వారి ఫోన్లలో ఏమి చేస్తున్నారో పర్యవేక్షించాలని... అనుచితమైన కంటెంట్‌కు వారు గురికాకుండా, స్మార్ట్‌ఫోన్లు నిద్రకు అంతరాయం కలిగించకుండా చూసుకోవాలని చెబుతున్నారు.

ప్రపంచవ్యాప్తంగా 12 ఏళ్లలోపు పిల్లల్లో 71%, 10 ఏళ్లలోపు చిన్నారుల్లో 42% మంది వద్ద సొంత స్మార్ట్‌ఫోన్ ఉంది.

ప్యూ రీసెర్చ్ ప్రకారం 2024లో 13-17 ఏళ్ల టీన్స్‌లో 95% మంది స్మార్ట్‌ఫోన్ కలిగి ఉన్నారు.

12 ఏళ్లలోపు వారిలో 42% మంది ప్రతిరోజూ సగటున 2-%4 గంటలు డిజిటల్ తెరల ముందు గడుపుతున్నారు.

**భారత్‌లో వయసుల వారీగా స్మార్ట్‌ఫోన్ కలిగి ఉన్నవారి శాతం..**

| వయసు | సొంత స్మార్ట్‌ఫోన్ |
|---|---|
| 8-9 | 30 |
| 12 | 70 |
| 10-14 | 83 |

**మొబైల్ స్క్రీన్ ముందు రోజూ వెచ్చిస్తున్న సమయం...**

| వయసు | గంటలు |
|---|---|
| 2-4 | 2-2.5 |
| 5-8 | 3, ఆపైన |
| 8-12 | సగటున 5 |

# వెనక్కి తగ్గిన 'సాథీ'!

ఉద్దేశాలు మంచివైనప్పుడు దాపరికాలు అవసరం లేదు. జనానికి మేలు చేయటమే ధ్యేయమైనప్పుడు చాటుమాటు చర్యలు సరికాదు. రెండేళ్ల క్రితం తీసుకొచ్చిన 'సంచార్ సాథీ' యాప్ మూణె?ల్లలో ఫోన్లలో ఉండితీరాలంటూ కేంద్రం మొబైల్ ఉత్పత్తిదారులకు మొన్న శుక్రవారం చడీచప్పుడూ లేకుండా ఇచ్చిన ఆదేశాలు తీవ్ర వివాదాస్పదం కావటం ఇందువల్లే. మీడియాలో, సామాజిక మాధ్యమాల్లో వెల్లువెత్తిన విమర్శలకు జడిసి ఆ ఆదేశాలను వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. ఇక్కడ ఉత్పత్తవుతున్న, దిగుమతవుతున్న ఫోన్లకు వర్తించటంతోపాటు ఇప్పటికే వినియోగదారుల దగ్గరున్న ఫోన్లకు సాఫ్ట్‌వేర్ ద్వారా ఈ యాప్‌ను చేరేయాలని టెలికమ్యూనికేషన్ల విభాగం మూడు రోజుల క్రితం మొబైల్ ఉత్పత్తిదారుల్ని ఆదేశించింది. తాజాగా అది తప్పనిసరి కాదంటూ ప్రకటించింది. పౌరుల శ్రేయస్సును ఆశించి, వారు మోసగాళ్ల బారిన పడకుండా చూసేందుకు ఇది రూపొందించామనీ, ఇందులో గూఢచర్యం లేదా ఫోన్ సంభాషణల పర్యవేక్షణ ఉద్దేశం లేనేలేవనీ కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా సంజాయిషీ ఇచ్చారు. దాదాపు కోటిన్నరమంది దీన్ని డౌన్‌లోడ్ చేసుకుని లబ్ధి పొందుతున్నారనీ, 41 లక్షల మోసపూరిత మొబైల్ నంబర్లను గుర్తించి నిరోధించామనీ, అపహరించిన దాదాపు 26 లక్షల మొబైల్ సెట్ల జాడ కనిపెట్టి 7 లక్షల సెట్లను వాటి యజమానులకు అందించామనీ సింధియా చెబుతున్నారు. ఈ గణాంకాలతో విభేదించాల్సిన అవసరం లేదు. కానీ యాప్ ద్వారా ప్రయోజనాలు వెల్లువెత్తుతుంటే ఆ మాటే చెప్పి, మరింతమందిని ప్రోత్స హించవచ్చు. తదుపరి చర్యలు అవసరమనుకుంటే వెల్లడించవచ్చు. ఇదేం లేకుండా రహస్య చర్య ఆంతర్యమేమిటి? దాదాపు నలభయ్యేళ్ల క్రితం అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ 'పోస్టల్ బిల్లు' తీసుకొచ్చి నప్పుడు జరిగిందేమిటో పాలకులు గ్రహించివుంటే వ్యక్తిగత గోప్యతను పౌరులు ఎంత ప్రాణప్రదంగా పరిగణిస్తారో అర్థమై ఉండేది. కనీవినీ ఎరుగని స్థాయిలో 400 స్థానాలకు పైగా కైవసం చేసుకుని, తిరుగులేదనుకున్నవేళ పౌరులకు తెలియకుండా వారి ఉత్తరా లను చదివేందుకుద్దేశించిన బిల్లు తీసుకొచ్చి ఆయన అభాసుపాలయ్యారు. జస్టిస్ పుట్టస్వామి కేసులో 2017లో సుప్రీంకోర్టు వ్యక్తిగత గోప్యతను ప్రాథమిక హక్కుల్లో చేర్చింది. జాతీయ భద్రత లేదా సముచిత ప్రజాప్రయోజనం ఉన్నదని




ప్రభుత్వం భావిస్తే గోప్యత నియంత్రణకు తగిన చట్టం తీసుకురావొచ్చని స్పష్టం చేసింది. అప్పుడు ప్రజల్లో, పార్లమెంటులో విస్త ృత చర్చ జరుగుతుంది. ఇవేమీ లేకుండా ఒక నోటీసు ద్వారా పనికానిచ్చేద్దామనుకోవటం ప్రజాస్వామ్యంలో చెల్లుబాటవుతుందా? అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చినా మన దగ్గర డిజిటల్ వినియోగం బాగా పెరిగింది. క్రయవిక్రయాలు, చెల్లింపులు, వసూళ్లు, ఆన్‌లైన్ నమోదులు ముమ్మర మయ్యాయి. వాటితోపాటే సైబర్ నేరాలు ఎక్కువయ్యాయి. డిజిటల్ అరెస్టు పేరుతో మోసగాళ్లు కోట్లు కాజేస్తున్నారు. ఆ నేరగాళ్లను పట్టుకోవటానికీ, పోగొట్టుకున్న ఫోన్లు పొందేందుకూ 'సంచార్ సాథీ' తోడ్పడటం నిజమే కావొచ్చు. కానీ గుప్పెడుమంది నేరగాళ్లను పట్టుకోవడానికి కోట్లాదిమందిని నిఘా నీడలోకి తెస్తామనటం ఏం తర్కం? ఉత్పత్తిదారులకు తప్పనిసరంటూ ఆదేశాలిచ్చి, ఇష్టపడకపోతే వినియోగదారులు తొలగించుకోవచ్చని చెప్పడంలో మర్మమేమిటి? వ్యక్తిగత గోప్యత విషయంలో పౌరులకు ఎంత పట్టింపు ఉంటుందో నిత్యజీవితంలో చూస్తుంటాం. తల్లిదండ్రులు తమ ఫోన్లు గమనిస్తున్నారంటే పిల్లలకు కోపం. ప్రాణ స్నేహితుడైనా చాటుగా ఫోన్ చూస్తే సహించరు. భార్యాభర్తలే ఒకరి ఫోన్లు మరొకరు చూశారని తెలిస్తే దుమ్మెత్తిపోసుకుంటారు. అలాంటిది ప్రభుత్వ నిఘాకు అవకాశమిచ్చే యాప్‌ను జనం అంగీకరించగలరా? కాల్స్ వినేందుకూ, ఎస్సెమ్మెస్‌లు, ఫోన్ నంబర్లు, ఫొటోలు వగైరాలన్నిటినీ చూసేందుకూ... ఆఖరికి మనకు తెలియకుండా కెమెరా వినియోగానికి కూడా ఈ యాప్ అవకాశమిస్తుందన్నది నిపుణుల మాట. బహుశా '1984' రచయిత జార్జి ఆర్వెల్ కూడా ఇంత చేటు నిఘా ఊహించలేదు. ఏదేమైనా ప్రభుత్వం వెనక్కి తగ్గింది. అది వివేకవంతమైన చర్య.

లోకల్ గైడ్ తెలంగాణ

సంపాదకీయం


# పదునైన వ్యూహంతో...

## (విశ్లేషణ)

ప్రతీకారం దిశగా ఒక్కో అడుగే పడుతోంది. పహల్గాం సమీపంలో వారం రోజుల క్రితం 26 మంది పర్యాటకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదుల వేటకు రంగం సిద్ధమవుతోంది. దాడి ఎప్పుడు ఎక్కడ ఏ విధంగా జరగాలో నిర్ణయం తీసుకునే స్వేచ్ఛను త్రివిధ దళాధిపతులకు ఇస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మంగళవారం తీసుకున్న నిర్ణయం అసాధారణమైనది. దాంతోపాటు జాతీయ భద్రతా సలహా బోర్డు(ఎన్ఎస్ఏబీ)ను బుధవారం పునర్వ్యవస్థీకరించటం కూడా కీలక పరిణామం. 'రా' మాజీ చీఫ్ అలోక్ జోషి సారథ్యంలో ఏర్పాటైన ఈ బోర్డు జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్‌కు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందజేస్తుందంటు న్నారు. పదునైన వ్యూహం, పక్కా ప్రణాళిక, మెరికల్లాంటి దళాలను కీలక ప్రాంతాల్లో మోహరించటం వగైరాలన్నీ ఇలాంటి సమయాల్లో అత్యంత అవసరం. ఇప్పటికే పహల్గాం మారణకాండను తక్కువ చేసి చూపటానికి పాకిస్తాన్ చేయాల్సిందంతా చేస్తోంది. దాదాపు 45 యేళ్లుగా దాని వ్యూహం ఇదే.ఒకపక్క ఎల్ఓసీలో వరసగా కాల్పుల విరమణను ఉల్లంఘిస్తూ, సరిహద్దుల్లో నిఘా రాడార్లు, యుద్ధ సామగ్రి తరలిస్తూ మరోపక్క అమెరికా తదితర దేశాలముందు తన అమాయ కత్వాన్ని చాటుకోవటానికి ప్రయత్నిస్తోంది. మారణకాండ గురించి 'నమ్మదగ్గ సమాచారం' ఇస్తే చర్యలు తీసుకుంటామని చెప్పటం ఇప్పటి షెహబాజ్ సర్కార్‌కి మాత్రమే కాదు... కుట్రపూరితంగానో, ఎన్నికల మాటున సైన్యం ప్రాపకంతోనో అధికారాన్ని చేజిక్కించుకుంటూ వస్తున్న పాక్ అధినేతలందరికీ అలవాటైన విద్య. దీనికి ఎక్కడో అక్కడ అడ్డుకట్ట పడటం తప్పనిసరి. అందుకే ప్రభుత్వ తాజా నిర్ణయం అన్నివిధాలా ఆహ్వానించదగ్గది.మన సహనాన్ని చేతగానితనంగా, మన సుహృద్భావాన్ని అశక్తతగా భావించటం పాకిస్తాన్‌కు అలవాటైంది. మొన్న జరిగిన మారణకాండ అనంతరం దేశవ్యాప్తంగా ప్రజలందరూ ప్రతీకారేచ్ఛతో రగులుతున్నారు. కేవలం దాన్ని సంతృప్తిపరచటమే అంతిమ లక్ష్యం కారాదు. తాజా దాడిలో పాకి స్తాన్ సైన్యంలో పారా కమాండోగా పనిచేసిన హాషిం మూసా అనే ఉగ్రవాది పాల్గొనటాన్నిబట్టి చూస్తే ఐఎస్ఐ పాత్రవుందని అర్థమవుతోంది. ఇలాంటివి నివారించాలంటే సరిహద్దుల్లో పటిష్టమైన నిఘావుండాలి. దాంతోపాటు వేర్వేరు సమయాల్లో జరిగిన దాడుల స్వభావాన్ని అధ్యయనం చేయాలి.నిరుడు అక్టోబర్‌లో మధ్య కశ్మీర్‌లో ఏడుగురు కార్మికులను పొట్టనబెట్టుకున్నది మొదలు మొన్నటి పహల్గాం మారణకాండ వరకూ జరిగిన నాలుగు ఉదంతాల్లో కీలకపాత్ర పోషించింది మూసాయే అంటున్నారు. అదే నిజమైతే మన నిఘా వ్యవస్థ సక్రమంగా లేదని భావించాలి. మొన్న విపక్షాలతో జరిగిన సమావేశంలో కూడా కేంద్ర ప్రభుత్వం నిఘా వైఫల్యం ఉన్నదని అంగీకరించింది. కనుక పాకిస్తాన్ ప్రాపకంతో చెలరేగుతున్న ఉగ్రవాదులను గురిచూసి కొట్టటానికి తగిన చర్యలు తీసుకుంటున్నట్టే మన నిఘా వ్యవస్థను కూడా మరింత పటిష్టం చేయాలి.జవాబుదారీ తనాన్ని నిర్ధారించాలి. ఉగ్రవాదులు మన లోటుపాట్లేమున్నాయో చూసుకునే దాడులకు దిగుతారు. ఆ పని మన నిఘా వర్గాలు చేయగలిగితే ఉగ్రవాదుల్ని నిరోధించటంతోపాటు వారిని చాకచక్యంగా పట్టి బంధించటానికి కూడా వీలవుతుంది. అప్రమత్తత లోపించటంవల్ల నిరాయుధ పౌరుల ప్రాణాలు మాత్రమేకాదు... స్థానికుల జీవిక కూడా దెబ్బతింటుంది. తాజాగా ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో కశ్మీర్‌లోని 50కి పైగా పర్యాటక స్థలాలను మూసివేసినట్టు అధికారులు ప్రకటిస్తున్నారు. అంటే కొన్ని వేల కుటుంబాల ఉపాధి దెబ్బతింటుంది. మున్ముందు తెరిచినా అటువైపు వెళ్లేందుకు పర్యాటకులు జంకుతారు గనుక ఆ రంగం కోలుకోవటానికి చాలా సమయం పడుతుంది.అన్నిటికన్నా మన నేతలు మాటలూ, చేతలూ అదుపులో పెట్టుకోవటం ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసరం. రెండు పక్షాలు పరస్పరం తలపడుతున్నప్పుడు ఎవరి బలం ఎక్కువన్న దాన్నిబట్టి ఫలితం ఆధారపడి వుండదు. ఎవరు కలిసికట్టుగా ఉన్నారో, ఎవరు మెరుగైన వ్యూహం పన్ను తున్నారో, ఎవరి ఎత్తుగడలు సరైనవో వారినే విజయం వరిస్తుంది. జరిగిన భద్రతాలోపాలకు బాధ్యులెవరో నిర్ణయించాలని అనటం, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరటం వరకూ ఎవరికీ అభ్యంతరం ఉండదు. నిర్మాణాత్మకమైన విమర్శలూ ఆహ్వానించదగ్గవే. కానీ ప్రధాని చిత్రాన్ని ఒక పార్టీ తప్పుడుగా చిత్రిస్తే, మరొకరు దానికి జవాబుగా విపక్షనేత వెన్నుపోటుకు సిద్ధంగా వున్నట్టు మరో చిత్రాన్ని సామాజిక మాధ్యమాల్లో పెట్టారు. ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాంగ్రెస్ నేతల్ని పాకిస్తాన్ పొమ్మంటూ ఉచిత సలహా ఇచ్చారు. 26 మంది అమాయకుల ఉసురు తీసిన ఉగ్రవాదులను ఏరిపారేయటానికి ఏం చేయాలన్న అంశంలో మన భద్రతా వ్యవస్థ తలమునకలై వుంది. ఈ పరిస్థితుల్లో ఐక్యతను చాటి ఆదర్శంగా వుండాల్సిన నాయకులు దిగజారుడు పోస్టులతో అధ్వాన్నంగా ప్రవర్తిస్తున్నారు.ఇదంతా దేశభక్తి అనే భ్రమలో వీరు కాలక్షేపం చేస్తున్నారు. వీరిని చూసి అనుచరగణాలు మరింత రెచ్చిపోతున్నాయి. మతం పేరిట, ప్రాంతం పేరిట విద్వేషాలు రెచ్చగొడుతున్నాయి. ఫలితంగా వేర్వేరు ప్రాంతాల్లోని కశ్మీరీ చిరువ్యాపారుల పైనా, విద్యార్థుల పైనా దాడులు జరుగుతున్నాయి. ఇదంతా మనపై మనమే యుద్ధం చేసుకోవటం. శత్రువుపై సమష్టిగా పోరాడాల్సిన సమయంలో బాధ్యత మరిచి అంతర్గత కలహాలకు దారితీసేలా ప్రవర్తించటం, పైస్థాయి నేతల ప్రాపకానికి వెంపర్లాడటం అత్యంత హీనం. పాపం. సక్రమంగా మాట్లాడటంరాని నేతలు కొన్నాళ్లయినా నోరుమూసుకోవటం ఉత్తమం.

# సైబర్‌కాండ్రియా.. నెట్ వైద్యం

**వైద్యుడు వద్దు, నెట్టే ముద్దు**
**సమస్య గోరంత, నెట్ చూపేది కొండంత**
**ఆన్‌లైన్‌లో వెతకడం, ఆందోళన పడటం**
**పిల్లలూ, యువతలోనే ఎక్కువ**
**విజ్ఞత, విజ్ఞానమే ప్రధానం**



అన్నింటినీ గూగుల్‌లో వెతకడం అలవాటైపోయిన చాలామంది.. అనారోగ్య సమస్యలకు వైద్యం, మందులను కూడా నెట్‌లోనే వెతికేస్తున్నారు. అంతటితో ఆగకుండా.. దాని గురించి లోతుగా చదివి, తమకు ఏదో పెద్ద జబ్బే వచ్చిందని తెగ ఆందోళన పడిపోతున్నారు. వెతికింది జబ్బో కాదో తెలీదు గానీ.. ఇలా అనవసరంగా వెతకడం మాత్రం పెద్ద జబ్బే. దీనిపేరు సైబర్‌కాండ్రియా లేదా కంప్యూకాండ్రియా. ఇదో విచిత్రమైన వ్యాధి. పిల్లలు, యువతలో ఇప్పుడిది ఎక్కువైపోయింది. పత్రికలూ లేదా మేగజైన్లలోనూ ఆరోగ్య సమాచారాన్ని చదువుతూ ఆందోళన చెందడాన్ని 'హైపోకాండ్రియా'గా చెబితే.. ఇప్పుడు ఇలా ఇంటర్‌నెట్‌లో చదువుతూ ఆందోళన చెందడాన్ని 'సైబర్' కాండ్రియాగా పేర్కొంటున్నారు. ఈ సమస్య ఉన్నవారు.. తమ ఆరోగ్య సమస్యల గురించి సమాచారాన్ని ఆన్‌లైన్‌లో వెతికి.. బాగా లోతుగా చదివి, తమకు ఏదో పెద్ద జబ్బే వచ్చిందని భ్రమ పడుతుంటారు. ఉదాహరణకు ఓ వ్యక్తికి మామూలుగా తలనొప్పి వచ్చిందనుకోండి. ఆన్‌లైన్‌లో వెతికేటప్పుడు దొరికిన సమాచారంలో దాన్ని 'బ్రెయిన్ ట్యూమర్' తాలూకు ఓ మ్యానిఫెస్టేషన్‌గా చదివాక.. తనకూ బ్రెయిన్ ట్యూమర్ లేదా బ్రెయిన్ క్యాన్సర్ ఉందేమోని అనవసరంగా అపోహపడటం, ఆ భయాలతో ఆందోళనపడటం చేస్తుంటారు. ఇలా తమకున్న గోరంత సమస్యను కొండంత చేసుకుంటారు. వైద్యపరిశోధకులైన డాక్టర్ రయెన్ వైట్, డాక్టర్ ఎరిక్ హార్విట్జ్ 2009లో నిర్వహించిన ఓ అధ్యయనంలో.. ఇలా వెతికేవారు కేవలం మామూలు లక్షణాలకే పరిమితం కాకుండా.. అరుదైన, తీవ్రమైన వ్యాధుల తాలూకు పేజీలనూ ఎక్కువగా క్లిక్ చేసినట్టు తేలింది. వీరిలో స్వల్ప లక్షణాలున్నా పెద్ద వ్యాధి ఉందేమో అని ఆందోళన చెందడం సర్వసాధారణమైందని ఆ అధ్యయనవేత్తలు వెల్లడించారు. సెర్చ్ ఇంజిన్ ల లాగ్స్‌ను ఉపయోగించి, 515 మందిపై వీరు ఈ సర్వే నిర్వహించారు.

### పెద్దలూ అతీతులు కారు...

సైబర్ కాండ్రియాకు పెద్దలూ అతీతులు కాదు. ఉదాహరణకు ఓ కొత్త బ్రాండ్ వాషింగ్ పౌడర్ వాడాక ఒంటి మీద అలర్జీ వచ్చినప్పుడు ఇంటర్నెట్‌లో వెదుకుతారు. ఆ లక్షణాలను బట్టి అది లూపస్ లేదా లైమ్ వ్యాధి అని చెబితే దాని గురించి మరింత భయపడతారు. అవసరం లేని పరీక్షలు చేయించడంతో పాటు అవసరం లేని మందులూ వాడతారు. ఇది వారి మానసిక, శారీరక ఆరోగ్యం, వ్యాధి నిరోధక శక్తి మీదా దుష్ప్రభావం చూపవచ్చు. ఆరోగ్య భయం ఎక్కువగా ఉన్నవారు ఇంటర్నెట్‌లో ఆరోగ్య సమాచారం కోసం మరింత ఎక్కువ వెతుకుతారు. ఆ తర్వాత అది వారిలో మరింత ఆందోళనకు దారితీస్తుంది. ఇలా ఇదొక విష వలయంలా కొనసాగుతూ ఉంటుంది.

### కొంత మంచి సమాచారమూ..

ఇంటర్‌నెట్‌లో దొరికే ప్రతి విషయమూ చెడ్డది కాదు. మయో క్లినిక్, కిడ్స్ హెల్త్, నేషనల్ ఇన్స్ స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ (ఎన్ఐహెచ్) వంటి వెబ్‌సైట్లు అందరికీ అర్థమయ్యే రీతిలో నమ్మదగిన ఆరోగ్య సమాచారాన్ని అందిస్తున్నాయి. అవి మంచి వెబ్‌సైట్లే అయినా అందులోని విషయాన్ని చదివి తప్పుగా అర్థం చేసుకుంటే అదీ ప్రమాదమే. అందుకే ప్రతి అనారోగ్య సమస్య గురించీ ఆన్ లైన్లో ఎక్కువసేపు వెతకడం తగ్గించాలి. అది త్వరగా తగ్గకపోతే ముందుగా తమ పెద్దవారికి చెప్పడం లేదా మంచి డాక్టర్ని సంప్రదించాలి. సైబర్‌కాండ్రియా.. ఇప్పుడు కొత్త జనరేషన్‌లో కనిపిస్తున్న సమస్య. చేతిలో ఉన్న స్మార్ట్‌ఫోన్‌తో మనకు ఎంతైనా సమాచారం అందుబాటులో ఉండవచ్చు. కానీ దాన్ని విజ్ఞతతో ఉపయోగించుకోవడం తెలియనప్పుడు ఎదురయ్యే సమస్య ఇది. ఆ విజ్ఞత నేర్పడం తల్లిదండ్రుల బాధ్యత అని గుర్తెరగాలి.

### వైద్యులపైనా నమ్మకం పోవచ్చు!

సైబర్ కాండ్రియా వల్ల జరిగే మరో ప్రధాన నష్టం ఏంటంటే.. ఇలా ఇంటర్‌నెట్‌లో వెదకడమన్నది వైద్యులపై ఉన్న నమ్మకాన్ని కూడా దెబ్బతీయవచ్చు. ఆన్ లైన్ లో చదివిన దానికి డాక్టర్ చెప్పిన అంశాలు భిన్నంగా ఉంటే, వైద్యుని మాటనూ నమ్మకపోవచ్చు, డాక్టర్‌ను అనుమానించవచ్చు. కొంతమంది డాక్టర్ దగ్గరకు వెళ్లకుండానే "నేనే నిర్ధారణ (సెల్ఫ్ డయాగ్నోసిస్) చేసుకున్నా" అనేలా ప్రవర్తిస్తుంటారు. ఇది మరింత ప్రమాదకరం. దీనివల్ల ఏమాత్రం ముప్పు కలిగించని ఓ చిన్న సమస్యను పెద్దదిగా భావించడం, పెద్ద సమస్యను చిన్నదిగా భావించడం జరగవచ్చు. నిజానికి ఓ వ్యక్తి తాలూకు పూర్తి వైద్య చరిత్ర (మెడికల్ హిస్టరీ) ఇంటర్‌నెట్‌కు తెలియదు. అలా అది చిన్న జలుబు నుండి క్యాన్సర్ వరకు అన్నింటికీ.. అందరికీ ఒకే రకమైన పరిష్కారాలు చూపిస్తుంది.

### పిల్లలు, యువతలోనే ఎక్కువ


సైబర్‌కాండ్రియా సమస్యకు లోనవుతున్న వారిలో ముఖ్యంగా టీనేజ్ పిల్లలతో పాటు కౌమార యువత (అడాలసెంట్ యూత్) ఎక్కువగా ఉంటున్నారు. తమ సమస్యను బయటకు చెప్పుకోలేనప్పుడు వారు ఇంటర్‌నెట్‌నే ఆశ్రయిస్తున్నారు. పైగా తమకు ఉండే ఉత్సుకతకు తోడుగా ఆ వయసు పిల్లల్లో సహజంగా టెక్నాలజీ వాడకంలో ఉన్న నైపుణ్యాలు వారిని ఇంటర్‌నెట్ వైపునకు మళ్లేలా చేస్తున్నాయి. అయితే అక్కడ లభ్యమయ్యే సమాచారాన్ని ఏమేరకు తీసుకోవాలన్న విజ్ఞతగానీ, విజ్ఞానంగానీ ఆ వయసులో ఉండకపోవడమే వారిని అపార్థాలూ, అపోహల వైపునకు నెడుతోంది. ఉదాహరణకు, స్కూల్ ముగిసేసరికి తాను అలసిపోతుండటాన్ని ప్రస్తావిస్తూ ఓ బాలిక.. అదే విషయాన్ని గూగుల్‌ను అడిగింది. నిజానికి అది మామూలు అలసట మాత్రమే. కానీ గూగుల్ తన సమాచారంలో "ల్యూకేమియా లేదా గుండె సమస్యల వల్ల ఇలా జరగవచ్చు" అనే సమాధానం ఇచ్చింది. దాంతో ఆమె చాలా ఆందోళనకు లోనైంది. నిజానికి ఆమె అలసటకు మరెన్నో మామూలు కారణాలు ఉండవచ్చు. ఉదాహరణకు తగిన నిద్ర లేకపోవడం లేదా మొబైల్ ఎక్కువ సేపు చూడటం వంటివి. కానీ గూగుల్ సమాధానంతో ఆమెలో కొత్తగా గుండె వేగంగా కొట్టుకోవడం, నిద్రలేమి వంటి ఇతర లక్షణాలు కనిపించవచ్చు. వాటి గురించి మళ్లీ వెదికినప్పుడు దొరికే సమాధానాలు ఆ చిన్నారి లేత మెదడును మరింత గందరగోళానికి గురిచేసే ప్రమాదం ఉంది.

### మిడిమిడి జ్ఞానంతో వీడియోలు

ఇటీవలి కాలంలో ఆరోగ్య సమాచారాలకు మంచి వ్యూవర్‌షిప్ ఉండటంతో వీడియోలు, రీల్స్ తయారు చేసే కొందరు రేటింగ్ కోసం తమ మిడిమిడి జ్ఞానంతో ఆందోళన పెంచే అభూత కల్పనలనూ వైరల్ చేస్తుండటంతో 'సైబర్‌కాండ్రియా'కు లోనయ్యేవారి సంఖ్య పెరుగుతోంది.

# ఐఫోన్ భారత్‌లో తయారీ.. అమెరికాలో అమ్మాలి

**మెజార్టీ ఫోన్ల తయారీ ఇక మన దేశంలోనే**
**వెల్లడించిన యాపిల్ సీఈఓ టిమ్ కుక్**
**2026 నాటికి అగ్ర రాజ్యానికి 6 కోట్ల యూనిట్లు**
**భారత్‌లో ఐఫోన్ల తయారీ సామర్థ్యం పెంపు**
**చైనాపై ఆధారపడడం తగ్గించేందుకే నిర్ణయం**
**టాటా కొత్త ప్లాంటులో ప్రారంభమైన ఉత్పత్తి**
**కొద్ది రోజుల్లో ఫాక్స్‌కాన్ నూతన ప్లాంటులోనూ**



ఈ ఏడాది జూన్ త్రైమాసికంలో అమెరికాలో విక్రయించే మెజార్టీ ఐఫోన్లు భారత్‌లో తయారైనవే ఉంటాయని యాపిల్ సీఈఓ టిమ్ కుక్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అమెరికాలో అమ్మేవి కాకుండా ఇతర దేశాల్లో విక్రయించే ఉత్పత్తులు మాత్రమే అత్యధికంగా చైనాలో తయారవుతాయని స్పష్టం చేశారు. టిమ్ కుక్ నిర్ణయం వెనక కారణాలేంటి? భారీ టారిఫ్‌ల కారణంగా యాపిల్ కంపెనీ నెమ్మదిగా చైనాతో తెగతెంపులు చేసుకుంటోందా? ఈ నిర్ణయంతో మనదేశానికి లాభమేంటి?

### దిద్దుబాటలో కంపెనీ..

ప్రపంచవ్యాప్తంగా ఐఫోన్ల ఉత్పత్తిలో చైనా వాటా ఏకంగా 75% పైగా ఉంది. ఈ అంశమే ఇప్పుడు యాపిల్‌కు కష్టాలను తెచ్చిపెట్టింది. యూఎస్-చైనా వాణిజ్య యుద్ధం తారాస్థాయికి చేరడమే ఇందుకు కారణం. చైనా నుంచి యూఎస్‌కు దిగుమతయ్యే వస్తువులపై ట్రంప్ సర్కార్ భారీగా 145% సుంకాలు విధించడం.. ఆ తరువాత ప్రతీకార సుంకాల నుంచి స్మార్ట్‌ఫోన్స్‌ను మినహాయించడంతో వీటిపై టారిఫ్ కాస్త 20%కి వచ్చి చేరింది. టారిఫ్‌ల విషయంలో ప్రస్తుతానికి ఉపశమనం ఉన్నా.. తయారీపై సింహభాగం ఒక దేశంపై ఆధారపడడం ఏమాత్రం శ్రేయస్కరం కాదన్న వాస్తవం యాపిల్‌కు అర్థం అయినట్టుంది. అందుకే చైనాలో తయారీ తగ్గించి భారత్‌పై ఫోకస్ చేసింది. యూఎస్ మార్కెట్‌కు పూర్తిగా భారత్ నుంచే ఐఫోన్లను సరఫరా చేయాలని నిర్ణయించింది. జనవరి-మార్చి కాలంలో రూ.48,000 కోట్ల విలువైన మేడిన్‌ఇండియా ఐఫోన్స్ యూఎస్‌కు ఎగుమతి అయ్యాయి. అంత క్రితం ఏడాది ఇదే కాలంలో ఎగుమతైన ఫోన్ల విలువ రూ.28,500 కోట్లు. మొత్తం ఐఫోన్స్ తయారీలో గత ఏడాది భారత్ వాటా 20% ఉంది. 2025లో ఇది 25-30 శాతానికి చేరే అవకాశం ఉంది.

### రెండు కొత్త ప్లాంట్లు..

యూఎస్ మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకుని చైనాకు ప్రత్యామ్నాయ తయారీ స్థావరంగా భారత్‌ను తీర్చిదిద్దే పనిలో యాపిల్ నిమగ్నమైంది. ఈ నిర్ణయం భారత్‌కు లాభించే విషయమే. ఈ క్రమంలో యాపిల్ ఉత్పత్తులను తయారు చేస్తున్న భాగస్వామ్య కంపెనీలూ తమ సామర్థ్యాన్ని విస్తరిస్తున్నాయి. తమిళనాడులోని హోసూర్ వద్ద ఉన్న టాటా ఎలక్ట్రానిక్స్ కొత్త ప్లాంట్‌లో ఐఫోన్ల తయారీ ఇటీవలే ప్రారంభం అయింది. కర్ణాటకలోని బెంగళూరు వద్ద రూ.22,139 కోట్లతో ఫాక్స్‌కాన్‌నిర్మిస్తున్న కేంద్రంలో కొద్ది రోజుల్లో తొలి దశ ఉత్పత్తి మొదలు కానుంది.

### ఐఫోన్స్ ముచ్చట్లు..

2024లో ప్రపంచవ్యాప్తంగా 23.2 కోట్ల ఐఫోన్ల అమ్మకాలు 2024లో దేశంలో ఐఫోన్ల విక్రయాల్లో 35% వృద్ధి. 1.2 కోట్ల ఐఫోన్ల అమ్మకాలు. భారత స్మార్ట్‌ఫోన్ల మార్కెట్లో అమ్మకాల విలువ పరంగా అగ్రస్థానంలో ఐఫోన్. 2024-25లో భారత్ నుంచి రూ.1,50,000 కోట్ల విలువైన ఐఫోన్లు ఎగుమతి. 2023-24లో ఇది రూ.85,000 కోట్లు. గత ఆర్థిక సంవత్సరంలో దేశంలో 4.3 కోట్ల యూనిట్ల యాపిల్ ఫోన్లు తయారయ్యాయి.

### వాటా రెండింతలకు..

దేశంలో 2017 నుంచి ఐఫోన్ల అసెంబ్లింగ్ మొదలైంది. 2026 చివరినాటికి భారత్‌లో ఏటా 7-8 కోట్ల ఐఫోన్లు ఉత్పత్తి కానున్నాయని నివేదికలు చెబుతున్నాయి. అలాగే ఒక్క యూఎస్ కోసమే 6 కోట్ల యూనిట్లను భారత్ నుంచి దిగుమతి చేసుకోవాలని కంపెనీ నిర్ణయించినట్లు సమాచారం. గత ఆర్థిక సంవత్సరంలో దేశంలో 4.3 కోట్ల యాపిల్ ఫోన్లు తయారయ్యాయి. వీటి విలువ రూ.1,87,000 కోట్లు. ఇందులో 80% ఎగుమతులు. ప్రపంచవ్యాప్తంగా ఐఫోన్ల తయారీలో భారత్ వాటా 18 నెలల్లో రెండింతలకు చేరుతుందన్న అంచనాలు ఉన్నాయి. కాగా, ఐఫోన్స్‌ను తయారు చేయడానికి చైనా నుండి కీలక యంత్రాలను దిగుమతి చేసుకోవడానికి అనుమతిలో పెరుగుతున్న జాప్యం ఐఫోన్ 17 విడుదలను మాత్రమే కాకుండా.. దేశం నుండి ఫోన్ల ఉత్పత్తిని రెట్టింపు చేయాలనే కంపెనీ ప్రణాళికను కూడా ప్రభావితం చేసే అవకాశం ఉంది.

### యాప్ స్టోర్ సైతం..

ఎలక్ట్రానిక్స్ తయారీలో ప్రపంచంలో అతిపెద్దదైన యాపిల్ కంపెనీకి భారత్‌లో ఐఓఎస్ యాప్ వ్యవస్థ 2024లో రూ.44,447 కోట్ల ఆదాయం సమకూర్చింది. యాపిల్‌కు గత ఏడాది అన్ని విభాగాల్లో కలిపి భారత్ సుమారు రూ.2.3 లక్షల కోట్ల ఆదాయాన్ని అందించినట్టు తెలుస్తోంది. భారత్‌లో డెవలపర్లకు అద్భుత అవకాశాలు ఉన్నాయని యాపిల్ సీఈవో టిమ్ కుక్ గతంలో అన్నారు. ప్రతి వారం సగటున 2.2 కోట్ల మంది ఇండియా యాప్ స్టోర్‌ను వినియోగిస్తున్నారు. 2024లో యాప్ డౌన్‌లోడ్స్ 110 కోట్లకుపైమాటే.

# తెగుతున్న బంధాలు



మెదడు పనిచేసే స్థాయి పెరుగుతోంది. హృదయం స్పందించే స్థాయి తరుగుతోంది. సౌకర్యాలు పెరుగుతున్నాయి. సాంగత్యాలు తగ్గుతున్నాయి. కొత్త కొత్త వస్తువుల ఆవిష్కరణ. మనస్సు విప్పుకోవటం తిరస్కరణ. ఆధునికత ఆకాశన్నంటుతోంటే, అనుబంధాలు అడుగంటి పోతున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలు.. అనారోగ్యాల దేహాలు. ఆస్తుల విలువలు పెరిగాయి. సంబంధాల మధ్య విలువలు తరిగాయి. వీటికి కారణాలను రెండు వందలయేండ్ల క్రితమే జన్మించిన మహామేధావి మార్క్స్ వివరించాడు. మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలేనని. ప్రతి చోటా అది సత్యమని రుజువవుతూనే ఉంది. కానీ ఆ రకమైన సంబంధాల నుండి బయటపడే ప్రయత్నం, తపన సరిగా జరగడమే లేదు. ఇంకా అనేక భ్రమలలో కొనసాగడమే దీనికి కారణం. ఆపదో, విపత్తో, దుర్మార్గమో జరిగినప్పుడు మాత్రమే ఏమిటీ దారుణమని విస్మయపడతాం. తర్వాత మరచిపోతాం. కానీ ఎలాంటి అమానవీయ సంబంధాలలోకి మనం నెట్టబడుతున్నామో ఆలోచించం. ఇదిగో ఈ చిన్న సంఘటన. మన పిల్లలలో ఎలాంటి భావనలు పాదుకొల్పుతున్నామో అవగాహన చేయిస్తుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలో ఓ ప్రభుత్వ పాఠశాలలో నాలుగో తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా ఆంగ్ల ప్రశ్నాపత్రంలో 'అమ్మకు నచ్చేవి.. నచ్చని వాటి గురించి రాయమని ఒక ప్రశ్న ఇచ్చారు. దానికి ఆ విద్యార్థిని 'అమ్మకు నచ్చనిది - నాయనమ్మ, తాతయ్య' అని రాయడం జరిగింది. ఎంత స్పష్టంగా ఆ చిన్నారి రాసింది! వృద్ధాప్యంలో తల్లిదండ్రులు, అత్తమామలు ఎంతో భారంగా మారారని, వారి పట్ల ప్రేమ ఎలా ఉన్నదో ఆ విద్యార్థిని ద్వారా అర్థమవుతుంది. మానవ సంబంధాల్లో వచ్చిన మార్పు తెలిపేందుకు ఈ ఒక్క సమాధానం చాలదూ! ఎప్పటి నుంచో మానవ సంబంధాలలో మార్పు వచ్చినప్పటికీ, వ్యక్తం చేయటం, అంత దుర్మార్గంగా ఆచరించడటం తప్పనే భావన ఒకటి ఉండేది. ఇప్పుడలాంటిదేమీ లేదు. కనిపెంచిన తల్లిదండ్రులను సైతం, చూడలేక గెంటివేయటం, చంపివేయడమూ మనం చూస్తున్నాం. జీవితాంతమూ కలిసి ఉంటామని ప్రమాణాలు చేసిన వివాహ సంబంధాలూ తెంచేసుకోటమే కాదు, చంపేసుకోవటమూ చాలా తేలిక వ్యవహారంగా మారిపోయింది. భార్యలను చంపుతున్న భర్తలు, భర్తలనుచంపుతున్న భార్యలు. ఈ మధ్య నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓ వివాహిత థ్రిల్లర్ సినిమాను తలపించేలా భర్తను ప్రియుడి చేత చంపించి ఆ తర్వాత భర్తపై రసాయనికదాడి జరిగిందని తానే ఫిర్యాదుచేసింది. మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలో ఓ మహిళ తన ప్రియుడితో కలసి భర్తను హత్య చేయించింది. చిత్తూరు జిల్లా పుత్తూరులో కిరాయి హంతకులతో ఓ వైద్యుడు భార్యను హత్య చేయించాడు. భార్యను చంపడానికి సుపారీ ఇస్తాడొకడు. మత్తు మందిచ్చి గొంతు నులుముతాడొకడు. భర్తను చంపడానికి ప్రియుడితో పథకం వేస్తుందొకరు. ఇలా రోజురోజుకు ఈ మానవ సంబంధాల విధ్వంస చిత్రాలు మన కళ్లెదుట కనిపిస్తూనే ఉన్నాయి. మానవ విలువలు, సామాజిక కట్టుబాట్ల కంటే, శారీరక సుఖాలకు సౌకర్యాలకు ప్రాధాన్యం పెరిగింది. విలాసవంతమైన జీవనం, డబ్బు, ఖరీదైన వస్తువులపట్ల మోజు, అధికారం, ఇతర ప్రయోజనాలే ప్రధానమైపోయాయి. దానికి తోడు సినిమాలు, సీరియళ్లు, సెల్‌ఫోన్లు, మీడియా ప్రభావాలు విపరీతంగా పెరిగాయి. ఆధునిక జీవనశైలి భ్రమల్లోపడి కొట్టుకుపోతున్నారు. కుటుంబాల్లో పర్యవేక్షణ తగ్గడం, సభ్యుల మధ్య సంభాషణలూ కొరవడటం ఆరోగ్య సమస్యలూ కొన్ని కారణాలు. ప్రధానంగా ఆర్థికపరమైన అంశాలే అధిక ప్రభావంగా పనిచేస్తున్నాయి. మనుషుల మధ్య సంబంధాలు వస్తు, సౌకర్యాల బంధాలుగా మారిపోయాయి. ఒక వస్తువును వాడుకొని వొదిలేసే, విసిరేసే పద్ధతిలోనే మనుషులనూ వాడుకొని వొదిలేయటం, లేదా చంపేయటం వరకూ వచ్చేసింది. మన విద్యా వ్యవస్థ కూడా యువతను ఆర్థిక కార్యకలాపాల ప్రాధాన్యంలోకే నెడుతున్నది. ఆదాయాల లేమి, అవకాశాల కొరత కూడా మనుషుల్ని వొత్తిడిలోకి నెట్టి, మానసిక అనారోగ్యానికి గురిచేస్తున్నది. అందుకే కవయిత్రి జరీనాబేగం ఇలా అంటారు. "ఒక సంబంధం, ఇష్టాఇష్టాలకు మధ్య కాదు, ప్రణాళికలకు %-% పథకాలకు మధ్య / ఒక ఒప్పందం బంధాలకి, బంధుత్వాలకి మధ్య కాదు. అవకాశాలకు, అవసరాలకూ మధ్య / ఒక సమైక్యతా భావం %-% కుటుంబానికీ కుటుంబానికీ మధ్య కాదు. డబ్బుకూ హోదాకు మధ్య. / ఒక అవగాహన %-% మనిషికీ మనిషికీ మధ్య కాదు. ఆస్తులకూ అంతస్తులకు మధ్య. / అసలు విలువలు జీవితం నుండి వేరయి, జీవన ప్రమాణాలకే పరిమితమైనపుడు, ఆర్ద్రత కూడా హృదయాన్ని విడిచి, ఆ మనిషిని శుష్క ఎడారిగా మిగులుస్తుంది". మానవ విలువలు కోల్పోయి, మనిషి మనిషి కాకుండా పోయాక, ఎన్ని సమకూరినా ఏం లాభం! ఈ తిరోగమన సమాజాన్ని మార్చడమే మన ముందున్న కర్తవ్యం.

## ఏప్రిల్ 4న కిష్టాపూర్ లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహా విష్కరణ

- జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల
- బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పోలీస్ వెంకట్ రెడ్డి
- ముఖ్యఅతిథులు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకఅధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

వికారాబాద్ జిల్లా బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ పి ఆనంద్



లోకల్ గైడ్,తెలంగాణ వికారాబాద్ జిల్లా ప్రతినిధి : వికారాబాద్ జిల్లాలోని పరిగి నియోజకవర్గంలో ఏప్రిల్ 4న కృష్ణాపూర్ గ్రామంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గారు పాల్గొంటారు. రాజకీయ కోవిదులు భారత



ఉప ప్రధానమంత్రి హరిత విప్లవ ప్రధాత కార్మిక పక్షపాతి భారత దేశంలో అతి చిన్న వయసులో ముఖ్యంగా దళిత సామాజిక వర్గం లో పుట్టి ఎన్నో పదవులను అధిరహించిన మహనీయులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు అంతేకాకుండా ప్రపంచంలోనే అతి ఎక్కువ కాలం పార్లమెంట్ మెంబర్గా పనిచేసిన ఘనత ఆయనది అదేవిధంగా ఎన్నోసార్లు ఉత్తమ పార్లమెంటరీగా పేరు తెచ్చుకున్న వ్యక్తి ఈస్ట్ వెస్ట్ పాకిస్తాన్ యుద్ధంలో భారత రక్షణ శాఖ మంత్రిగా ఉండి బంగ్లాదేశ్ కి విముక్తి కలిగించిన మరో గొప్ప ఘన కీర్తిని అందుకున్న మహనీయులు ఆయన విగ్రహాన్ని ఏప్రిల్ నాలుగవ తేదీన కిష్టాపూర్ గ్రామం దోమ మండలం బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగా విచ్చేస్తున్న సందర్భంగా ఈరోజు జిల్లా హెడ్ క్వార్టర్ లోని బారాసోసియేషన్ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పోలీస్ వెంకటరెడ్డి జాయింట్ సెక్రటరీ పి ఆనంద్ సీనియర్ న్యాయవాదులు లవ కుమార్ గోవర్ధన్ రెడ్డి రామచంద్ర రావు జనార్దన్ రెడ్డి అశోక్ కుమార్ మహేష్, శుభప్రత్ పటేల్ మహేష్ రెడ్డి సిహెచ్ వెంకటేష్, యూత్ అధ్యక్షులు యాదగిరి ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనగణన కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలి...
## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

జనగణన 2027 హౌస్ లిస్టింగ్ పై సంబంధిత అధికారులకు

నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్



పెద్దపల్లి, మార్చి-16:(లోకల్ గైడ్)జనగణన 2027 కార్యక్రమాన్ని మన పెద్దపల్లి జిల్లాలో కట్టుదిట్టంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తెలిపారు.సోమవారం జనగణన 2027 కార్యక్రమం నిర్వహణలో భాగంగా తొలిదశలో నిర్వహించనున్న హౌస్ లిస్టింగ్ , హౌసింగ్ సెన్సెస్ సంబంధించి సంబంధిత అధికారులకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ. అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ,జనగణన తొలి దశ పై శిక్షణ కార్యక్రమం మార్చి 16 నుండి 18 వరకు మూడు రోజుల పాటు నిర్వహించబడుతుందని అన్నారు.జనగణన కార్యక్రమం దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజల నివాస గృహాల వివరాలు, మౌలిక సదుపాయాల స్థితి, కుటుంబాల వివరాలు తదితర అంశాలను ఈ దశలో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. జనగణన ప్రక్రియ పారదర్శకంగా, ఖచ్చితంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి అధికారి మీద ఉందన్నారు. శిక్షణలో భాగంగా డేటా సేకరణ విధానం, డిజిటల్ పరికరాల వినియోగం, ఫీల్డ్ స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కేటాయించిన అధికారులు పూర్తి స్థాయిలో శిక్షణ పొంది అవగాహన పొందాలని తెలిపారు.జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికకు అవసరమైన ఖచ్చితమైన గణాంకాలు సిద్ధమవుతాయని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మండల/ మున్సిపల్/ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ విజయంతో నాపై మరింత బాధ్యత పెరిగింది.

- నగరేశ్వర ఆలయ పునర్నిర్మాణానికి కృషి చేస్తాం.
- సంఘం అభివృద్ధికి పాటు పాడుతా.
- నూతన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోట మురళీకృష్ణ.



లోకల్ గైడ్/ తాండూర్:గత వారం రోజుల నుంచి హోరా హోరీగా సాగిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ఎన్నికల్లో కోట మురళీకృష్ణ పానెల్ విజయం సాధించారు. ఈ క్రమంలో ఆదివారం తాండూరు పట్టణంలోని పురవీదుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం నగరేశ్వర దేవాలయంలో గెలిచిన అభ్యర్థులను నగరేశ్వర పాలకమండలి సభ్యులు శాలువ పూలదండలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులు కోటక్ మురళీకృష్ణ,పలువురు మాట్లాడుతూ... నా పైన ఎంతో విశ్వాసముంచి నాకు ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించిన ఆర్యవైశ్య సంఘం సమాజానికి జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. ముఖ్యంగా రాజకీయాలు అనేది ఎన్నికల వరకు మాత్రమే. ఎన్నికలు పూర్తయ్యాయి. ఇప్పుడు మనమందరం ఒక సామాజిక వర్గం అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు. ఈ గెలుపుతో నాపైన మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. తప్పకుండా రానున్న రోజుల్లో ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. ఆర్యవైశ్య సమాజాన్ని దేశం గుర్తించేలా ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు అహర్నిశలు పాటు పడతానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నూతన ఆర్యవైశ్య సంఘం సభ్యులు, నగరేశ్వర పాలకమండలి సభ్యులు, నూతన ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలి

... ఏఐయుకేఎస్ డిమాండ్




అశ్వారావుపేట, లోకల్ గైడ్ :రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి పెట్టుబడి సాయం కింద అందించాల్సిన రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) మరియు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా దమ్మపేట ఎమ్మార్వో కార్యాలయం వద్ద రైతులు భారీ ధర్నా నిర్వహించి, డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐయుకేఎస్ మండల కార్యదర్శి పండూరి వీరబాబు, నాయకులు ఊకె అప్పారావు, కాక వెంకటేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసా పెంచి ఇస్తామని హామీ ఇచ్చి, నేటికీ అమలు చేయకపోవడం దారుణమన్నారు. యాసంగి సీజన్ సగం గడిచినా నిధులు రాకపోవడంతో రైతులు విత్తనాలు, ఎరువుల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం మాటల గారడీతో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని వారు విమర్శించారు. మద్దతు ధర లేక కుదేలవుతున్న రైతాంగంపంటలకు కనీస మద్దతు ధర కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని నాయకులు ధ్వజమెత్తారు. మొక్కజొన్న మద్దతు ధర రూ.2400/- ఉండగా, మార్కెట్లో కేవలం రూ.1600-1700 లకే కొనుగోలు చేస్తూ క్వింటాకు రూ.1000 వరకు రైతును నష్టపరుస్తున్నారు. ఎర్రజొన్న ప్రకటించిన ధరలు అమలు కాక రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. వెంటనే మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మొక్కజొన్న, ఎర్రజొన్న పంటలను మద్దతు ధరకే సేకరించాలని డిమాండ్ చేశారు. పోడు రైతులకు పట్టాలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇప్పుడు అటవీ అధికారుల ద్వారా వారిపై దాడులు చేయించడం, కేసులు పెట్టి జైలుకు పంపడం దుర్మార్గమైన చర్య అని నేతలు మండిపడ్డారు. పోడు సాగు చేసుకుంటున్న వారందరికీ పట్టాలు ఇచ్చి, అధికారుల వేధింపులు ఆపాలని కోరారు. ఈ ధర్నాలో రైతు నాయకులు తామ రాముడు, కుంజ కాంతారావు, తెల్లం నాగేష్, రొక్కాల అనిల్ కుమార్ మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల సమస్యలను వెంటనే పరిష్కరించాలని

- కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ .18000/ - ఇస్తామన్న మాట నిలబెట్టుకోవాలి
- ఆశా కార్యకర్తలకు ప్రమాద బీమా 50 లక్షలు ఇవ్వాలని, కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
- అర్హులైన ఆశాలకు ఏఎన్ఎం పోస్టులు ఇవ్వాలని, ఆశా కార్యకర్తలపై రాజకీయ వేధింపులు ఆపాలి
- ఇండ్లు లేని నిరుపేద ఆశలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి
- ఆశా కార్యకర్తలకు రిటైర్మెంట్ బెనిఫిట్ కనీసం ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలని, రిటైర్డ్ ఆషా లకు నెలకు 10,000 /- రూ పెన్షన్ ఇవ్వాలి

బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు టైగర్ కృష్ణయ్య






వికారాబాద్ జిల్లా, (లోకల్ గైడ్ తెలంగాణ ప్రతినిధి :వికారాబాద్ జిల్లాలోని పనిచేస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు టైగర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో తెలంగాణ గ్రామీణ ఆరోగ్య ఆశా కార్యకర్తల సంఘం (బిఆర్టియు అనుబంధం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు, నల్లబ్యాడ్జీలు ధరించి జిల్లా కలెక్టర్ గారినీ , డి ఎం హెచ్ వో గారిని కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరడం జరిగింది. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ.. తప్పకుండా నా పరిధిలో ఉన్న సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని చెప్పడం జరిగింది . అలాగే రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలను కమీషనర్ గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేటట్లుగా చూస్తామని హామీ ఇచ్చారు. డి ఎం హెచ్ ఓ స్వర్ణ కుమారి గారూ మాట్లాడుతూ... తప్పకుండా జిల్లా పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని ,పెండింగ్ జీతాలు వచ్చిన వెంటనే తప్పకుండా చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం డిఆర్టియు జిల్లా అధ్యక్షులు టైగర్ కృష్ణయ్య మాట్లాడుతూ..... టిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ గారు ఉన్న రోజుల్లో ఆశా కార్యకర్తలను గుర్తించి వారి శ్రమని గౌరవించి దాదాపుగా 10000 జీతం వరకు పెంచి ప్రతినెల 1వ తేదీ నాడే జీతాలు వచ్చేవని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూడు మూడు నెలల వరకు పాత జీతాలు కూడా ఇవ్వడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టిన విధంగా నెలకు 18 వేల రూపాయల జీతం ఇవ్వాలని, ఆశా కార్యకర్తలకు అర్హులైన వారికి ఏఎన్ఎం, జిఎన్ఎమ్, పోస్టులు ఇవ్వాలని, ఆరోగ్య భీమా 50 లక్షల వరకు ఇవ్వాలని, ఇల్లు లేని పేద ఆశలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, ఆశలకు పెన్షన్ నెలకు పదివేల ఇవ్వాలని, డిమాండ్ చేశారు. ఐదు రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలో సంపూర్ణంగా ఆశాలు సమ్మె చేస్తున్నారని, ప్రభుత్వం వైఖరి ఎలాగా కొనసాగితే సమ్మె మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రతి ఒకటి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రభుత్వానికి కార్మిక వర్గం రాబోవు కాలంలో తగిన బుద్ది చెబుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె.అనిత. జ్యోతి. చంద్రాకల, రంజిత, యాదమ్మ, వెంకటమ్మ, గంగ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్నాయిగూడెంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ

పోషకాహార లోపం లేని, బాల్య వివాహాలు లేని ములుగు జిల్లాను నిర్మిద్దాం




ములుగు జిల్లా, కన్నాయిగూడెం : లోకల్ గైడ్ :కన్నాయిగూడెం మండల కేంద్రంలోని రైతు వేదికలో “ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక” 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి ఎం వెంకటనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే కాకుండా భవిష్యత్ అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు ఈ 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర్ టీ ఎస్ ప్రత్యేకంగా సమీక్షిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని మండలంలోని ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.అనంతరం మండల డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న వివిధ సేవలను వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న పథకాలు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి వివరించారు. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ తరపున కన్నాయిగూడెం ఐసీడీఎస్ సూపర్వైజర్ శ్రీమతి బి. పుష్పావతి మాట్లాడుతూ ఐసీడీఎస్ ద్వారా మండలంలో అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, టేక్ హోమ్ రేషన్ (టీహెచ్ఆర్) పొందుతున్న చిన్నారులు మరియు ప్రీ స్కూల్ పిల్లలకు అందిస్తున్న సేవలను వివరించారు. ముఖ్యంగా మండలంలో ఉన్న ఎస్ఏఎమ్, ఎంఏఎం పిల్లల వివరాలను తెలియజేసి, వారికి సరైన పోషకాహారం అందించి సాధారణ స్థితికి తీసుకురావడానికి సర్పంచులు, ఇతర శాఖల అధికారుల సహకారం అవసరమని తెలిపారు. అందరి సహకారంతో పోషకాహార లోపం లేని ములుగు జిల్లాను సాధిద్దామని పిలుపునిచ్చారు. తదనంతరం జిల్లా బాలల పరిరక్షణ విభాగం పరిరక్షణ అధికారి ఎన్. హరికృష్ణ మాట్లాడుతూ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ దానసరి అనసూయ (సీతక్క) ములుగు జిల్లాను బాల్య వివాహాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఉన్నారని తెలిపారు. బాల్య వివాహాలు ముఖ్యంగా బాలికల భవిష్యత్తును దెబ్బతీసే ప్రమాదకరమైన చర్యలని పేర్కొన్నారు. “బాల్య వివాహం బతుకు ఆగం” అనే నినాదంతో ములుగు జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలని మంత్రి పిలుపునిచ్చారని చెప్పారు.బాల్య వివాహ నిరోధ చట్టం 2006 ప్రకారం చట్టాన్ని ఉల్లంఘించిన వారికి రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.1 లక్ష జరిమానా విధించబడుతుందని వివరించారు. అలాగే బాల కార్మిక నిషేధం మరియు క్రమబద్ధీకరణ చట్టం 2016, పోక్సో చట్టం 2012, అక్రమ దత్తత మరియు చట్టబద్ధ దత్తత విధానాల గురించి అవగాహన కల్పించారు.గ్రామ స్థాయిలో బాలల హక్కుల పరిరక్షణ కోసం గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ (వీసీపీసీ) పనిచేస్తుందని, ఆ కమిటీ బాధ్యతలు మరియు విధులను వివరించారు. గ్రామ సర్పంచులు మరియు అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేసి ములుగు జిల్లాను బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దాలని కోరారు.చివరగా చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ ఎన్. గీత మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 మరియు 112 టోల్ ఫ్రీ నంబర్లపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, మండల వ్యవసాయ అధికారి, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ, పశువైద్య శాఖ, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ, డీఆర్‌డీఏఐకేపీ, గృహనిర్మాణ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, ఎంఎన్ఆర్ఈజీఏ, రెవెన్యూ శాఖతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వస్తువులు సరసమైన ధరలకు నల్లగొండ ప్రజలకు అందించాలని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి కోరారు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి:మార్చి 16 (లోకల్ గైడ్)నల్లగొండ పట్టణ ప్రజలకు నాణ్యమైన వస్తువులు, సరుకులు సరసమైన ధరలకు అందించి ప్రజల మన్ననలు పొందాలని నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి యాజమాన్యాలకు సూచించారు. సోమవారం మిర్యాలగూడ రోడ్డు లోని బిటిఎస్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్.కే సూపర్ మార్కెట్ ను మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో నాణ్యమైన వస్తువులు,సరుకులు పట్టణ ప్రజలకు అందించి,పట్టణంలో వ్యాపార దిగ్గజాలను తలదన్నే విధంగా నడుచుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డిప్యూటీ మేయర్ అష్రఫ్ ఆలీ, స్థానిక కార్పొరేటర్ పున్న జ్ఞానేశ్వరి గణేష్,కార్పొరేటర్ లు ఇబ్రహీం, ఇర్ఫాన్,సమ్మర్,ఆర్.కే సూపర్ మార్కెట్ యజమాని షేక్ అబ్దుల్ కరీం సాబ్,సభ్యులు షేక్ సలీం,షేక్ అసిన్ బేగ్, షేక్ హుస్సేన్ సాబ్, షేక్ హిమాంబి, అస్మిన్ సుల్తానా, షేక్ కమీల్ సాబ్, అబ్దుల్ షరీఫ్, షేక్ లతీఫ్ భాష, షేక్ సైదిబ్ బి, తదితరులు పాల్గొన్నారు

## సీపీఐ(ఎం) పార్టీ నాయకురాలు మాడె సుభద్ర మృతి

-నివాళ్లు అర్పించిన సీ పీ ఐ (ఎం)పార్టీ నాయకులు



కారేపల్లి: కారేపల్లి మండల రేలకాయలపల్లికి చెందిన సీపీఐ(ఎం) నేత పిప్పళ్ళ కృష్ణ సతీమణి నాయకురాలు మాడె సుభద్ర (53) సోమవారం మృతి చెందారు . కొంత కాలంగా మూత్రపిండాల వ్యాధి తో బాధపడుతున్న సుభ్రద చికిత్స పొందుతూ మృతి చెందింది. మృత దేహాన్ని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ , జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు , మండల కార్యదర్శి కే. నరేంద్రలు సందర్శించి ఘనంగా నివాళ్లు అర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేలకాయలపల్లి ప్రాంతంలో గిరిజనుల సమస్యలు , పోడు సమస్య , వ్యవసాయ కూలీ సమస్యలపై చేసిన పోరాటాలలో భర్త కృష్ణ వెన్నంటే ఉండి అతనికి ప్రోత్సహాన్ని అందించారన్నారు. ఎంపీటీసీ ఎన్నికలలో సైతం సీపీఐ (ఎం) తరపున నిలబడి సీపీఐ (ఎం) భావాజలాన్ని వివరించారన్నారు . సుభద్ర మరణం కుటుంబానినికే కాక పార్టీకి తీరని లోటన్నారు . మృతి దేహాన్ని సందర్శించిన వారిలో సీపీఐ (ఎం) నాయకులు వజ్జా రామారావు , మద్దెల నాగయ్య , జేత్రాశీతండా సర్పంచ్ మూడు జయంతి , మాజీ ఎంపీటీసీ బానోతు మటుకు , వార్డు మెంబర్ హతీరాం తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులకు భూ కేటాయింపు త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ అంకిత్

భూమి సమస్యలతో అభివృద్ధి పనులు

ఆలస్యం కాకూడదని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు




కొత్తగూడెం : లోకల్ గైడ్ :జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు ఆలస్యం కాకుండా వేగవంతంగా అమలుకావాలంటే అవసరమైన భూమి కేటాయింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో భూమి కేటాయింపు, భూమి అవసరాల అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ శాఖల పరిధిలో అమలులో ఉన్న అభివృద్ధి పనులపై కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. ఆయా శాఖల ద్వారా మంజూరైన పనుల వివరాలు, వాటి ప్రస్తుత పురోగతి, ఎప్పుడు మంజూరు అయ్యాయి, ఇప్పటివరకు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయి అనే అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.అలాగే ఏ పథకం కింద పనులకు మంజూరు లభించింది, పనుల అమలుకు ఎంత భూమి అవసరం ఉంది, భూమి కేటాయింపులో ఎలాంటి సమస్యలు ఎదురవుతున్నాయి, అటవీ భూములకు సంబంధించిన సమస్యలు ఉన్నాయా అనే అంశాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో ప్రజలకు ఉపయోగపడే పలు అభివృద్ధి పనులు భూమి సమస్యల కారణంగా ఆలస్యం కాకుండా సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన భూమి గుర్తింపు, కేటాయింపు ప్రక్రియలను వేగవంతం చేసి పనులు త్వరగా ప్రారంభం కావడానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.భూమి కేటాయింపుకు సంబంధించిన ప్రతిపాదనలను పూర్తి వివరాలతో సమర్పించి, పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని శాఖలు తమ పరిధిలో అమలులో ఉన్న పనులపై సమగ్ర సమాచారం సేకరించి, మంజూరైన పనులు, వాటి పురోగతి, భూమి అవసరాలు, పెండింగ్‌కు కారణాలు వంటి అంశాలను వివరంగా పొందుపరుస్తూ నివేదికలను సిద్ధం చేసి జిల్లా పరిపాలనకు అందజేయాలని ఆదేశించారు.ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు త్వరగా అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన అన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, బీసీ సంక్షేమ శాఖ అధికారి జయలక్ష్మి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, నీటిపారుదల శాఖ ఈఈ అర్జున్ రావు, పంచాయతీరాజ్ శాఖ ఈఈ శ్రీనివాస్ రావు, జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, ఇల్లందు, అశ్వరావుపేట, మణుగూరు మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి సుధీర్, విద్యుత్, వ్యవసాయ, అటవీ, ట్రైబల్ వెల్ఫేర్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499